

నంది పత్రిక

మా కలం - సామాన్యుడి బలం

GSTIN 37AMRPM5719R1ZX

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 304 | శనివారం 14 - నవంబర్ - 2026 | పేజీలు : 12 | వెల-3

Published From : KURNOOL circulated at Nandyal Alluri SitharamaRaju,Anakapalli,Anantapur,Annamayya,Bapatla,Chittoor, Konaseema,East Godavari,Eluru,Guntur,Kakinada,Krishna,,NTR, Palnadu,Parvathipuram Manyam,Prakasam,Nellore,Sri Sathya Sai,Srikakulam,Tirupati,Visakhapatnam,Vizianagaram,West Godavari, YSR Kadapa,Hyderabad,Ranga Reddy,Medchal-Malkajgiri,Warangal,Hanamkonda,Nizamabad,Karimnagar, Khammam,





పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీధర్‌బాబు ఆహ్వానం

తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం పలికారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు, వ్యాపార విస్తరణకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. తెలంగాణలో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుకూల వాతావరణం, మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. శుక్రవారం హెచ్‌ఐసీసీలో జరుగుతున్న భారత్ సమ్మిట్-2026లో భాగంగా మంత్రి శ్రీధర్‌బాబు పలు ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎలక్ట్రానిక్స్, ఐటీ/ఐటీఈఎస్, మినరల్స్, ఈఎస్‌డీఎం మాన్యుఫ్యాక్చరింగ్, టెలికాం, మొబైల్ మాన్యుఫ్యాక్చరింగ్, ఇంజినీరింగ్, అర్బన్ మొబిలిటీ, బ్యాటరీ సెల్ టెక్నాలజీ అండ్ ఎనర్జీ స్టోరేజ్, ట్రేడ్ ఫెసిలిటేషన్, సప్లై చైన్, ఫార్మాస్యూటికల్ మాన్యుఫ్యాక్చరింగ్, వేస్ట్ టు ఎనర్జీ తదితర రంగాలకు చెందిన కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సమావేశాల్లో టర్కీ, కెనడా, దక్షిణాఫ్రికా, యూకే, యూఎస్ఏ దేశాలకు చెందిన ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకు, పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న విస్తృత అవకాశాలను మంత్రి వారికి వివరించారు. పారిశ్రామిక మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన

విశాఖలో ముగిసిన సీఐఐ సదస్సు: ఏపీకి 303 ప్రాజెక్టులు..

రూ.9.89 లక్షల కోట్ల పెట్టుబడులు

విశాఖలో రెండు రోజుల పాటు ఘనంగా జరిగిన 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు

రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు

కేవలం ఐదు రోజుల్లో 13 లైసెన్సులతో అనుమతులు ఇచ్చే విధానం అమలు 2లో

పెట్టుబడుల సంరక్షణ కోసం ఇన్వెస్ట్‌మెంట్



బకాయిలు పెట్టింది మీరే.. చెల్లిస్తున్న మాపై నిందలా?



చిత్తూరులో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం ఘటనపై జగన్, మంత్రి లోకేశ్ మధ్య ఎక్స్ వేదికగా విమర్శలు

ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలు భారీగా ఉన్నాయని జగన్ ఆరోపణ

అందువల్లే విద్యార్థులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్నారంటూ విమర్శలు

తెలంగాణలో గిగ్ వర్కర్స్ పాలసీ అమలు..

తెలంగాణలో గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం పాలసీ

శనివారం నుంచి అమలు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి

రాహుల్ గాంధీ సమక్షంలో నిబంధనలు, సంక్షేమ పథకాల ప్రకటన

లక్షలాది మంది గిగ్ వర్కర్లకు భరోసా

కల్పించేలా ప్రభుత్వం ప్రత్యేక చట్టం 2లో



అసోంలో ఘోర రోడ్డు ప్రమాదం..

23 మంది దుర్మరణం

అసోంలోని కజిరంగా సమీపంలో రోడ్డు ప్రమాదం

మినీ బస్సును ఎదురుగా వచ్చి బలంగా ఢీకొట్టిన కంటైనర్ లారీ

ఘటనలో 23 మంది దుర్మరణం

పలువురికి తీవ్ర గాయాలు

మృతుల్లో ఎక్కువ మంది పాఠశాల కాలేజీ విద్యార్థులు 2లో



తెలంగాణ జైళ్ల శాఖకు అరుదైన గౌరవం..

ఒకేసారి 6 ఐఎస్ఓ సర్టిఫికెట్లు

తెలంగాణ జైళ్ల శాఖకు ఆరు ప్రతిష్ఠాత్మక ఐఎస్ఓ సర్టిఫికెట్లు

చర్లపల్లి సెంట్రల్ జైలుకు నాలుగు ఐఎస్ఓ గుర్తింపులు

చంచల్‌గూడ సికా సంస్థకు 2లో

లభించిన రెండు సర్టిఫికెట్లు

దేశ జైళ్ల చరిత్రలోనే అత్యంత అరుదైన రికార్డు

నాణ్యమైన ఆహారం, పర్యావరణ పరిరక్షణకు అంతర్జాతీయ ప్రశంస

హైదరాబాద్ సీపీగా బాధ్యతలు స్వీకరించిన మహేశ్ భగవత్



పోలీస్ కమిషనరేట్ లో పదవీ బాధ్యతలను స్వీకరించిన మహేశ్ భగవత్

శాంతిభద్రతలు, మహిళా భద్రత, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యమని వెల్లడి

భూ తగాదాలు, పదేపదే నేరాలకు పాల్పడేవారిపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని హెచ్చరిక 2లో

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కాన్వాయ్‌కి ప్రమాదం..

ఆరుగురికి గాయాలు



మోత్కూరు మండలం అనాజిపురం వద్ద ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కాన్వాయ్‌కి ప్రమాదం

కాన్వాయ్‌లోని కారును వెనుక నుంచి వేగంగా ఢీకొట్టిన లారీ

అదుపుతప్పి ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టిన ఫార్చ్యూనర్ వాహనం 2లో

ప్రమాదంలో ఆరుగురికి గాయాలు.. ఇద్దరి పరిస్థితి విషమం

పాదయాత్రలో నడుస్తుండటంతో సురక్షితంగా బయటపడ్డ తీన్మార్ మల్లన్న

తెలంగాణ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాదయాత్రలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం అనాజిపురం వద్ద ఆయన కాన్వాయ్‌లోని వాహనాన్ని వెనుక నుంచి ఓ లారీ వేగంగా ఢీకొట్టింది. ఈ ఘటన సమయంలో మల్లన్న రోడ్డుపై నడుచుకుంటూ వెళుతుండటంతో ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు.

నా ఫోన్‌ను మోదీ ట్యాప్ చేస్తున్నారు.. రాహుల్ గాంధీ సంచలన ఆరోపణ



అమరావతిలో స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేయండి..

ఆర్పీఎస్జీ గ్రూప్ ఎండీ శాశ్వత్ గోయెంకాతో మంత్రి లోకేశ్ భేటీ

అమరావతిలో స్పోర్ట్స్ ట్రైనింగ్ అకాడమీ ఏర్పాటుకు విజ్ఞప్తి

మంగళగిరిలో గార్మెంట్స్ తయారీ కేంద్రం స్థాపించాలని ప్రతిపాదన

విశాఖ తిరుపతిలలో ఐటీ విస్తరణపై దృష్టి సారించాలని సూచన

ప్రభుత్వ తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామన్న శాశ్వత్ గోయెంకా



హైదరాబాద్ సీపీగా బాధ్యతలు స్వీకరించిన మహేశ్ భగవత్

హైదరాబాద్ నగర నూతన పోలీస్ కమిషనర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి మహేశ్ భగవత్ బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ కమిషనరేట్ లోని తన ఛాంబర్ లో సంబంధిత ఫైళ్లపై సంతకాలు చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. బాధ్యతల స్వీకరణ అనంతరం నూతన సీపీ మహేశ్ భగవత్ మీడియాతో మాట్లాడుతూ తమ ప్రాధాన్యతలను స్పష్టం చేశారు. "హైదరాబాద్‌లో శాంతి భద్రతలు, మహిళా భద్రత, ట్రాఫిక్ వంటివి కీలక అంశాలు. ప్రతి ఏటా 1.80 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారు. అందుకే ఈ అంశాలకు మేము ప్రాధాన్యమిస్తాం. మరోవైపు భూమి విలువ పెరగడం వల్ల భూ తగాదాల్లో దాడులు జరుగుతున్నాయి. వీటిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు. నగరంలో పదేపదే నేరాలకు పాల్పడే అలవాటున్న నేరగాళ్లపై అవసరమైతే పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని ఆయన హెచ్చరించారు. హైదరాబాద్‌లో సైబర్ నేరాల కట్టడి, డయల్ 100, 112 ఎమర్జెన్సీ సేవల బలోపేతం, విజిబుల్ పోలీసింగ్, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలను మరింత సమర్థంగా ముందుకు తీసుకెళతామని చెప్పార్ను

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కాన్వాయ్‌కి ప్రమాదం..

మోత్కూరు నుంచి తిరుమలగిరి వైపు మల్లన్న పాదయాత్ర సాగుతున్న క్రమంలో ఈ సంఘటన జరిగింది. కాన్వాయ్‌లోని వాహనాన్ని వేగంగా వచ్చిన లారీ వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. దీంతో ఆ కారు అదుపుతప్పి, ఎదురుగా వస్తున్న మరో కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎదురుగా వస్తున్న కారులోని తిరుమలగిరికి చెందిన మేడబోయిన శ్రీనాథ్, ఆయన భార్య చందనలకు తీవ్ర గాయాలయ్యాయి. వీరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. అదే కారులో ఉన్న వారి రెండేళ్ల కుమారుడు, డ్రైవర్ సురేష్‌లతో పాటు కాన్వాయ్ కారులోని డ్రైవర్ బన్నీ, మల్లన్న అనుచరుడు రంగన్న కూడా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, మల్లన్న బృందం సహాయక చర్యలు చేపట్టి క్షతగాత్రులను నార్కట్‌పల్లిలోని కామినేని ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

ప్రభుత్వ ఉద్యోగి కుటుంబానికీ వృద్ధాప్య పింఛనా..!

దరఖాస్తు సమయంలో అర్హతలను పరిశీలించారా? క్షేత్రస్థాయి అధికారులు లబ్ధిదారుల కుటుంబ పరిస్థితులను విచారించారా? లేక సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ నిధులు అర్హులైన పేదలకే చేరాలన్న లక్ష్యానికి ఇలాంటి వ్యవహారాలు విఘాతం కలిగించకుండా అధికారులు సమగ్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది. అసలు ఈ పింఛన్ వెనుక ఉన్న కథేమిటి? అర్హతల పరిశీలనలో ఏం జరిగింది? బాధ్యులు ఎవరు? అన్న పూర్తి వివరాలు ఆధారాలతో మరో నమస్తే జ్యోతి సంచికలో..!

విజయవాడ లాడ్జిలో మహిళ మృతదేహం.. యువకుడితో వచ్చి శవమై తేలింది!



విజయవాడ నగరంలో తీవ్ర కలకలం రేపిన ఘటన వెలుగుచూసింది. కృష్ణలంక పరిధిలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఒక లాడ్జిలో మహిళ అనుమానాస్పద స్థితిలో విగతజీవిగా పడి ఉండటం స్థానికంగా తీవ్ర భయాందోళనలకు దారితీసింది. మృతురాలిని పైడిశెట్టి ఎర్రమ్మగా పోలీసులు గుర్తించారు.వివరాల్లోకి వెళితే.. ఎర్రమ్మ గత రెండు రోజులుగా కనిపించకుండా పోవడంతో ఆమె భర్త సూర్యారావుపేట పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆమె ఆచూకీ కోసం గాలిస్తుండగానే, కృష్ణలంకలోని ఓ లాడ్జి గదిలో ఆమె మృతదేహం లభ్యమైంది. దీంతో ఈ కేసు హత్య కేసుగా మారింది.పోలీసుల ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, ఎర్రమ్మ ఓ యువకుడితో కలిసి లాడ్జికి వచ్చినట్లు తెలిసింది. ఆ గదిలోనే ఆమెను హతమార్చిన అనంతరం, నిందితుడు బయటకు వచ్చి గదికి తాళం వేసి అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. లాడ్జి సిబ్బంది సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పోలీసులు అక్కడ లభ్యమైన ఆధారాలను సేకరించడంతో పాటు మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. నిందితుడిని గుర్తించేందుకు లాడ్జి పరిసరాల్లోని సీసీటీవీ కెమెరా ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఈ హత్యకు గల కారణాలు, నిందితుడితో ఆమెకు ఉన్న సంబంధం ఏమిటనే కోణాల్లో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

అమరావతిలో స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేయండి..

ప్రముఖ పారిశ్రామిక సంస్థ ఆర్పీఎస్జీ (ౡా+) గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ శాశ్వత్ గోయెంకాతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ విశాఖపట్నంలో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రంలో పెట్టుబడుల విస్తరణ, కొత్త ప్రాజెక్టుల ఏర్పాటుపై వారు విస్తృతంగా చర్చించారు. వివిధ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ కల్పిస్తున్న అనుకూలతలను వివరిస్తూ, రాష్ట్రంలో మరిన్ని యూనిట్లు నెలకొల్పాల్సిందిగా ఆర్పీఎస్జీ గ్రూప్‌ను మంత్రి ఆహ్వానించారు. ఆర్పీఎస్జీ గ్రూప్‌నకు చెందిన లగ్జరీ లైఫ్ స్టైల్ బ్రాండ్ 'ఎఫ్ఎస్పీ (ఖీౡా) డిజైన్ ప్రైవేట్ లిమిటెడ్' ద్వారా లగ్జరీ అపెరల్, బ్రైడల్ కౌచర్, ప్రీమియం రెడీ-టు-వేర్ గార్మెంట్స్ రంగానికి సంబంధించి సోర్సింగ్, తయారీ, డిజైన్ కేంద్రాన్ని మంగళగిరిలో ఏర్పాటు చేయాలని మంత్రి లోకేశ్ కోరారు. సోలార్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (దీజుౡా), గ్రీన్ హైడ్రోజన్ ఆధారిత రౌండ్-ది-క్లాక్ (ౡజ) గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ఏర్పాటు చేయడంతో పాటు విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో కార్యకలాపాలు ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు. ఐటీ రంగంపై చర్చిస్తూ, ఆర్పీఎస్జీ అనుబంధ సంస్థ 'ఫస్ట్ సోర్స్ సొల్యూషన్స్' కార్యకలాపాలను విజయవాడలో మరింత విస్తరించాలని మంత్రి లోకేశ్ సూచించారు. దీంతో పాటు విశాఖపట్నం లేదా తిరుపతి నగరాల్లో కొత్త ఐటీ కార్యాలయాలు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. క్రీడారంగం అభివృద్ధికి సంబంధించి కూడా కీలక అంశాలు చర్చకు వచ్చాయి. ఆర్పీఎస్జీ ఆధ్వర్యంలో అమరావతిలో ప్రత్యేక సౌకర్యాలతో కూడిన 'స్పోర్ట్స్ ట్రైనింగ్ అకాడమీ'ని ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. సంస్థకు చెందిన ఫ్రాంచైజీ వ్యవస్థలైన లక్నో సూపర్ జెయింట్స్, దర్బన్ సూపర్ జెయింట్స్ ఎకోసిస్టమ్‌కు క్షేత్రస్థాయి నుంచి ప్రతిభను ఎంపిక చేయడానికి ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ౡౡా)లో స్థానిక జట్టును బరిలోకి దింపే అవకాశాలను పరిశీలించాలని కోరారు. రాష్ట్రంలోని ప్రతిభావంతులైన గ్రామీణ యువతను గుర్తించి ప్రోత్సహించడానికి, గ్రామ స్థాయి నుంచి ప్రొఫెషనల్ స్థాయి వరకు తీర్చిదిద్దేందుకు పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ భాగస్వామ్య (ౡౡౡా) నమూనాను రూపొందించాల్సిందిగా మంత్రి లోకేశ్ ప్రతిపాదించారు.ఈ సందర్భంగా ఆర్పీఎస్జీ ఎండీ శాశ్వత్ గోయెంకా మాట్లాడుతూ... తమ సంస్థ ఇప్పటికే ఏపీలో పలు వ్యాపార కార్యకలాపాలు సాగిస్తోందని వివరించారు. ఫస్ట్ సోర్స్ సొల్యూషన్స్ లిమిటెడ్ కార్యాలయం విజయవాడలోని మేధా ఐటీ టవర్‌లో సమర్థవంతంగా పనిచేస్తోందని తెలిపారు. అలాగే స్పెన్సర్స్ రిటైల్ ద్వారా విజయవాడ, విశాఖపట్నం వంటి కీలక నగరాల్లో హైపర్‌మార్కెట్లు, సూపర్‌మార్కెట్లను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గత సీఐఐ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం, రాష్ట్రంలో రూ.3,286 కోట్ల భారీ పెట్టుబడితో 349.8 మెగావాట్ల విండ్ ఎనర్జీ ప్రాజెక్టును వేగంగా అభివృద్ధి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన తాజా ప్రతిపాదనలను నిశితంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని శాశ్వత్ గోయెంకా వెల్లడించారు.

డిక్సన్ టెక్నాలజీస్ విస్తరణ: తిరుపతిలో మరో రూ.700 కోట్లుఈ సదస్సులో డిక్సన్ టెక్నాలజీస్ ప్రెసిడెంట్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ పంకజ్ శర్మతో మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీ అనంతరం తిరుపతి ఈఎంసీ-2 (జువీజ-××)లో కొత్తగా రూ.700 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు పంకజ్ శర్మ సుముఖత వ్యక్తం చేశారు. దీని ద్వారా 2,300 మందికి ఉపాధి లభించనుంది. భారతదేశంలోనే అతిపెద్ద ఎల్ఈడీ టీవీ ప్లాంట్ కలిగిన డిక్సన్ సంస్థ.. తిరుపతి, కొప్పర్తిలలో కార్యకలాపాలు విస్తరిస్తుండటంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. డిక్సన్-ఇన్వెంటెక్ జేవీ కింద ల్యాప్‌టాప్‌లు, డెస్క్‌టాప్‌లు, సర్వర్ల తయారీ యూనిట్లను ఏపీలో ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అలాగే కడప జిల్లా కొప్పర్తిలో సీపీ ప్లస్ యూనిట్‌ను రూ.450 కోట్లతో విస్తరిస్తున్నామని, దీనికి ఇప్పటికే ఎస్ఐపీబీ ఆమోదం లభించిందని పంకజ్ శర్మ తెలిపారు.

సాగర్ డిఫెన్స్‌తో భేటీ: జువ్వలదిన్నెలో రక్షణ, రోబోటిక్స్ హబ్

సాగర్ డిఫెన్స్ వ్యవస్థాపకుడు కెప్టెన్ నికుంజ్ పరాశర్‌తోనూ మంత్రి లోకేశ్ చర్చలు జరిపారు. పూణే లిక్విడ్ రోబోటిక్స్ మోడల్‌ను అనుసరించి నెల్లూరు జిల్లా జువ్వలదిన్నెను ఇండో-పసిఫిక్ ప్రాంతానికి ఎక్స్‌పోర్ట్ హబ్‌గా అభివృద్ధి చేయాలని మంత్రి ప్రతిపాదించారు. ఐఐటీ తిరుపతి, ఆంధ్రా యూనివర్సిటీలతో కలిసి మారిటైమ్ అటానమీ,

రోబోటిక్స్ స్కిల్లింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈస్టర్న్ నేవల్ కమాండ్, కోస్ట్ గార్డ్ కోసం మానవరహిత నౌకల (ఖూఎ) ట్రయల్స్, మెయింటెనెన్స్ కోసం జువ్వలదిన్నెను కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఏపీ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. నెల్లూరు ప్రాంతానికి టైర్-2 సప్లయర్లను తీసుకురావాలని, స్థానిక మత్స్యకార యువతకు ఉపాధి కల్పించాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని నికుంజ్ పరాశర్ తెలిపారు.

విశాఖలో ముగిసిన సీఐఐ సదస్సు: ఏపీకి 303 ప్రాజెక్టులు..

విశాఖపట్నంలో రెండు రోజుల పాటు జరిగిన 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు-2026 విజయవంతంగా ముగిసింది. ఈ సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు మొత్తం 303 ప్రాజెక్టుల ద్వారా రూ.9.89 లక్షల కోట్ల విలువైన పెట్టుబడుల ప్రతిపాదనలు వచ్చినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. సదస్సు ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం మాట్లాడుతూ, కేవలం పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, వాటిని నిర్దేశిత గడువులోగా గ్రౌండింగ్ చేసి వాస్తవ రూపంలోకి తీసుకురావడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.పరిశ్రమలకు త్వరితగతిన అనుమతులు ఇచ్చేందుకు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇందులో భాగంగా నాలా చట్టాన్ని రద్దు చేశామని, కేవలం 13 లైసెన్సులతో ఐదు రోజుల్లోనే అన్ని అనుమతులు మంజూరు చేసే వ్యవస్థను అందుబాటులోకి తెచ్చామని వివరించారు. పరిశ్రమలకు ఇచ్చే ప్రోత్సాహకాల కోసం ప్రవేశపెట్టిన ఎస్క్రో ఖాతా విధానం దేశంలోనే ట్రెండ్ సెట్టర్‌గా నిలుస్తుందన్నారు. పెట్టుబడులకు చట్టబద్ధమైన భద్రత కల్పించేందుకు త్వరలోనే 'ఇన్వెస్ట్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్'ను తీసుకువస్తున్నామని ప్రకటించారు. ఈ సదస్సులో భాగంగా రిలయన్స్ సంస్థ రూ.2.43 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకోగా, కియా సంస్థ అదనంగా 2 లక్షల కార్ల తయారీ కోసం రూ.18,878 కోట్ల విస్తరణ ప్రణాళికతో ముందుకు వచ్చిందని సీఎం పేర్కొన్నారు.భవిష్యత్తు సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో భాగంగా రాష్ట్రంలో 'వన్ ఫ్యామిలీ వన్ ఏఐ' విధానాన్ని అమలు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో దేశం 500 గిగావాట్ల లక్ష్యాన్ని నిర్దేశించుకోగా, ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే 160 గిగావాట్ల ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. అలాగే పేదరిక నిర్మూలనకు 'పీ4' విధానం ద్వారా ఇప్పటికే లక్ష మంది మార్గదర్శులు 11 లక్షల కుటుంబాలను దత్తత తీసుకున్నారని వివరించారు. దక్షిణాది రాష్ట్రాల్లో నీటి సమస్యల పరిష్కారానికి గోదావరి-కావేరి నదుల అనుసంధానమే సరైన మార్గమని, ప్రాంతీయ విభేదాలు వీడి అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని చంద్రబాబు పిలుపునిచ్చారు ఏపీ దూసుకుపోతోంది: ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ మాట్లాడుతూ, విభజన సమస్యలను అధిగమించి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ప్రశంసించారు. 2024 జూన్ నుంచి ఇప్పటివరకు రాష్ట్రం రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం సీఎం చంద్రబాబు నాయకత్వ ప్రతిభకు నిదర్శనమన్నారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ, విద్యుత్ రంగ సంస్కరణల్లో చంద్రబాబు చేపట్టిన చర్యలు దేశానికే ఆదర్శమని, గ్రీన్ ఎనర్జీ బడ్జెట్‌ను వినియోగించుకోవడంలో ఏపీ అగ్రగామిగా ఉందని కొనియాడారు. రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ, ఈ సదస్సుతో ప్రపంచ పారిశ్రామికవేత్తల్లో ఏపీ ప్రభుత్వంపై ఉన్న అపారమైన నమ్మకం మరోసారి రుజువైందని పేర్కొన్నారు. ఈ ముగింపు వేడుకలో మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు పెట్టింది మీరే.. చెల్లిస్తున్న మాపై నిందలా?: జగన్‌పై లోకేశ్ ఫైర్



చిత్తూరులోని ఓ ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం ఘటన రాజకీయ దుమారం రేపింది. ఈ ఘటనకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలే కారణమంటూ వైసీపీ అధినేత జగన్ చేసిన ఆరోపణలపై మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. జగన్ హయాంలోనే రూ.4 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయాయని, తమ ప్రభుత్వం గత రెండున్నరేళ్లలో రూ.5 వేల కోట్లు చెల్లించిందని స్పష్టం చేశారు. ఈ అంశంపై ఇరువురు నేతలు 'ఎక్స్' వేదికగా పరస్పరం విమర్శలు చేసుకున్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన పథకాల బకాయిలు చెల్లించకపోవడం వల్లే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జగన్ ఆరోపించారు. చిత్తూరు ఘటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై ఫీజుల కోసం ఒత్తిడి పెంచుతున్న కళాశాలల యాజమాన్యాలను ప్రభుత్వం నియంత్రించాలని కోరారు. ఫీజులు చెల్లించకపోతే పరీక్షలు రాయనివ్వబోమని, సర్టిఫికెట్లు ఇవ్వబోమని కళాశాలలు హెచ్చరిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ఒత్తిళ్లతో కొందరు చదువులు మానేసి పనులకు వెళ్తుండగా, మరికొందరు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని విమర్శించారు.దీనిపై లోకేశ్ స్పందిస్తూ.. సొంత బాబాయి హత్య నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వరకు జగన్ వ్యవహారశైలి ఒక్కటేనని విమర్శించారు. తప్పు చేసి, నిందను ఇతరులపై నెట్టి, అబద్ధాలతో తప్పించుకోవడమే ఆయన పద్ధతని మండిపడ్డారు. ఐదేళ్ల పాలనలో ప్రచారానికి ఇచ్చిన ప్రాధాన్యం విద్యార్థుల భవిష్యత్తుకు ఇచ్చి ఉంటే రూ.4 వేల కోట్ల బకాయిలు మిగిలేవి కావని వ్యాఖ్యానించారు. జగన్ ప్రభుత్వం బకాయిలు పెట్టిందని, తమ ప్రభుత్వం గత రెండున్నరేళ్లలోనే రూ.5 వేల కోట్లు చెల్లించిందని లోకేశ్ తెలిపారు. ప్రస్తుతం ప్రతినెలా క్రమపద్ధతిలో నిధులు విడుదల చేస్తున్నామని చెప్పారు. బకాయిలు చెల్లిస్తున్న తమ ప్రభుత్వంపై నిందలు వేయడం సరికాదన్నారు. ఫేక్ ప్రచారంతో వాస్తవాలను మార్చలేరని, విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకున్న జగన్ చరిత్రను చెరిపేయలేరని విమర్శించారు. విద్యార్థిని ఆత్మహత్యాయత్నాన్ని కూడా స్వార్థ రాజకీయాల కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు.

పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీధర్‌బాబు ఆహ్వానం

మానవ వనరులు, అనుకూలమైన పారిశ్రామిక విధానాల గురించి తెలియజేశారు. వివిధ రంగాల్లో అందుబాటులో ఉన్న అవకాశాలను వివరించి, పెట్టుబడులకు తెలంగాణ అనుకూల రాష్ట్రంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్స్, తయారీ, ఔషధాలు, క్లీన్ ఎనర్జీ, బ్యాటరీ స్టోరేజ్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్, టెలికాం ఇంజినీరింగ్, ఫార్మా, ఐటీ/ఐటీఈఎస్ సహా పలు రంగాల్లో పెట్టుబడులకు రాష్ట్రం అన్ని విధాలా అనుకూలమని శ్రీధర్‌బాబు తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా వ్యాపార కార్యకలాపాలను ప్రారంభించడంతో పాటు ఇప్పటికే ఉన్న పరిశ్రమలను విస్తరించేందుకు కూడా ముందుకు రావాలని కంపెనీల ప్రతినిధులను కోరారు. పెట్టుబడులను పరిశ్రమలుగా.. పరిశ్రమలను ఉపాధి అవకాశాలుగా మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం అవసరమైన అన్ని రకాల సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు.

తెలంగాణ జైళ్ల శాఖకు అరుదైన గౌరవం..

తెలంగాణ కారాగారాలు, సంస్కరణ సేవల విభాగం దేశంలోనే మునుపెన్నడూ లేని విధంగా అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. చర్లపల్లి సెంట్రల్ జైలుతో పాటు చంచల్‌గూడలోని స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కరెక్షనల్ అడ్మినిస్ట్రేషన్ (ౡ×జూా) సంస్థలు మొత్తం 6 ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ ఐఎస్ఓ (×ూా) సర్టిఫికెట్లను సాధించాయి. భారత జైళ్ల చరిత్రలోనే ఒక రాష్ట్ర కారాగారాల శాఖకు ఒకేసారి ఇన్ని ఐఎస్ఓ గుర్తింపులు లభించడం ఇదే తొలిసారి అని డెక్కన్ క్రానికల్ తన కథనంలో పేర్కొంది.ప్రపంచ క్వాలిటీ వీక్ (నవంబర్ 9 నుంచి 13 వరకు), నాణ్యతా మాసోత్సవాల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా ఈ సర్టిఫికెట్లను అధికారులకు అందజేశారు. చర్లపల్లి సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ జి. ప్రమోద్, చంచల్‌గూడ సికా ప్రిన్సిపాల్ ఎస్. శ్రీనివాసరెడ్డి సంబంధిత ధ్రువపత్రాలను స్వీకరించారు.

చర్లపల్లి సెంట్రల్ జైలుకు లభించిన సర్టిఫికెట్లు:

1. ఐఎస్ఓ 9001 క్వాలిటీ మేనేజ్మెంట్ సిస్టమ్
2. ఐఎస్ఓ 14001 ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్మెంట్ సిస్టమ్ (పర్యావరణ పరిరక్షణ)
3. ఐఎస్ఓ 50001 ఎనర్జీ మేనేజ్మెంట్ సిస్టమ్ (ఇంధన నిర్వహణ)
4. ఐఎస్ఓ 22000 ఫుడ్ సేఫ్టీ మేనేజ్మెంట్ సిస్టమ్ (ఆహార భద్రత)

చంచల్‌గూడ సికా (ౡ×జూా) సంస్థకు లభించినవి:

1. ఐఎస్ఓ 9001 క్వాలిటీ మేనేజ్మెంట్ సిస్టమ్
2. ఐఎస్ఓ 22000 ఫుడ్ సేఫ్టీ మేనేజ్మెంట్ సిస్టమ్

గుర్తింపు తెచ్చిన ప్రధాన అంశాలు: జైళ్లలో పచ్చదనం పెంపొందించడం, పర్యావరణ రక్షణకు ప్రాధాన్యం ఇవ్వడం, సోలార్ విద్యుత్ వినియోగం మరియు ఇంధన ఆదాతో పాటు వనరులను సద్వినియోగం చేసుకోవడంలో చూపిన చొరవకు ఈ గుర్తింపు దక్కింది. ఖైదీలకు అందించే ఆహార తయారీలో పరిశుభ్రత, శుభ్రమైన వాతావరణం, ఆవిరితో అన్నం వండే స్టీమ్ కుకింగ్ వ్యవస్థ, ఆహార ట్రేలపై మూతలు ఉంచి భోజనం పంపిణీ చేసే విధానం ఆహార భద్రత విభాగంలో ప్రత్యేక ప్రశంసలు పొందాయి.అలాగే పాలనాపరమైన ప్రక్రియలను క్రమబద్ధీకరించడం, రికార్డులను పక్కాగా నిర్వహించడం, నిబంధనలను కచ్చితంగా అమలు చేయడం ద్వారా పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచినందుకు నాణ్యతా విభాగంలో సర్టిఫికెట్లు లభించాయి. ఈ సందర్భంగా డాక్టర్ సౌమ్య మిశ్రా మాట్లాడుతూ, తమ శాఖ నాణ్యత, జవాబుదారీతనం, పర్యావరణ పరిరక్షణ, విద్యుత్ పొదుపు మరియు ఆహార భద్రత పట్ల చూపుతున్న నిబద్ధతకు ఈ సర్టిఫికెట్లు నిదర్శనమని కొనియాడారు. ఈ ఉన్నత ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, భవిష్యత్తులోనూ సమర్థవంతంగా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.

నా ఫోన్‌ను మోదీ ట్యాప్ చేస్తున్నారు.. రాహుల్ గాంధీ సంచలన ఆరోపణ

మోదీతో ముఖాముఖి చర్చకు రాహుల్ మరోసారి సవాల్

పార్లమెంటులో తన మైక్ నిలిపివేస్తున్నారన్న ప్రతిపక్ష నేత

కీలక అంశాలపై మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడం లేదని విమర్శ

ఢిల్లీ కాలుష్యాన్ని ప్రస్తావిస్తూ, ప్రధాని ఏసీ గది నుంచి బయటకు రావాలని వ్యాఖ్య

మోదీ తన విషయంలో ఆచితూచి మాట్లాడుతున్నారని వ్యాఖ్య

తన ఫోన్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాలతో ట్యాప్ చేస్తున్నారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. విదేశీ శక్తుల సాయంతో దేశంలో అరాచకం సృష్టించేందుకు రాహుల్ ప్రయత్నిస్తున్నారంటూ బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలకు ఆయన ఈ వ్యాఖ్యలతో బదులిచ్చారు. తన ఫోన్‌లోనే ఇందుకు సంబంధించిన ఆధారాలు ఉన్నాయని కాంగ్రెస్ అధికారిక ఎక్స్ ఖాతాలో విడుదల చేసిన వీడియోలో పేర్కొన్నారు. ప్రధాని మోదీతో ముఖాముఖి చర్చకు రావాలన్న సవాలును రాహుల్ మరోసారి పునరుద్ఘాటించారు. ఆ చర్చకు మోదీ వస్తే ఎవరు విదేశీ శక్తుల నియంత్రణలో ఉన్నారు? ఎవరు దేశ వ్యతిరేకి? అన్న విషయాలు బయటపడతాయని అన్నారు. చర్చ జరిగితే ప్రధాని రాజకీయ జీవితం ముగిసిపోతుందని వ్యాఖ్యానించారు. తాను ప్రసంగాల రూపంలో సాగే చర్చను కోరుకోవడం లేదని, ఇద్దరి మధ్య నేరుగా చర్చ జరగాలని స్పష్టం చేశారు.పార్లమెంటులో చర్చకు ప్రయత్నించినా తన మైక్ నిలిపివేస్తున్నారని, మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడం లేదని రాహుల్ ఆరోపించారు. రైతు చట్టాలు, ఓట్ల చోరీ, ఎస్ఐఆర్, చైనా తదితర అంశాలపై తనకు మాట్లాడే అవకాశం రాలేదన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో చర్చకు రావాలంటూ చేసిన సవాలుపై స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని ప్రస్తావిస్తూ.. ప్రధాని తన ఏసీ గది నుంచి బయటకు వచ్చి సామాన్యులు పీల్చే గాలిని పీల్చాలని రాహుల్ అన్నారు. తనపై మోదీ గతంలో మాదిరిగా విమర్శలు చేయడం లేదని, ఆచితూచి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. దీనికి కారణం ఆయన మనసులో ఉన్న భయమేనని రాహుల్ వ్యాఖ్యానించారు.

తెలంగాణలో గిగ్ వర్కర్స్ పాలసీ అమలు..

తెలంగాణలో గిగ్ వర్కర్ల సంక్షేమం, సామాజిక భద్రత కోసం రూపొందించిన ప్రత్యేక పాలసీని శనివారం (నవంబరు 14) నుంచి అమల్లోకి తీసుకురానున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో దాదాపు ఆరు లక్షల మంది గిగ్ వర్కర్లకు ఈ విధానం ద్వారా ప్రయోజనం కల్పించనున్నట్లు తెలిపారు.హైదరాబాద్‌లో శుక్రవారం మీడియాతో మాట్లాడిన సీఎం.. గిగ్ వర్కర్ల సమక్షంలో ఈ పాలసీని ప్రకటించేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని రాష్ట్రానికి ఆహ్వానించినట్లు వెల్లడించారు. భారత్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు రాహుల్ గాంధీ శుక్రవారం హైదరాబాద్‌కు రానున్నారు. శనివారం ఆయన గిగ్ వర్కర్లతో సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా గిగ్ వర్కర్ల సంక్షేమం, సామాజిక భద్రత కోసం ప్రభుత్వం రూపొందించిన నియమ నిబంధనలు, సంక్షేమ పథకాలను రాహుల్ గాంధీ ప్రకటించనున్నారు. రాష్ట్రంలోని లక్షలాది మంది గిగ్ వర్కర్లకు భరోసా కల్పించేలా ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ చట్టం అమలుకు అవసరమైన నిబంధనలు, పథకాలను కూడా ప్రభుత్వం సిద్ధం చేసింది.

అసోంలో ఘోర రోడ్డు ప్రమాదం..

అసోంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కజిరంగా సమీపంలోని జాతీయ రహదారిపై ప్రయాణికులతో వెళుతున్న మినీ బస్సు, కంటైనర్ ట్రక్కు ముఖాముఖి ఢీకొన్న ఘోర ప్రమాదంలో కనీసం 23 మంది దుర్మరణం పాలయ్యారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నట్లు సమాచారం అందుతోంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బొకాఖాట్ నుంచి నాగావ్ వైపు వెళుతున్న మినీ బస్సు (ట్రావెలర్) కజిరంగా కోహోరా పరిధిలోని హాథీకూలి టీ ఎస్టేట్ సమీపంలో గల రంగాజన్ వద్ద జాతీయ రహదారి 715పై ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఎదురుగా వేగంగా వస్తున్న కంటైనర్ ట్రక్కును మినీ బస్సు బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు మినీ బస్సు పూర్తిగా నుజ్జునుజ్జయి ప్రయాణికులు లోపలే ఇరుక్కుపోయారు.సమాచారం అందుకున్న వెంటనే స్థానిక ప్రజలు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. ప్రమాదం జరిగిన సమయంలో వాహనం నుంచి మృతదేహాలను వెలికితీసేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. తొలుత ఏడుగురు మరణించినట్లు సమాచారం వచ్చినప్పటికీ, సహాయక చర్యలు ముమ్మరం చేసే కొద్దీ మృతుల సంఖ్య 23కు చేరింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో సుమారు 27 నుంచి 35 మందికి పైగా ప్రయాణికులు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది కళాశాల విద్యార్థినులతో పాటు కజిరంగా హైస్కూల్ విద్యార్థులు ఉన్నట్లు తెలుస్తోంది. గాయపడిన పలువురిని వెంటనే స్థానిక కోహోరా మోడల్ ఆసుపత్రికి తరలించారు. వారిలో పరిస్థితి విషమంగా ఉన్న బాధితులను మెరుగైన వైద్యం కోసం జోర్హాట్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. నేషనల్ పార్క్ పరిసర ప్రాంతాల్లో నిర్దేశించిన వేగ పరిమితి నిబంధనలను ఉల్లంఘించి మినీ బస్సు మితిమీరిన వేగంతో వెళ్లడమే ఈ ఘోర ప్రమాదానికి కారణమని ప్రాథమిక దర్యాప్తులో పోలీసులు గుర్తించారు. అతివేగం కారణంగానే డ్రైవర్ నియంత్రణ కోల్పోయి ఎదురుగా వస్తున్న కంటైనర్‌ను ఢీకొట్టినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేపట్టారు.

వైఎస్సార్ కడప జిల్లాలో కరువు మండలాలతో సరి..

కార్యాచరణ ఏదీ మరి.

రైతాంగానికి పరిహారం, ఇన్పుట్ సబ్సిడీ, పంటల బీమా ఇన్సూరెన్స్ తక్షణం అందించాలి..

అదనంగా 50 రోజుల ఉపాదిహామీ పనిదినాలు కల్పించాలి.

ఎన్నికల నిర్వాహణలో పడి రైతాంగాన్ని, కూలీలను నిర్లక్ష్యం చేయొద్దు.

వైయస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి.

ఖాజీపేట(నంది పత్రిక) నవంబర్ 13 వైఎస్సార్ కడప జిల్లాలో ఎల్ నినో ప్రభావంతో,తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో ప్రభుత్వం జిల్లాలో కరువు మండలాల ప్రకటనతోనే సరి పెట్టిందని... కార్యాచరణ రూపొందించి అమలు పరిచినందున రైతాంగానికి జరిగిన ప్రయోజనం శూన్యమని, వ్యవసాయ కూలీలు సైతం తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వైఎస్సార్ సిపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి తీవ్ర స్థాయిలో ద్వజమెత్తారు. ఖాజీపేట మండలం, దుంపలగట్టు లోని ఆయన స్వగృహంలో శుక్రవారం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ వైస్సార్ కడప జిల్లాలో 14 తీవ్ర కరువు ప్రభావిత మండలాలుగా, 23 మండలాలను మధ్యస్థ కరువు మండలాలుగా ప్రకటించిందని, ప్రస్తుత పరిస్థితుల్లో మొత్తం 37 మండలాలను తీవ్ర కరువు మండలాలుగా ప్రకటించాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. వర్షాధార పంటల సాగు,పంటల ఎదుగుదల,దిగుబడులు రైతాంగ ఆధాయం పై తీవ్ర ప్రభావం పడిందని తీవ్ర ఆవేదన వ్యక్తపరిచారు.ఇప్పటికే సాగు చేసిన రైతాంగానికి పంటలకు పెట్టుబడులు రాని దుర్భర పరిస్థితి నెలకొందన్నారు. వ్యవసాయ కూలీలకు పనులు తగ్గడం,పశువులకు మేత కొరత, త్రాగు నీటి కొరత ఏర్పడే పరిస్థితుల్లో ప్రభుత్వం,జిల్లా అధికార యంత్రాగం ముందుగానే నివారణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కరువు ప్రభావిత మండలాల్లో అర్హులైన రైతాంగానికి నిబందనల ప్రకారం పంటల నష్ట పరిహారం, ఇన్ పుట్ సబ్సిడీ అందించాలని, ప్రధాని బీమా యోజన క్రింద అర్హులైన రైతాంగానికి పంటల బీమా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని, రబీ సాగుకు అవసరమైన విత్తనాలు ఇవ్వడంలో ప్రభుత్వం విపలమైందన్నారు. తక్షణం రబీ సాగుకు అవసరమైన విత్తనాలను 80శాతం రాయితీలపై ఉలవలు, శనగలు, వేరు శనగలు తదితర విత్తనాలను అందుబాటులో ఉంచకపోవడం పై ఆయన మండి పడ్డారు. కరువు ప్రభావిత ప్రాంతాల్లో వ్యవసాయ పనులు తగ్గినందున గ్రామీణ కూలీల కుటుంబాలకు,ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే కుటుంబాలకు 50 రోజులు ఉపాది హామీ పనులకు కేంద్ర ప్రభుత్వానికి యుద్ధప్రాతిపదికన ప్రతిపాదనలు పంపి అవసరమైన అనుమతులుపొందాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, రిజర్వాయర్ లలో నీటి లభ్యతలపై జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులు సమీక్షించి,అందుబాటు లో ఉన్న నీటిని ప్రాదాన్యత క్రమంలో వినియోగించి త్రాగునీటి సమస్య తలెత్తకుండా, పశువులకు గ్రాసం అందుబాటులో ఉండడం, అవసరమైన చోట్ల పశు గ్రాస విత్తనాలు ఇతర సహాయచర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఎల్ నినో ప్రభావంతో, తీవ్ర వర్షాభావ పరిస్థితుల తీవ్రమైన కరువు నెలకొన్న పరిస్థితుల్లో పంట నష్టాలపై సమగ్ర సర్వే నిర్వహించి అర్హులైన రైతాంగానికి పంటల నష్ట పరిహారం, ఇన్పుట్ సబ్సిడీ, బీమా పరిహారం తక్షణం అందించాలన్నారు.రైతాంగానికి సబ్సిడీ పై విత్తనాలు, పశుగ్రాసం అందించడంతో పాటు త్రాగు నీటి సౌకర్యం కల్పించాలన్నారు. కరువు ప్రభావిత గ్రామాల్లో ఉపాది హామీ పనులు విస్తృతంగా చేపట్టి నిబందన మేరకు అదనపు పనిదినాలు కల్పించాల్సిందేనన్నారు . సాగునీటి ప్రాజెక్టుల నీటి లభ్యత పై సమీక్షలు నిర్వహించి, రైతాంగానికి అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం



ఎన్నికలే ప్రధానంగా,ఎన్నికల విదుల్లో పడి దేశానికి వెన్నుముక అయిన రైతాంగాన్ని నిర్లక్ష్యం చేయకుండా జిల్లా కలెక్టర్ ఆధ్యర్యంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షించి కరువు సహాయ చర్యలు తక్షణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రైతాంగాన్ని ఆదుకోవడం ప్రభుత్వ, జిల్లా అధికార యంత్రాంగం భాధ్యత అని, కరువు పరిస్థితుల పలన రైతాంగం, వ్యవసాయ కూలీలు తక్షణం ఉపశమన చర్యలు తీసుకోవాలని లేకుంటె రైతు, రైతుకూలీల ఉద్యమాలు తప్పవని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. శ్రీశైలం నుండి త్రాగునీటి కోసం నీటిని వదలినందున ఆ నీటిని కాలువల ద్వారా చివరి వరకు సరపరా చేయాలని, కె.సి కెనాల్ చెరువులను నింపి బోర్ల లో నీటి పెంపుదలకు సహకరించి త్రాగు నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని రెడ్యం డిమాండ్ చేశారు.

లైఫ్ లైన్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని సందర్శించిన రెడ్యం

డా. రబ్బానిని సన్మానించి అభినందించిన రెడ్యం వెంకటసుబ్బారెడ్డి



ఖాజీపేట (నంది పత్రిక) నవంబర్ 13 కడప నగరంలోని ఏడు రోడ్ల కూడలిలో నూతనంగా నిర్మించిన లైఫ్ లైన్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నూతన బ్లాక్‌ను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి శుక్రవారం సందర్శించారు. ఇటీవల నూతన బ్లాక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని ఆసుపత్రి ఎండీ డా. రబ్బాని రెడ్యంను ఆహ్వానించారు. అయితే ఆరోజు అందుబాటులో లేకపోవడంతో శుక్రవారం ఆసుపత్రిని సందర్శించారు. నూతన బ్లాక్‌లో అన్ని రకాల ఆధునిక వైద్య సదుపాయాలు కల్పించడం పట్ల రెడ్యం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఎండీ డా. రబ్బానిని అభినందించి శాలువాతో సన్మానించారు. లైఫ్ లైన్ ఆసుపత్రి మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు వర్ధంతి కార్యక్రమం

కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన ఖాజీపేట ఫ్రెండ్స్ సేవా సంఘం సభ్యులు



ఖాజీపేట (నంది పత్రిక ప్రతినిధి) నవంబర్ 13: మండల కేంద్రమైన ఖాజీపేట బస్టాండ్ కూడలిలో ఖాజీపేట ఫ్రెండ్స్ సేవా సంఘం అధ్యక్షుడు, కవి, సూక్ష్మ నిర్మాణాల కళాకారుడు షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన కవి, రచయిత, ఉద్యమకారుడు కాళోజీ నారాయణరావు తన రచనల ద్వారా తెలంగాణ భాష, యాస, సంస్కృతి, సామాన్య ప్రజల కష్టాలు, బాధలు, ఆవేదనలు, సామాజిక న్యాయం వంటి అంశాలను ప్రపంచానికి పరిచయం చేశారని వక్తలు పేర్కొన్నారు. ప్రజల హక్కుల కోసం పోరాడుతూ, అన్యాయానికి వ్యతిరేకంగా నిర్భయంగా తన గళాన్ని వినిపించారని గుర్తు చేశారు. ప్రజలకు సులభంగా అర్థమయ్యే తెలంగాణ భాషలో రచనలు చేసిన కాళోజీ సాహిత్య సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఆయన రచనల్లో నా గొడవ ప్రత్యేక గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. సాహిత్య, సామాజిక రంగాల్లో చేసిన సేవలకు గుర్తింపుగా 1992లో భారత ప్రభుత్వం ఆయనకు పద్మవిభూషణ్ పురస్కారాన్ని ప్రదానం చేసిందని, కాకతీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌తో సత్కరించిందని గుర్తుచేశారు. ఆయన పేరుతో తెలంగాణలో కాళోజీ నారాయణరావు ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం విశేషమన్నారు. ఇదే సందర్భంగా షేక్ హాజీ గౌస్‌కు కూడా కాళోజీ నారాయణరావు జాతీయ పురస్కారం లభించడం విశేషం. 2026 సెప్టెంబర్ 6న నెల్లూరులో ఎం.వి. రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ ఎం. లీలా మోహన్ కృష్ణ చేతుల మీదుగా ప్రముఖ కవి షేక్ హాజీ గౌస్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. కాళోజీ భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన అక్షరాలు, ఆశయాలు, ప్రజా ఉద్యమ స్ఫూర్తి తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రచయిత షేక్ ఇంతియాజుద్దీన్, వాటర్ ప్లాంట్ నిర్వాహకుడు మహబూబ్ బాషా, ఈ. మొహమ్మద్ హుస్సేన్, షఫీ, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి మోటార్ల కేబుల్స్ దొంగిలిస్తే కఠిన చర్యలు

కేబుల్స్ కొనుగోలు చేస్తే గుజిరి వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తప్పవు

నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరిక



కర్నూల్ సిటీ నంది పత్రిక నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలకు తాగునీటిని సరఫరా చేసే మోటార్లకు సంబంధించిన విద్యుత్ కేబుల్స్‌ను కొందరు దుండగులు కట్ చేసి దొంగిలిస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని, ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. తాగునీటి సరఫరాకు వినియోగించే మోటార్ల కేబుల్స్‌ను దొంగిలించడం వల్ల నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే ఇటువంటి చర్యలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఇప్పటికే కేబుల్స్ దొంగతనాలకు సంబంధించి ఉల్లిందకొండ, 4వ పట్టణ పోలీస్ స్టేషన్‌లలో కేసులు నమోదు చేశామని తెలిపారు. ముఖ్యంగా గుజిరి వ్యాపారులు దొంగిలించిన కేబుల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయవద్దని హెచ్చరించారు. ఎవరైనా దొంగిలించిన కేబుల్స్‌ను కొనుగోలు చేసినట్లు గుర్తిస్తే, సంబంధిత వ్యక్తుల వ్యాపారాలను సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అనుమానాస్పదంగా ఎవరైనా కేబుల్స్ విక్రయించేందుకు వస్తే వెంటనే నగరపాలక సంస్థ అధికారులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కమిషనర్ కోరారు.

రోడ్డు ప్రమాద బాధితుడు రాఘవరెడ్డిని పరామర్శించిన రెడ్యం సోదరులు



ఖాజీపేట (నంది పత్రిక) నవంబర్ 13 వై.ఎస్.ఆర్. కడప జిల్లా: చాపాడు మండలం సీతారామపురం గ్రామానికి చెందిన ద్వార్శల రాఘవరెడ్డి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కడప నగరంలోని వేదాంత ఆసుపత్రి ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు, కేఈసీ కెనాల్ ప్రాజెక్టు మాజీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి రాఘవరెడ్డిని పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రమాదానికి సంబంధించిన వివరాలు తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. అనంతరం సంబంధిత వైద్యుడు డాక్టర్ క్రాంతితో మాట్లాడి రాఘవరెడ్డికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. రాఘవరెడ్డి త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని రెడ్యం సోదరులు ఆకాంక్షించారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వైఎస్సార్సీపీ కార్యకర్త దంపతులకు కాటసాని పరామర్శ

మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన



కర్నూల్ సిటీ నంది పత్రిక కల్లూరు మండలం బొల్లవరం గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్త నూర్ అహ్మద్, రాబియా దంపతులు రాత్రి టాటా వాహనంలో అనంతపురం వెళ్తుండగా గార్లదిన్నె సమీపంలో బస్సును ఢీకొని రోడ్డు ప్రమాదానికి గురయ్యారు.ఈ ప్రమాద విషయం తెలుసుకున్న వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి కర్నూలులోని కిమ్స్ ఆసుపత్రికి చేరుకుని చికిత్స పొందుతున్న నూర్ అహ్మద్, రాబియా దంపతులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం వైద్యులతో మాట్లాడి దంపతులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు

ఓటర్ జాబితాలో పేర్లు సరిచూసుకోవాలి

- సహకార సంఘం అధ్యక్షులు నాగేశ్వరావు యాదవ్, సీఈఓ శ్రీరాములు యాదవ్



కొత్తపల్లి – నంది పత్రిక : మండలంలోని నాగంపల్లి సహకార సంఘం పరిధిలో ఓటు హక్కు కలిగిన సభ్యులు సహకార సంఘంలో రుణాలు పొందిన రైతులు తమ పేర్లను ఓటర్ జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని సంఘ అధ్యక్షులు నాగేశ్వరావు, సీఈఓ శ్రీరాములు యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జనవరిలో సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించేందుకు నిర్వహించిన నేపథ్యంలో ఓటర్ జాబితా పరిశీలన ఓటు హక్కు నిర్ధారణ ప్రక్రియ చేపట్టినట్లు వారు తెలిపారు గతంలో ఓటు హక్కు కలిగి ఉన్నవారు సైతం ప్రస్తుతం ఓటర్ జాబితాలో తమ పేరు ఉందో లేదో సహకార సంఘం కార్యాలయానికి వచ్చి స్వయంగా పరిశీలించుకోవాలని సూచించారు జాబితాలో పేరు లేని వారు నిబంధనల ప్రకారం అవసరమైన ధ్రువీకరణ పత్రాలను సమర్పించి ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు అందుకోసం ఆధార్ కార్డు జిరాక్స్ వ్యవసాయ భూమి పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్సును రెండు ఫొటోస్ వన్ బి పత్రాలను కార్యాలయంలో సమర్పించాలి ఓటు హక్కు కలిగి ఉన్నటువంటి సభ్యులు ఈ కేవైసీ తప్పనిసరిగా చేపించుకోవాలి. ఈ కేవైసీ చేయించుకుని పక్షంలో ఎన్నికల సమయంలో ఓటు వేసేందుకు అర్హత విషయంలో సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు ప్రతి గ్రామం గ్రామానికి చెందిన ప్రతి రైతు తమ పేరు ఓటర్ల జాబితాలో అర్హతతో ఉందో లేదో పరిశీలించుకోవాలని ఈ కేవైసీ పూర్తయిందో లేదో నిర్ధారించుకోవాలని కోరారు చివరి నిమిషంలో ఇబ్బందులు పడకుండా రైతులందరూ ఇప్పుడే స్పందించి పూర్తి చేసుకోవాలని ఆయన పత్రిక ముఖముగా విజ్ఞప్తి చేశారు

ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ మహా సభలను జయప్రదం చేయండి.

ఎపి రైతుసంఘం బేతంచెర్ల మండల కమిటి పిలుపు.



బేతంచెర్ల నవంబర్ 13 (నంది పత్రిక). ఎపి రైతుసంఘం బేతంచెర్ల మండలకమిటి అధ్యక్షులు సి.మద్దులేటిస్వామి అధ్యక్షతన మండలకార్యదర్శి పి.రామ మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు రైతులతో, బేతంచెర్ల రైతు సంఘం కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంనకు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బరాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా సుబ్బరాయుడు రామ మోహన్ లు మాట్లాడుతూ ఈ నెల 15 వ తేది ఆదివారం నుండి 18 వతేది బుధవారం వరకు, 36 వ అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) మహా సభలు తెలంగాణ రాష్ట్రం నల్గొండ పట్టణంలో జరుగ నున్నాయని తెలిపారు. ఈ మహా సభలలో ప్రధానంగా దేశంలో వ్యవసాయ రంగం, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించ నున్నట్లు తెలిపారు. ప్రస్తుత కాలంలో కేంద్ర ప్రభుత్వం అమెరికా యూరోపియన్ దేశాలతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాల కారణంగా వ్యవసాయ రంగం అనేక విపత్కర పరిస్థితులు ఎదుర్కోవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. రైతు పండించిన పంటలకు గిట్టు బాటు ధరలు లేక, అప్పులు పెరిగి,రైతులు ఆత్మ హత్యలకు గురవుతున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వం ఈ మద్య కాలంలో విద్యుత్ సవరణ చట్టం, విత్తన సవరణ చట్టం తదితర కీలక అంశాలపై ప్రధానంగా ఈ మహా సభలలో చర్చిస్తారని అన్నారు. రైతాంగ సమస్యలను పట్టించు కోకుండా, పాలన సాగించే ఈ పాలక ప్రభుత్వాల విధానాలను రూపు మాపూట పై, ఈ మహా సభలకు భారతదేశపు నలు మూలల నుండి వెయ్యి మంది రైతు సంఘాల ప్రతినిధులు హాజరవుతున్నారని అన్నారు.నల్గొండ పట్టణంలో జరుగు ఈ అఖిల భారత కిసాన్ సభ 36 వ జాతీయ మహాసభల మొదటి రోజైన,15 వతేది ఆదివారం భారీ ప్రదర్శన, బహిరంగ సభ జరుగునని తెలిపారు. కనుక రైతులు, కౌలు రైతులందరూ ఆదివారం నాడు జరిగే ఈ భారీ ర్యాలీ, బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు నీలి వెంకట కృష్ణారెడ్డి, కె.శేషి రెడ్డి, ఎల్ల కృష్ణ,శ్రీనివాసులు,అనీల్ తదితర రైతులు పాల్గొన్నారు.



విజయవాడ లాడ్జిలో మహిళ మృతదేహం.. యువకుడితో వచ్చి శవమై తేలింది!

విజయవాడ నగరంలో తీవ్ర కలకలం రేపిన ఘటన వెలుగుచూసింది. కృష్ణలంక పరిధిలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఒక లాడ్జిలో మహిళ అనుమానాస్పద స్థితిలో విగతజీవిగా పడి ఉండటం స్థానికంగా తీవ్ర భయాందోళనలకు దారితీసింది.

కర్నూలు రేంజ్ డి.ఐ.జి కోయ ప్రవీణ్ ని కలిసిన నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి నేతలు

గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగాలి పోలీసు యంత్రాంగం బాధ్యతగా వ్యవహరించాలి: కాటసాని రామభూపాల్ రెడ్డి

కర్నూల్ సిటీ నంది పత్రిక నంద్యాల జిల్లాలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు, కక్ష సాధింపు చర్యలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, పూర్తిస్థాయి పారదర్శకతతో, నిష్పక్షపాతంగా నిర్వహించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి పోలీసు యంత్రాంగాన్ని కోరారు.కర్నూలులో కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ని కలిసి వినతిపత్రం అందజేసిన వైయస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ,మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి , ఎమ్మెల్సీ ఇషాక్ భాషా , గంగుల ప్రభాకర్ రెడ్డి , శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పి చక్రపాణి రెడ్డి , బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరయ్యారు

అనంతరం మీడియాతో కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ

గతంలో జరిగిన జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల సమయంలో దాడులు, దౌర్జన్యాలు, బెదిరింపులు, అక్రమ అరెస్టులు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. అధికార బలంతో ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నాలు జరిగాయని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అంటే ప్రజలు తమకు నచ్చిన అభ్యర్థిని స్వేచ్ఛగా ఎన్నుకునే హక్కు అని, ఆ హక్కుకు ఎలాంటి ఆటంకాలు కలగకూడదని స్పష్టం చేశారు.ముఖ్యంగా ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని, ముందస్తు భద్రతా చర్యలు చేపట్టి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని కోరారు. అధికార పార్టీకి ఒక విధంగా, ప్రతిపక్ష పార్టీలకు మరో విధంగా వ్యవహరించకుండా చట్టం ముందు అందరూ



సమానమే అన్న స్ఫూర్తితో పోలీసులు విధులు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. గత ఎన్నికల్లో ఎదురైన పరిస్థితులు మరోసారి పునరావృతం కాకుండా చూడాలని, ఓటర్లను ప్రలోభాలకు, బెదిరింపులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీఐజీని కోరారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడి హక్కు.. ఆ హక్కును కాపాడటం పోలీసుల బాధ్యత. గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రజల స్వేచ్ఛకు, ప్రజాస్వామ్య విలువలకు ప్రతీకగా నిలిచేలా నిష్పక్షపాతంగా నిర్వహించాలని కాటసాని రామభూపాల్ రెడ్డి స్పష్టం చేశారు.

ఏ.ఏం.ఏ.టి ఒలింపియాడ్‌లో శాంతినికేతన్ విద్యార్థుల ప్రభంజనం

ఆర్యభట్ట మెంటల్ ఎబిలిటీ టెస్ట్‌లో రాష్ట్రస్థాయిలో రెండు ర్యాంకులతో సత్తా చాటిన విద్యార్థులు





నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 13 (నంది పత్రిక) శ్రీ శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ఏ.ఎం.ఏ.టి ఒలింపియాడ్ పరీక్షలో అద్భుత ప్రతిభ కనబరిచి రెండు రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించారు. 9వ తరగతి విద్యార్థి జి.సి.సంతోష్ రాష్ట్రస్థాయిలో ద్వితీయ ర్యాంక్ 7వ తరగతి విద్యార్థిని పి .వైష్ణవి రాష్ట్రస్థాయిలో తృతీయ ర్యాంక్ సాధించి పాఠశాల గౌరవాన్ని మరింత పెంచారు.ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించి, వారి ప్రతిభను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు మెమెంటోలు మరియు మెడల్స్ అందజేసి ఘనంగా సత్కరించారు.విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఐఐటీ ప్రోగ్రాం బృందం మరియు ఉపాధ్యాయులను కూడా చైర్మన్ సుధాకర్ అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ, “మా విద్యార్థులు ఆర్యభట్ట మెంటల్ ఎబిలిటీ టెస్ట్‌లో రాష్ట్రస్థాయిలో రెండు ర్యాంకులు సాధించడం ఎంతో ఆనందంగా ఉంది. విద్యార్థుల మేధో సామర్థ్యానికి, నిరంతర సాధనకు, ఉపాధ్యాయుల కృషికి ఇది నిదర్శనం. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయాలు సాధించేలా వారికి నిరంతరం ప్రోత్సాహం మరియు మార్గదర్శకత్వం అందిస్తాము” అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు పాల్గొని రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల విజయంపై పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

రాయలసీమను జీరో చేసి హీరోలవుతారా?

సంస్థలు తరలిపోతున్నా మౌనమా? దూషణలు ఆపండి.. రాయలసీమ కోసం గళమెత్తండి బొజ్జ దశరథ రామిరెడ్డి

నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 13 (నంది పత్రిక)

రాయలసీమకు దక్కాల్సిన పరిపాలనా ప్రాధాన్యతను, కార్యాలయాలను, జాతీయ స్థాయి సంస్థలను సాధించడంలో పాలకులు విఫలమవడమే కాకుండా.. ఇప్పటికే ఏర్పాటైన సంస్థలను కూడా ఒక్కొక్కటిగా తరలిస్తున్నారని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథ రామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా రాయలసీమ రాజకీయ నాయకులు మౌనంగా ఉండటం దురదృష్టకరమన్నారు. శుక్రవారం నంద్యాల సమితి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో దశరథరామిరెడ్డి మాట్లాడుతూ.. నాయకులు వ్యక్తిగత దూషణలు, ఆధిపత్య పోరాటాలతో కాలం గడుపుతూ ప్రాంత భవిష్యత్తును విస్మరిస్తున్నారని విమర్శించారు. కర్నూలు మానవ హక్కుల కమిషన్‌ను ‘వారానికో ఊరు’ చేస్తారా?కర్నూలులోని మానవ హక్కుల కమిషన్ కార్యాలయానికి విజయవాడ, రాజమహేంద్రవరం, గుంటూరు ప్రజలు రావడం దూరమవుతుందనే కారణంతో వారానికో ప్రాంతంలో కార్యకలాపాలు నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. “మీ ఊరి నుంచి మా ఊరు ఎంత దూరమో.. మా ఊరి నుంచి మీ ఊరూ అంతే దూరం!“ అన్న ఈ సాధారణ సత్యం ప్రభుత్వానికి తెలియదా? ఇదే సూత్రం రాయలసీమకు ఎందుకు వర్తించదు? అని నిలదీశారు. హైకోర్టు, సచివాలయం, శాసనసభ, కీలక కార్యాలయాలన్నీ సీమ ప్రజలకు దూరమేనని గుర్తుచేశారు.శాసనసభ సమావేశాలు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో జరగాలి, బడ్జెట్ సమావేశాలు రాయలసీమలో నిర్వహించాలనీ,సచివాలయ శాఖల కార్యాలయాలు రొటేషన్ పద్ధతిలో కర్నూలులో పనిచేయాలి, అనుబంధ కార్యాలయాలు సీమలో ఏర్పాటు కావాలి. ప్రకటించిన హైకోర్టును ఇక ఆలస్యం చేయకుండా



కర్నూలులో తక్షణమే ఏర్పాటు చేయాలి, రాజధాని ప్రాంతాన్ని ఫ్రీజోన్‌గా ప్రకటించి, అక్కడి ప్రభుత్వ ఉద్యోగాల్లో సీమ యువతకు సమాన అవకాశాలివ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

సీమకు దక్కాల్సినవి ఎక్కడికి పోతున్నాయి?

అనంతపురంలో ఏ. ఐ.ఐ.ఎం.ఎస్. ప్రతిపాదనను పక్కనపెట్టి మంగళగిరిలో ఏర్పాటు,కడప స్టీల్ ప్లాంట్: సాయిల్ ఆధ్వర్యంలో ఏళ్ల తరబడి హామీలతోనే కాలయాపన,కె.అర్.ఎం.బి కార్యాలయం: కర్నూలులో ఏర్పాటు కావాల్సింది, విజయవాడకు తరలించే యత్నం,ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు: కడప నుంచి ప్రధాన కార్యాలయం అమరావతికి తరలింపు,న్యాయ విశ్వవిద్యాలయం: కర్నూలులో శంకుస్థాపన చేసి, అమరావతికి తరలింపు,జాతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ: విభజన చట్టం ప్రకారం సీమకు దక్కాల్సిన సంస్థ కోసం కేంద్రం ఇచ్చిన రూ.135 కోట్లను, గుంటూరు జిల్లాలోని ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ భవన నిర్మాణానికి మళ్లించారనీఈ నిర్ణయాల వెనుక కారణాలను ప్రభుత్వం ప్రజలకు వివరించాలని, జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని డిమాండ్ చేశారు.

వనరులు కావాలిడ అభివృద్ధి మాత్రం వద్దా? “రాయలసీమ కేవలం ముడిసరుకు ఇచ్చే ప్రాంతమా?“

“రాయలసీమకు ప్రభుత్వ కార్యాలయాలు వద్దు, జాతీయ సంస్థలు వద్దు, సాగునీటి ప్రాజెక్టులు వద్దు, ఉన్న ప్రాజెక్టులకు మరమ్మతులు కూడా వద్దు, పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి వద్దుడ కానీ ఇక్కడి సహజ వనరులు మాత్రం ఇతర ప్రాంతాల అభివృద్ధికి ముడిసరుకుగా కావాలా? నీళ్లు కావాలి! ఎర్రచందనం కావాలి! సౌరశక్తి, పవనశక్తి, ఖనిజ సంపద కావాలి! మరి ఈ వనరులు అందిస్తున్న ప్రాంతానికి అభివృద్ధి ఎందుకు దక్కకూడదు? సీమను సమాన హక్కులున్న భాగస్వామిగా గుర్తించరా?“ అని సూటిగా ప్రశ్నించారు. తమకు ప్రత్యేక హక్కులు అక్కర్లేదని, ఇతర ప్రాంతాలకు కల్పిస్తున్న అవకాశాలనే సీమకూ కల్పించాలని కోరారు.

రాయలసీమ నాయకులకు సూటి ప్రశ్న

“మీ ఆధిపత్యమే ముఖ్యమా? సీమ భవిష్యత్తు ముఖ్యం కాదా?“ఈ పరిణామాలన్నింటికంటే బాధాకరమైనది సీమ నాయకుల వైఖరేనని ఆయన అన్నారు. “రాయలసీమ సమాజాన్ని జీరో చేసి మీరు హీరోలు అవుతారా? ప్రాంతానికి జరుగుతున్న అన్యాయంపై గొంతెత్తకుండా, ప్రత్యర్థులపై వ్యక్తిగత దూషణలతో రాజకీయ మైలేజీ పొందాలనుకోవడం సమంజసమా? కార్యాలయాలు తరలిపోతున్నా, సంస్థలు దక్కకపోయినా, ప్రాజెక్టులు అసంపూర్తిగా ఉన్నా, పరిశ్రమలు రాకపోయినా మీకు పట్టదా?“ అని నిలదీశారు. అన్ని పార్టీల నాయకులు వ్యక్తిగత విమర్శలు మాని, ఉమ్మడి కార్యాచరణతో సమష్టిగా పోరాడాలని హితవు పలికారు. లేనిపక్షంలో సీమ ప్రజల హక్కులను విస్మరించే నాయకులకు తగిన రాజకీయ గుణపాఠం చెప్పే స్థాయికి రాయలసీమ సమాజం ఎదగాలని బొజ్జా పిలుపునిచ్చారు.

శ్రీ దుర్గాపరమేశ్వరి అమ్మవారి ఆలయం,విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాటసాని రామభూపాల్ రెడ్డి



కర్నూల్ సిటీ నంది పత్రిక కల్లూరు అర్బన్ 48వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీ లో శ్రీశ్రీశ్రీ దుర్గాపరమేశ్వరి అమ్మవారి ఆలయం, నూతన ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీశ్రీశ్రీ గణపతి, సుబ్రహ్మణ్య, నవగ్రహ, నాగనంది, శిఖర,ధ్వజ స్తంభం దుర్గ సమేత పరమేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గాజుల శ్వేత రెడ్డి , కవినాథ్ రెడ్డి ,వార్డు ఇంచార్జీ గంగులు ,షరీఫ్ ,పల్లె ప్రతాప్ రెడ్డి ,ఖలీల్ , చిన్న మాధవ స్వామి,సూర్య ప్రకాష్ రెడ్డి ,కురువ శ్రీను , పామయ్య ,నాగరాజు ,వెంకటేష్ ,మురళి గారు,పల్లె మధు మోహన్ రెడ్డి ,విష్ణవర్ధన్ రెడ్డి , రమేష్ , ఎల్లయ్య , లక్ష్మణ్ , మరియు ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, భక్తులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి భక్తులకు రైల్వే శాఖ శుభవార్త.

నంద్యాల ఎం పి డాక్టర్ బైరెడ్డి శబరి.

నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 13 (నంది పత్రిక) శబరిమలకు వెళ్ళే అయ్యప్ప స్వామి మాలధారణ దీక్ష భక్తుల కొరకు నంద్యాల మీదుగా కొల్లం కి స్పెషల్ ఎక్స్ప్రెస్ రైలు దక్షిణ మధ్య రైల్వే శాఖ నడుపుతున్నట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి గురువారం తెలిపారు. ట్రైన్ నెంబర్ 07233 కాకినాడ నుండి కొల్లంకి నంద్యాల మీదుగా 19-11-26 నుండి 21-01-27 వరకు మొత్తం 10 ట్రిప్పులు. కాకినాడలో ప్రతి గురువారం ఉదయం 8:30 కు బయలుదేరి నంద్యాలకు సాయంత్రం 6:40 కి చేరుకొని డోన్, ధర్మవరం, మదనపల్లె, కాట్పాడి మీదుగా కొల్లంకి మరుసటి రోజు రాత్రి 9;30 కు చేరుకుంటుందని. ట్రైన్ నెంబర్ 07234 కొల్లం నుండి కాకినాడకు ప్రతి శనివారం ఉదయం 2:30 కు బయలు దేరి నంద్యాలకు ఆదివారం ఉదయం 5:45 కు చేరుకొని కాకినాడకు బయలుదేరుతుందని, ఈ రైలు కూడా 21-11-26 నుండి 23-1-27 వరకు మొత్తం 10 ట్రిప్పులు తిరుగుతుందన్నారు. ఈ రైలును నంద్యాల జిల్లాలోని రైలు ప్రయాణికులు, అయ్యప్ప మాలధారణ దీక్ష స్వామి భక్తుల వినియోగించాలని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.

బాలల ప్రతిభకు ప్రోత్సాహం..



బాల అకాడమీలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు!

నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 13 (నంది పత్రిక)

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని బాల అకాడమీ పాఠశాలలో వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని ప్రోత్సహించే లక్ష్యంతో పలు సాంస్కృతిక, సృజనాత్మక, క్రీడా పోటీలను నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా నవనంది రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్లో సైక్లింగ్ పోటీలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో ఎనిమిదవ తరగతికి చెందిన జునైద్ ప్రథమ స్థానంలో నిలిచి సైకిల్‌ను బహుమతిగా గెలుచుకున్నాడు.





ఏడవ తరగతికి చెందిన సఫియా ద్వితీయ స్థానాన్ని సాధించింది. విజేతలకు నవనంది రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ విక్రమ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అలాగే పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు 30 శాతం రాయితీతో కూడిన 150 కూపన్లను అందించడం జరిగింది.అదేవిధంగా బాల అకాడమీలో విద్యనభ్యసించి, పవర్ లిఫ్టింగ్ క్రీడలో జాతీయ స్థాయికి ఎదిగి ఎన్నో బంగారు పతకాలను సాధిస్తున్న పూర్వ విద్యార్థిని కుమారి పల్లవిని పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. విద్యార్థి దశలోనే తన ప్రతిభతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం పాఠశాలకు గర్వకారణమని, ఆమె సాధించిన విజయాలు నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.ఇదే సందర్భంగా విద్యారంగంలో విశేషమైన సేవలు అందిస్తూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న బాల అకాడమీ కరస్పాండెంట్ మాధవి లత కు ప్రగతి రత్న, కీర్తి రత్న అవార్డులు లభించడం పాఠశాలకు ఎంతో గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆమెను ఘనంగా సత్కరించి



అభినందనలు తెలియజేసింది.మరోవైపు విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసే ఉద్దేశంతో ఎస్బిఐ లైఫ్ ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రవి కిండర్ గార్డెన్ కరస్పాండెంట్ రవీంద్ర,మాజీ కౌన్సిలర్ సుబ్రహ్మణ్యం పాల్గొని పాఠశాల అభివృద్ధికి విశేషమైన కృషిచేసి ప్రగతిరత్న మరియు కీర్తిరత్న అవార్డులను అందుకున్న బాల అకాడమీ కరస్పాండెంట్ మేడం మాధవి లత ను ఘనంగా సత్కరించడం జరిగింది. విద్యార్థులందరూ క్రమశిక్షణతో మెలగాలని వారు కన్న కలలు నిజం చేసుకునే ప్రయత్నంలో కృషిని కొనసాగించాలని విద్యార్థులందరికీ చక్కటి సందేశాన్ని అందించారు.





Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications #D.NO.: 1-639-1-7-11, NEAR NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPARI, ANANTHAPURAMU, ANDHRA PRADESH-515411, GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No:-APTEL/26/A6831. Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

మండల పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్ష, కో-ఆప్షన్ సభ్యుల పరోక్ష ఎన్నికల ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించాలి

ఎన్నికల ప్రక్రియలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డా.ఏ.సిరి

నంది పత్రిక కర్నూలు బ్యూరో : ఈ నెల 19 వ తేదీన జిల్లాలో మండల పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్ష, కో-ఆప్షన్ సభ్యుల పరోక్ష ఎన్నికల ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ నెల 19 వ తేదీన ఎంపీటీసీ, జెడ్పీటీసీ పరోక్ష ఎన్నికల నిర్వహణ అంశం పై శుక్రవారం కలెక్టరేట్ నుండి సంబంధిత అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 19 వ తేదీన మండల పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్ష, కో-ఆప్షన్ సభ్యుల పరోక్ష ఎన్నికల ప్రక్రియ కు ఆయా మండలాల్లో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 19 వ తేదీన ఉదయం 10 గంటల నుంచి నామినేషన్ల స్వీకరణ చేపట్టాలని, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నామినేషన్ల పరిశీలన నిర్వహించాలని, మధ్యాహ్నం 12 గంటలలోపు అర్హత కలిగిన నామినేషన్లను ప్రకటించడంతో పాటు, మధ్యాహ్నం ఒంటిగంట వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. కో-ఆప్షన్ సభ్యుల ఎంపికకు సంబంధించి అర్హులైన అభ్యర్థుల నామినేషన్లను నిబంధనల ప్రకారం స్వీకరించాలన్నారు. ప్రతి నామినేషన్‌కు ఒక ప్రతిపాదకుడు, మరొక బలపరిచే సభ్యుడు ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఒకే ఒక్క నామినేషన్ దాఖలైతే సంబంధిత అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఒకటి కంటే ఎక్కువ నామినేషన్లు ఉంటే నిబంధనల ప్రకారం చేతులెత్తే విధానం ద్వారా ఎక్కువ మంది మద్దతు పొందిన అభ్యర్థిని ఎన్నికైనట్లు ప్రకటించాలన్నారు.మధ్యాహ్నం ఒంటిగంటకు మండల పరిషత్ సమావేశం ప్రారంభించి, ముందుగా ప్రత్యక్షంగా ఎన్నికైన ఎంపీటీసీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించాలన్నారు. ఇందుకు సంబంధించిన ప్రమాణ స్వీకార పత్రాలను ఇప్పటికే మండలాలకు పంపించినట్లు కలెక్టర్ తెలిపారు. సంబంధిత మండల పరిధిలోని ఎంపీటీసీ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, అర్హత కలిగిన ఎమ్మెల్సీలకు సమావేశ నోటీసులు అందజేయాలన్నారు. అయితే ఓటు హక్కు ప్రత్యక్షంగా ఎన్నికైన ఎంపీటీసీ సభ్యులకు మాత్రమే ఉంటుందని, ఇతరులు ఎక్స్‌అఫీషియో సభ్యులుగా సమావేశానికి హాజరుకావచ్చని, వారికి ఓటు హక్కు ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు.కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికతో పాటు అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికల సమావేశాలకు 50 శాతం కోరం తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మొత్తం సభ్యుల సంఖ్య ఆధారంగా అవసరమైన కనీస హాజరును ముందుగానే నిర్ధారించుకోవాలన్నారు. కోరం లేని పక్షంలో నిబంధనల ప్రకారం సమావేశాన్ని వాయిదా వేయాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే సమావేశంలో మండల పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్ష



ఎన్నికల ప్రక్రియ చేపట్టాలన్నారు. అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు ఒకరి కంటే ఎక్కువ మంది పోటీలో ఉంటే చేతులెత్తే విధానం ద్వారా ఓటింగ్ నిర్వహించాలని, సమాన ఓట్లు వచ్చిన సందర్భంలో నిబంధనల ప్రకారం లాటరీ విధానాన్ని అనుసరించాలన్నారు. లాటరీ నిర్వహణలో సమాన పరిమాణం, ఒకే రంగు కలిగిన చీటీలను ఉపయోగించాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా సమావేశ మందిరాల్లో సీసీ కెమెరాలు, వీడియోగ్రఫీ ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం 20 వ తేదీన జిల్లా పరిషత్ లో జిల్లా పరిషత్ చైర్మన్ కు సంబంధించిన ఎన్నికలు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ సుధాకర్ రెడ్డి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ ఓబులేసు, ఆదోని ఆర్డీఓ, అరుణ దేవి, ఎంపిడిఓ లు పాల్గొన్నారు.

నంద్యాల మునిసిపల్ వైస్ ఛైర్మన్ పదవినీ ఆర్యవైశ్యులకు కేటాయించాలి....



నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 13 (నంది పత్రిక) ఎంతో చరిత్ర కలిగిన నంద్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని ఆర్యవైశ్యులకు కేటాయించాలని నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు టంగుటూరి శ్రీనివాసులు, గౌరవాధ్యక్షుడు బింగుమళ్ళ శ్యామ్ సుందర్ గుప్త లు కోరారు. గతంలో మునిసిపల్ చైర్మెన్ గా ఆత్మకూరు నాగభూషణం శెట్టి , వైస్ ఛైర్మన్ లుగా పసుపుల సుబ్బరాయుడు, పెసల శ్రీనివాసులు శెట్టి, గంగిశెట్టి విజయకుమార్, గంగిశెట్టి శ్రీధర్ లు పనిచేశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరుపున కండె శ్యామ్ సుందర్ లాల్, బిజెపి తరుపున పబ్బతి వేణుగోపాల్, వైఎస్ఆర్ సి పి తరుపున లగుమారపు శ్వేతకీర్తి లు విజయం సాధించారు. పార్టీలు వేరయినా ఇచ్చిన స్థానాలన్నింటిలో విజయం సాధించారు మా ఆర్యవైశ్యులు. కావున వైస్ చైర్మన్ పదవిని ఏర్పాటుచేయబోయే ఏ పార్టీ వారైనా మా ఆర్యవైశ్యులకే కేటాయించాలని నంద్యాల జిల్లా ఆర్యవైశ్యులు అందరూ కోరుకుంటున్నారూ.

బాలల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న 51వ వార్డు కౌన్సిలర్ తాటికొండ విజయ దంపతులు



నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 13 (నంది పత్రిక) నంద్యాల టౌన్ 51వ వార్డు నందమూరి నగర్ నందు గల ప్రాథమిక ఉర్దూ ఉన్నత పాఠశాల నందు బాలల దినోత్సవం 14వ తేదీ రెండవ శనివారం సెలవు దినం కావడం వలన ఒకరోజు ముందుగా ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమునకు వార్డు కౌన్సిలర్ తాటికొండ విజయ, తాటికొండ మహేష్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ విజయ మాట్లాడుతూ కౌన్సిలర్ గా గెలుపొందిన తర్వాత మొట్టమొదటిసారిగా బాలల దినోత్సవం సందర్భంగా నందమూరి నగర్ లోని ప్రాథమిక ఉర్దూ ఉన్నత పాఠశాల నందు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు. భారతదేశ మొట్టమొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున బాలల దినోత్సవం జరపడం ఆయనకు పిల్లలపై ఎక్కువ ప్రేమ అభిమానం మక్కువ వలన ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు. అదేవిధంగా బాలల దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ఆటల పోటీలో పాల్గొని విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కౌన్సిలర్ విజయ దంపతుల చేతుల మీదుగా వారికి బహుమానాలు అందజేయడం జరిగిందని వారు అన్నారు. మొట్టమొదటిసారి ఉర్దూ ప్రాథమిక పాఠశాలకు విచ్చేసిన కౌన్సిలర్ విజయ దంపతులకు పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ జానీ భాష, ఖలీలుల్లా, శమీమ్ భేగం, రేష్మ ఖాతున్,మస్తాన్ వలి, శభాన,హనీఫ్, హలీమున్నీసా,అమీన అంజూమ్ తదితర పాఠశాల సిబ్బంది మరియు పాఠశాల కమిటీ చైర్మన్ అమీర్ భాష,మాజీ కమిటీ చైర్మన్ పర్వీన్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మిల్టన్ స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు





ఆదోని నంది పత్రిక ప్రతినిధి ఆదోనిలోమిల్టన్ గ్రామర్ హైస్కూల్‌లో భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే దేశ భవిష్యత్తు, వారి చిరునవ్వుల్లోనే రేపటి భారతదేశం దాగి ఉందనే సందేశంతో పాఠశాల ప్రాంగణం చిన్నారుల సందడి, ఆటపాటలు, ఉత్సాహభరితమైన కార్యక్రమాలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెహ్రూ మెమోరియల్ స్కూల్ హెడ్‌మాస్టర్ శ్రీ ఫయాజ్ గారు హాజరై వేడుకలకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల దినోత్సవం అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, ప్రతి చిన్నారిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యతను గుర్తుచేసే ప్రత్యేకమైన రోజుని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, కళలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని సూచించారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.పాఠశాల కరస్పాండెంట్ హెచ్. రమేష్ బాబు గారు మాట్లాడుతూ పిల్లలే సమాజానికి నిజమైన సంపద అని, ప్రతి విద్యార్థిలోనూ ఏదో ఒక ప్రత్యేకమైన ప్రతిభ ఉంటుందని, దానిని వెలికితీసే బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు పుస్తక జ్ఞానంతోపాటు మానవతా విలువలు, సేవాభావం, క్రమశిక్షణను అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల సీఈఓ బి. వెంకటేశులు గారు మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో బాల్యం ఎంతో విలువైనదని, ఈ దశలో నేర్చుకున్న మంచి అలవాట్లు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం భవిష్యత్తులో గొప్ప వ్యక్తులుగా ఎదగడానికి పునాదులవుతాయని అన్నారు. ప్రతి విద్యార్థి తనకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానిని సాధించడానికి నిరంతరం కృషి చేయాలని ప్రోత్సహించారు. పాఠశాల ప్రిన్సిపల్ బి. నాగరాజ్ గారు మాట్లాడుతూ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పిల్లలంటే ఎంతో ప్రేమను చూపేవారని, అందుకే చిన్నారులు ఆయనను ప్రేమగా 'చాచా నెహ్రూ' అని పిలిచేవారని తెలిపారు. పిల్లలపై నెహ్రూకు ఉన్న ప్రేమ, వారి భవిష్యత్తుపై ఆయనకు ఉన్న ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. విద్యార్థులు తమలోని భయాన్ని విడిచిపెట్టి ధైర్యంగా ముందుకు రావాలని, గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాల విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి విద్యతోపాటు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం పలు రకాల ఆటల పోటీలు, వినోద కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఆటల పోటీలతో పాటు వివిధ వినోదభరిత కార్యక్రమాలు చిన్నారుల్లో ఆనందాన్ని నింపాయి. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి కార్యక్రమాల్లో పాల్గొని వారిని మరింత ఉత్సాహపరిచారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందిస్తూ ప్రోత్సహించారు.ఈ వేడుకల ద్వారా విద్యార్థుల్లో స్నేహభావం, జట్టుగా పనిచేసే మనస్తత్వం, క్రీడాస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే ప్రధాన ఉద్దేశమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. చదువుతోపాటు ఆటపాటలకు సమాన ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వులు నింపిన మిల్టన్ స్కూల్ బాలల దినోత్సవ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాలల ఆనందమే పాఠశాల విజయానికి నిజమైన కొలమానం అనే సందేశంతో వేడుకలు ఉత్సాహభరితంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో సుశీల, జయసింహ, లావణ్య, విజయలక్ష్మి మొదట వారు పాల్గొన్నారు.



తొలి విడత పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధం..!

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

13 మండలాల్లో 176 గ్రామ పంచాయతీలకు

1,788 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

నవంబర్ 15 నుంచి నామినేషన్ల స్వీకరణ..

26న పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు

మొదటి విడతలో ఓటు హక్కును

వినియోగించుకోనున్న 3.71 లక్షల మంది ఓటర్లు

కడప, బ్యూరో చీఫ్ నవంబర్ 13 నంది పత్రిక జిల్లాలోని తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం శుక్రవారం గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడతకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో... వైఎస్సార్ కడప జిల్లాలో తొలి విడత ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం చేపట్టిన ఏర్పాట్లు, సన్నద్ధత వివరాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి వెల్లడించారు.తొలి విడతలో 13 మండలాల్లోని 176 గ్రామ పంచాయతీల సర్పంచి, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని, ఇందుకోసం 1,788 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మొదటి విడత ఎన్నికల్లో 3,71,999 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. నవంబర్ 15 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమై, 26వ తేదీన పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల సిబ్బంది నియామకం, శిక్షణ, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఎన్నికల సామగ్రి పంపిణీ, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వివరించారు.

13 మండలాల్లో తొలి విడత ఎన్నికలు రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం జిల్లాలోని అట్లూరు, బి.కోడూరు, బద్వేలు, గోపవరం, కలసపాడు, పోరుమామిళ్ల, శ్రీ అవధూత కాశీనాయన, సిద్ధవటం, ఒంటిమిట్ట, నందలూరు, రాజంపేట, సుండుపల్లి, వీరబల్లి మండలాల్లో తొలి విడత ఎన్నికలు జరగనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ మండలాల్లో మొత్తం 176 గ్రామ పంచాయతీలకు సర్పంచి ఎన్నికలు, 1,768 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇందుకోసం 1,788 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. మొత్తం 3,71,999 మంది ఓటర్లు ఈ విడతలో ఓటు వేయనున్నట్లు వివరించారు.

మండలాల వారీగా ఎన్నికల వివరాలు పోరుమామిళ్ల మండలంలో 17 గ్రామ పంచాయతీలు, 180 వార్డులకు 200 పోలింగ్ కేంద్రాలు; గోపవరం మండలంలో 7 గ్రామ పంచాయతీలు, 70 వార్డులకు 70 పోలింగ్ కేంద్రాలు; బద్వేలు మండలంలో 10 గ్రామ పంచాయతీలు, 98 వార్డులకు 98 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. అట్లూరు మండలంలో 12 గ్రామ పంచాయతీలు, 116 వార్డులకు 116 పోలింగ్ కేంద్రాలు; శ్రీ అవధూత కాశీనాయన మండలంలో 17 గ్రామ పంచాయతీలు, 160 వార్డులకు 160 పోలింగ్ కేంద్రాలు; బి.కోడూరు మండలంలో 10 గ్రామ పంచాయతీలు, 98 వార్డులకు 98 పోలింగ్ కేంద్రాలు; కలసపాడు మండలంలో 13 గ్రామ పంచాయతీలు, 130 వార్డులకు 130 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు.సుండుపల్లి మండలంలో 11 గ్రామ పంచాయతీలు, 126 వార్డులకు 126 పోలింగ్ కేంద్రాలు; నందలూరు మండలంలో 11 గ్రామ పంచాయతీలు, 120 వార్డులకు 120 పోలింగ్ కేంద్రాలు; వీరబల్లి మండలంలో 12 గ్రామ పంచాయతీలు, 130 వార్డులకు 130 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు.రాజంపేట మండలంలో 25 గ్రామ పంచాయతీలు, 242 వార్డులకు 242 పోలింగ్ కేంద్రాలు; సిద్ధవటం మండలంలో 18 గ్రామ పంచాయతీలు, 168 వార్డులకు 168 పోలింగ్ కేంద్రాలు; ఒంటిమిట్ట మండలంలో 13 గ్రామ పంచాయతీలు, 130 వార్డులకు 130 పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.

15 నుంచి నామినేషన్ల స్వీకరణ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నవంబర్ 15వ తేదీ ఉదయం 10.30 గంటల నుంచి 17వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. నవంబర్ 18న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. తిరస్కరించిన నామినేషన్లపై 19వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారి వద్ద అప్పీలు చేసుకోవచ్చు. నవంబర్ 20న అప్పీళ్లను పరిష్కరిస్తారు. 21వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారని కలెక్టర్ తెలిపారు.

26న పోలింగ్.. అదే రోజు ఫలితాలు నవంబర్ 26వ తేదీ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహిస్తారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు. అదే రోజు ఉప సర్పంచి ఎన్నిక కూడా నిర్వహిస్తారు. అవసరమైతే నవంబర్ 27వ తేదీన ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తిరిగి పోలింగ్ నిర్వహించి, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతారని వివరించారు.

బ్యాలెట్ పెట్టెలు, ఎన్నికల సామగ్రి సిద్ధం తొలి విడతలోని 176 గ్రామ పంచాయతీలకు 1,788 బ్యాలెట్ పెట్టెలు అవసరమని గుర్తించినట్లు తెలిపారు. వీటిలో 605 పెట్టెలు ఇప్పటికే మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాల్లో అందుబాటులో ఉన్నాయని, మిగిలిన అవసరానికి అనుగుణంగా 87 పెద్దవి, 804 మధ్యస్థ పరిమాణం కలిగినవి, 292 చిన్న పరిమాణం కలిగిన బ్యాలెట్ పెట్టెలను సమకూర్చుకునేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.ఎన్నికల సామగ్రి పంపిణీ, పోలింగ్ అనంతరం స్వీకరణ, బ్యాలెట్ పెట్టెల భద్రత కోసం జిల్లా వ్యాప్తంగా 39 పంపిణీ కేంద్రాలు, 39 స్వీకరణ కేంద్రాలు, 39 భద్రపరిచే గదులను గుర్తించినట్లు తెలిపారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన సామగ్రిని సకాలంలో అందించడంతో పాటు పోలింగ్ అనంతరం వాటిని భద్రంగా స్వీకరించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

14,702 మంది సిబ్బందికి విధులు జిల్లాలోని మొత్తం 6,136 పోలింగ్ కేంద్రాలకు 6,136 మంది ప్రిసైడింగ్ అధికారులు, 8,566 మంది ఇతర పోలింగ్ అధికారులు కలిపి 14,702 మంది సిబ్బంది అవసరమని గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల సంఖ్యను బట్టి సిబ్బందిని కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి పోలింగ్ నిర్వహణ, విధులు, బాధ్యతలపై శిక్షణ ఇచ్చేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక శిక్షణ విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని 39 మండలాల్లో శిక్షణ కేంద్రాలను గుర్తించి సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు.లిపంచాయతీ ఎన్నికల పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలులి

ఎన్నికల నిర్వహణను పర్యవేక్షించేందుకు జిల్లావ్యాప్తంగా 129 జోన్లను గుర్తించి 138 మంది జోనల్ అధికారులను నియమించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే పోలింగ్ సిబ్బంది, ఎన్నికల సామగ్రి రవాణా, పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ కోసం 256 రూట్లను గుర్తించి 272 మంది రూట్ అధికారులను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. జిల్లాలో 185 క్లస్టర్లను గుర్తించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన అధికారులను నియమిస్తున్నట్లు తెలిపారు.

సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘాజిల్లాలోని పోలింగ్ కేంద్రాలను సాధారణ, సున్నితమైన (సెన్సిటివ్), అత్యంత సున్నితమైన కేంద్రాలుగా గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా 2,480 సాధారణ, 1,911 సున్నితమైన, 1,745 అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు వివరించారు. ఎన్నికల నియమావళి అమలును పర్యవేక్షించేందుకు 39 ఫ్లైయింగ్ నిఘా బృందాలు, 39 సిట్టింగ్ నిఘా బృందాలను గుర్తించినట్లు తెలిపారు.

ఓటర్లకు అవసరమైన సౌకర్యాలుసేవా ఓటర్లు, ముందస్తు నిర్బంధంలో ఉన్న ఓటర్లు, ఓటర్ల జాబితాలో ఉన్నప్పటికీ అందుబాటులో లేని ఓటర్లకు సంబంధించిన ఏర్పాట్లతో పాటు ఓటరు గుర్తింపు చీటీల పంపిణీకి చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి మండల కేంద్రంలో ప్రత్యేక సౌకర్య కేంద్రం ద్వారా సంబంధిత సేవలు అందించనున్నట్లు వివరించారు.

ఎన్నికల నియమాలు తప్పనిసరిగా పాటించాలి ఎన్నికల నిర్వహణలో రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు, మార్గదర్శకాలను అధికారులు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. న్యాయస్థానాల ఉత్తర్వులు అమల్లో ఉన్న గ్రామ పంచాయతీలు లేదా పదవులకు సంబంధించి ఎన్నికల నోటీసులు జారీ చేయరాదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సూచించినట్లు తెలిపారు.



గ్రామ పంచాయతీల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవమైతే భారీ ప్రోత్సాహకాలు

జనాభా ప్రాతిపదికన రూ.15 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు నగదు ప్రోత్సాహకం

గ్రామాల్లో సామరస్యం, ఐక్యత, సమష్టి భాగస్వామ్యంతో కూడిన పాలనకు ప్రోత్సాహం

ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీలకే ప్రభుత్వ ప్రోత్సాహకం వర్తింపు

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల బ్యూరో, నవంబరు 13(నంది పత్రిక):- గ్రామాల్లో సామరస్యం, ఐక్యత, పరస్పర సహకార భావనను పెంపొందించి, ఎన్నికల సమయంలో తలెత్తే వర్గ విభేదాలు, వివాదాలను తగ్గించడంతో పాటు ఏకాభిప్రాయంతో కూడిన స్థానిక స్వపరిపాలనను బలోపేతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు అందించే ఏకగ్రీవ ఎన్నికల ప్రోత్సాహక నగదును గణనీయంగా పెంచిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026 సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవితో పాటు గ్రామ పంచాయతీలోని అన్ని వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు జనాభా ప్రాతిపదికన పెంచిన ప్రోత్సాహక మొత్తాలను అందించాలని ప్రభుత్వం జి.ఓ.ఆర్.టి. నెం.1111 ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ పేర్కొన్నారు.

పెంచిన ప్రోత్సాహక నగదు వివరాలు:

1)5,000 వరకు జనాభా ఉన్న గ్రామ పంచాయతీలకు రూ.15 లక్షలు.2)5,001 నుంచి 10,000 వరకు జనాభా ఉన్న గ్రామ పంచాయతీలకు రూ.25 లక్షలు.

3)10,000కు పైగా జనాభా ఉన్న గ్రామ పంచాయతీలకు రూ.50 లక్షలు.గతంలో 2,000 కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలకు రూ.5 లక్షలు, 2,001 నుంచి 5,000 వరకు జనాభా ఉన్న పంచాయతీలకు రూ.10 లక్షలు, 5,001 నుంచి 10,000 వరకు జనాభా ఉన్న పంచాయతీలకు రూ.15 లక్షలు, 10,000కు పైగా జనాభా కలిగిన పంచాయతీలకు రూ.20 లక్షల చొప్పున ప్రోత్సాహకం అందించేవారని కలెక్టర్ వివరించారు. ప్రస్తుతం ప్రభుత్వం ఈ మొత్తాలను పెంచుతూ నూతన ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.

ప్రోత్సాహకానికి వర్తించే నిబంధనలు: సర్పంచ్ పదవితో పాటు గ్రామ పంచాయతీలోని అన్ని వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు సంబంధిత చట్టాలు, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించిన గ్రామ పంచాయతీలకు మాత్రమే ఈ ప్రోత్సాహకం వర్తిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. నగదు విడుదలకు ముందు సంబంధిత అధికారులు ఆయా గ్రామ పంచాయతీల అర్హతను పరిశీలించి ధ్రువీకరించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వం మంజూరు చేసే ప్రోత్సాహక మొత్తాన్ని సంబంధిత గ్రామ పంచాయతీల పరిధిలో ఆమోదించిన అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకే వినియోగించాల్సి ఉంటుందని, ఇందుకు సంబంధించి నిర్దేశించిన ఆర్థిక, లెక్కల నిర్వహణ, ఆడిట్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పదవీకాలంలో ఈ మొత్తాన్ని దశలవారీగా విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. అదే సమయంలో, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఎన్నికల్లో పోటీ చేసే చట్టబద్ధమైన హక్కు ఉంటుందని, ఓటర్లు తమ ఓటు



హక్కును స్వేచ్ఛగా, స్వతంత్రంగా వినియోగించుకునే హక్కుకు ఈ పథకం ఎలాంటి భంగం కలిగించదని స్పష్టం చేశారు.

గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలి

ఏకగ్రీవ ఎన్నికల ద్వారా లభించే ప్రోత్సాహకాలపై గ్రామ పంచాయతీలు, గ్రామ ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీల వివరాలను జనాభా వర్గాల వారీగా సేకరించి, అవసరమైన ఆర్థిక నిధుల అంచనాలను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్‌కు సమర్పించనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ ప్రోత్సాహక పథకం 2026 సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలకు మాత్రమే వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.

గ్రామ పంచాయతీ 2వ సాధారణ ఎన్నికలు - 2026 మొదటి విడత ఎన్నికల షెడ్యూల్ విడుదల..

15.11.2026 నుంచి 17.11.2026 వరకు నామినేషన్ల స్వీకరణ..

26.11.2026న పోలింగ్, ఓట్ల లెక్కింపు..

జిల్లాలో మొదటి విడతలో 8 మండలాల్లో ఎన్నికలు..

జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.ఏ.సిరి



నంది పత్రిక కర్నూలు బ్యూరో : - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామ పంచాయతీ 2వ సాధారణ ఎన్నికలు - 2026 మొదటి విడత ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేసిందని, కర్నూలు జిల్లాలో మొదటి విడతలో 8 మండలాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.ఏ.సిరి తెలిపారు.

మొదటి విడత ఎన్నికల షెడ్యూల్ వివరాలు : - 1. (ఎ) ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ (ఎన్నికల నిర్వహణ) నియమావళి, 2006లోని 6వ నియమం క్రింద రిటర్నింగు అధికారి ఫారము-1 లో ఎన్నికల నోటీసు జారీ చేయవలసిన తేది : 15.11.2026 (ఈ తేది నుండి ఉదయము 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు).- (బి) సదరు నియమావళిలోని 5వ నియమం క్రింద రిటర్నింగు అధికారి వార్డు వారీగా గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితాను ప్రదర్శించుట : 15.11.2026.- 2. నామినేషన్ల స్వీకరణకు ఆఖరు తేది : 17.11.2026 (సాయంత్రం 5.00 గంటల వరకు).

- 3. నామినేషన్ల పరిశీలన : 18.11.2026 (ఉదయం 8.00 గంటల నుండి).

- 4. తిరస్కరించబడిన నామినేషన్లపై అప్పీలేట్ అధికారి (సంబంధిత రెవెన్యూ డివిజినల్ అధికారి) వద్ద అప్పీలు చేసుకొను తేదీ : 19.11.2026 (సాయంత్రం 5.00 గంటల వరకు). - 5. అప్పీలేట్ అధికారి ద్వారా అప్పీళ్ళ పరిష్కారం : 20.11.2026.

- 6. అభ్యర్థిత్వముల ఉపసంహరణకు ఆఖరు తేది : 21.11.2026 (మధ్యాహ్నం 3.00 గంటల వరకు). - 7. పోటీ చేయు అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ : 21.11.2026 (మధ్యాహ్నం 3.00 గంటల తరువాత).- 8. పోలింగు తేదీ : 26.11.2026 (ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు).

- 9. ఓట్ల లెక్కింపు తేది : 26.11.2026 (మధ్యాహ్నం 2.00 గంటల నుండి).

- 10. ఫలితాల ప్రకటన : ఓట్ల లెక్కింపు పూర్తయిన వెంటనే.

కర్నూలు జిల్లాలో మొదటి విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే మండలాల వివరాలు : కర్నూలు జిల్లాలో మొదటి విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మొత్తం 8 మండలాల్లో జరగనున్నాయని, ఆదోని రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆదోని-1, ఆదోని-2, హోళగుంద మండలాలు, పత్తికొండ రెవెన్యూ డివిజన్ లోని ఆలూరు, ఆస్పరి, చిప్పగిరి, దేవనకొండ, హాలహర్వి మండలాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయని కలెక్టర్ తెలిపారు.

డిప్యూటీ మేయర్, వైస్ చైర్మన్ల ఎన్నికల నిర్వహణలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

ఎన్నికల ప్రక్రియ, ఓత్ టేకింగ్, కోరం, నామినేషన్ ఫారాలు, పార్టీ విప్ జారీపై కలెక్టర్ అధికారులకు మార్గదర్శకాలు

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.ఏ.సిరి



నంది పత్రిక కర్నూలు బ్యూరో : కర్నూలు నగర మున్సిపల్ కార్పొరేషన్ లో డిప్యూటీ మేయర్, ఆదోని, ఎమ్మిగనూరు మున్సిపాల్టీలు, గూడూరు నగర పంచాయతీ లలో వైస్ చైర్మన్ల ఎన్నికల నిర్వహణలో ఎన్నికల కమిషన్ నిబంధనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.ఈ నెల 23వ తేదీన మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో డిప్యూటీ మేయర్, వైస్ చైర్మన్ పరోక్ష ఎన్నికల నిర్వహణ సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ లో కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 23 వ తేదీన జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో జరగనున్న డిప్యూటీ మేయర్, వైస్ చైర్మన్ పదవుల ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలన్నారు. డిప్యూటీ మేయర్, వైస్ చైర్మన్ పదవుల ఎన్నికల నిర్వహణ కు సంబంధించి ఎన్నికల సంఘం జారీ చేసిన వివరణాత్మక సర్కులర్ మార్గదర్శకాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రత్యేక సమావేశానికి మూడు రోజుల ముందుగా నోటీసులు జారీ చేయాలని, సమావేశం ప్రారంభంలో తొలుత మేయర్/చైర్మన్‌తో ప్రమాణ స్వీకారం చేయించి, అనంతరం మిగిలిన ఎన్నికైన సభ్యులందరితో ప్రమాణ స్వీకారం చేయించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం పూర్తయిన తరువాత డిప్యూటీ మేయర్/వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియను నిర్వహించాలన్నారు.ప్రత్యేక సమావేశానికి కోరం ఉండాలని, ఎక్స్-అఫీషియో సభ్యుల ఓటు హక్కు వినియోగంపై సంబంధిత నిబంధనలను అధికారులు స్పష్టంగా తెలుసుకోవాలన్నారు.

జాతీయ పార్టీలు, గుర్తింపు పొందిన పార్టీలు, రిజిస్టర్డ్ పార్టీలకు ప్రత్యేక కంపార్ట్‌మెంట్లుగా సీటింగ్ ఏర్పాటు చేసి, ఆయా పార్టీల పేర్లతో స్టిక్కరింగ్ చేయడం ద్వారా సభ్యులను సులభంగా గుర్తించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎన్నికల ప్రక్రియ నిర్వహణ, ఓత్ టేకింగ్, కోరం, నామినేషన్ ఫారాలు, పార్టీ విప్ జారీ తదితర అంశాల గురించి కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు వివరించారు.వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ ఓబులేసు, ఆదోని ఆర్డీఓ అరుణ దేవి, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, ఆదోని మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్, గూడూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

కడమలకాల్వ లో అగ్నిప్రమాదం

ఐదు లక్షల ఆస్తి నష్టం



బండి ఆత్మకూరు నంది పత్రిక నవంబర్ 13: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమల కాల్వ గ్రామంలో శుక్రవారం జరిగిన ఓ అగ్నిప్రమాదంలో ఓ పేదవాడి గుడిసె కాలి పోవడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. విద్యుత్ సర్క్యూట్ కారణంగా జరిగిన ఈ అగ్ని ప్రమాదంలో గ్రామానికి చెందిన మద్దిగారి మహేంద్ర కుమార్ అనే వ్యక్తికి సంబంధించిన గుడిసె కాలిపోయింది. గుడిసెలో దాచుకున్న బంగారం నగదు తో పాటు ఇంట్లో ఉన్న వస్తువులన్నీ మంటల్లో మాడిపోయాయి. రెప్పపాటు కాలంలోనే మంటలు వ్యాపించి గుడిసె పూర్తిగా బూడిద అయిపోయింది. ఇంట్లో దాచుకున్న 60 వేల నగదు తో పాటు తులం బంగారం పంట సామాగ్రి దుస్తులు అన్ని పూర్తిగా కాలిపోయాయి. ఈ ప్రమాదం కారణంగా మహేంద్ర కుమార్ కుటుంబానికి 5 లక్షల రూపాయల మేరకు ఆస్తి నష్టం జరిగి ఉంటుందని స్థానికులు తెలిపారు. ఈ సంఘటన తో సమాచారం అందుకున్న నంద్యాల అగ్నిమాపకదళ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు. ఇంట్లో సామానంత పూర్తిగా కాలిపోవడంతో మహేంద్ర కుమార్ కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపించడం స్థానికులను కలచివేసింది. బాధితుని కుటుంబాన్ని వెంటనే ఆదుకొని ప్రభుత్వ అధికారులు, నష్టపరిహారం అందించి ఆ కుటుంబానికి అండగా నిలవాలని ఆ పేద కుటుంబం విజ్ఞప్తి చేస్తూ ఉంది.

సంజీవని ద్వారా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను ఒకే డిజిటల్ వేదికపైకి తీసుకురావాలి

ప్రజలకు 12 రకాల సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సేవలు మరింత చేరువ కావాలి

శిక్షణలు, రికార్డులకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

సంజీవని ఆరోగ్య సేవల సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 155337

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల బ్యూరో, నవంబరు 13(నంది పత్రిక):- ప్రభుత్వ వైద్య సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరువ చేసేందుకు సంజీవని కార్యక్రమం ద్వారా జిల్లాలోని అన్ని స్థాయిల ప్రభుత్వ ఆసుపత్రులను ఒకే డిజిటల్ వేదికపైకి అనుసంధానించి, ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో సంజీవని ఆరోగ్య సేవల సమగ్ర అమలు, పురోగతి, క్షేత్రస్థాయి కార్యాచరణపై వైద్యాధికారులతో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంజీవని కార్యక్రమం అమలులో ప్రతి వైద్యాధికారి పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని, జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

శిక్షణతో పాటు క్షేత్రస్థాయిలో సేవలకు ప్రాధాన్యత:-

సంజీవని కార్యక్రమం కింద నిర్వహించే శిక్షణా కార్యక్రమాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయడంతో పాటు, అవి ఆచరణాత్మకంగా ఉండేలా చూడాలన్నారు. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను వైద్య సిబ్బంది పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. కేవలం శిక్షణలు నిర్వహించడం, ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయడం, రికార్డులు నిర్వహించడంతోనే కార్యక్రమం పూర్తయినట్లు భావించరాదన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు వాస్తవంగా మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయా లేదా అనే అంశాన్ని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు ఒకే డిజిటల్ వేదికపైకి:-

సంజీవని కార్యక్రమం ద్వారా జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లను ఒకే డిజిటల్ వేదికపైకి తీసుకురానున్నారు. దీనివల్ల రోగుల వివరాల నమోదు, వైద్య పరీక్షలు, వైద్యుల సంప్రదింపులు, చికిత్స, మందుల పంపిణీ, తదుపరి వైద్య పర్యవేక్షణ, అవసరమైన సందర్భాల్లో ఉన్నత స్థాయి ఆసుపత్రులకు రిఫరల్ సేవలు సమన్వయంతో కొనసాగుతాయని తెలిపారు. తద్వారా రోగులకు వివిధ స్థాయిల్లో నిరంతరాయంగా వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు.

ఐదు ప్రధాన సూత్రాలు - 12 రకాల సమగ్ర ఆరోగ్య సేవలు:- అనుసంధానం, నిరంతర వైద్య సేవలు, వ్యాధుల ముందస్తు గుర్తింపు, రోగి కేంద్రిత వైద్యం, ప్రజలకు చేరువలో ఆరోగ్య సేవలు అనే ఐదు ప్రధాన సూత్రాల ఆధారంగా సంజీవని కార్యక్రమం అమలవుతుందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా గర్భిణులు, నవజాత శిశువులు, బాలల సంరక్షణతో పాటు అసంక్రమిత వ్యాధులు, సంక్రమిత వ్యాధుల నియంత్రణ, కంటి వైద్యం, దంత వైద్యం, వృద్ధుల ఆరోగ్య సంరక్షణ, మానసిక ఆరోగ్య సేవలు, అత్యవసర వైద్య సేవలు తదితర మొత్తం 12 రకాల సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సేవలను ప్రజలకు అందించనున్నట్లు తెలిపారు. వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి, అవసరమైన చికిత్స అందించడంతో పాటు మెరుగైన వైద్య సేవల కోసం తగిన రిఫరల్ వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు.

జిల్లాలో విస్తృత స్థాయిలో వైద్య సిబ్బంది భాగస్వామ్యం:-

నంద్యాల జిల్లావ్యాప్తంగా 75 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 19 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 11 సామాజిక ఆరోగ్య కేంద్రాలు, 2 ఏరియా ఆసుపత్రులు, ఒక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో సంజీవని సేవలను అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం అమలులో 131 మంది వైద్యులు, 172 మంది స్టాఫ్ నర్సులు, 344 మంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, 533 మంది ఏఎన్ఎంలు, 1,579 మంది ఆశా కార్యకర్తలు, 75 మంది మిడ్‌వైఫ్స్ భాగస్వాములు కానున్నారు. వీరందరి సమన్వయంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా కార్యాచరణ రూపొందించినట్లు వివరించారు.

పర్యవేక్షణకు జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు:-

సంజీవని కార్యక్రమం అమలు, పురోగతి పర్యవేక్షణ, సమస్యలపరిష్కారం కోసం ప్రత్యేకంగా జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేసి సంబంధిత అధికారులకు బాధ్యతలు కేటాయించినట్లు తెలిపారు. కమిటీ క్రమం తప్పకుండా కార్యక్రమ అమలును సమీక్షిస్తూ, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. సంజీవని ఆరోగ్య సేవలకు సంబంధించిన మరిన్ని వివరాలు, సమాచారం కోసం ప్రజలు ప్రత్యేక టోల్ ఫ్రీ నంబర్ 155337కు సంప్రదించవచ్చని అధికారులు సూచించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ ఇన్‌ఛార్జి డాక్టర్ శారదాబాయి, డీసీహెచ్ఎస్ డాక్టర్ లలిత, డీఈఓ జనార్దన్ రెడ్డి, జీజీహెచ్ సూపరింటెండెంట్, ఏపీఎంఎస్ఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టాటా ఎండీ (టాటా ఎండీ) ప్రతినిధులు, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.



బండి ఆత్మకూరులో గ్రంథాలయ వారోత్సవాలు

బండి ఆత్మకూరు నంది పత్రిక నవంబర్ 13: బండి ఆత్మకూరు లోని గ్రంథాలయంలో ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు 59 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి ఎం రవిరాజు శుక్రవారం సాయంత్రం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 14వ తేదీన జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు బాలల దినోత్సవం 15వ తేదీన పుస్తక ప్రదర్శన 16వ తేదీన గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించుకొనుట, 17 ,18 తేదీలలో వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖన మరియు వక్తృత్వ పోటీలను నిర్వహించ బడడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. 19వ తేదీన జాతీయ మహిళా దినోత్సవం మరియు 20వ తేదీన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయబడును జరుగుతుందని తెలిపారు. ప్రజలు చదువుకోవడానికి పుస్తకాలు పత్రికలు ఇతర సమాచార వనరులను భద్రపరిచే ప్రదేశంగా ఏర్పాటు అయిన విధానాన్ని ఇంగ్లీషులో లైబ్రరీ అని తెలుగులో పుస్తకం అని అంటారని పేర్కొన్నారు. కొత్త విషయాలు నేర్చుకోవడానికి విజ్ఞానాన్ని పెంచుకోవడానికి గ్రంథాలయాలు ఎంతో సహాయపడతాయని అన్నారు గ్రంథాలయాల ప్రాముఖ్యతను తెలియజేయడం కోసం ముఖ్యంగా విద్యార్థులలో పుస్తక పఠన అలవాట్లను పెంపొందించడం దీని ఉద్దేశం అని అన్నారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాఠకులు అందరూ పాల్గొని వారోత్సవాలను విజయవంతం చేయాలని గ్రంథాలయ అధికారి రవిరాజు విజ్ఞప్తి చేశారు.



నెట్ జీరో క్లీన్ అప్ డ్రైవ్స్‌లో రుద్రవరంఏపీ మోడల్ స్కూల్ రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రతిభా పురస్కారానికి ఎంపిక!



రుద్రవరం ప్రతినిధి నవంబర్ 13 (నంది పత్రిక): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న నెట్ జీరో క్లీన్ అప్ డ్రైవ్ లో డ్రైవ్ లో నెట్ జీరో హెల్తీ క్యాంపస్ కార్యక్రమంలో నంద్యాల జిల్లా రుద్రవరం ఏపీ మోడల్ స్కూల్ & జూనియర్ కళాశాల రాష్ట్రస్థాయిలో ఉత్తమ పనితీరు కనబరిచిన విద్యాసంస్థల్లో ఒకటిగా ఎంపికైంది.ా= ప్రభుత్వం మరియు హార్ట్ ఫుల్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా స్థాయి నామినేషన్ల ఆధారంగా ఉత్తమ పనితీరు కనబరిచిన మూడు సంస్థలను ఎంపిక చేయగా, వాటిలో నంద్యాల జిల్లాకు చెందిన స్థానం సంపాదించడం ఎంతో గర్వకారణం.పాఠశాలలో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకం, వ్యర్థాల నిర్వహణ, పచ్చదనం, నీటి సంరక్షణ మరియు ఆరోగ్యకరమైన విద్యా వాతావరణం కల్పించేందుకు చేపట్టిన కార్యక్రమాలు ఈ గుర్తింపునకు దోహదపడ్డాయి. పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఈ విజయం ఒక్కరి కృషి వల్ల సాధ్యమైనది కాదని, ప్రతి ఒక్కరి సహకారం, సమిష్టి కృషి మరియు ప్రోత్సాహం వల్ల సాధ్యమైందని తెలిపారు.ఈ విజయానికి విశేషంగా కృషి చేసిన మా ఉపాధ్యాయ బృందం, బోధనేతర సిబ్బంది, అలాగే నిరంతరం మార్గదర్శనం చేసిన రాష్ట్ర కార్యాలయ అధికారులు, జిల్లా మరియు మండల స్థాయి అధికారులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న, నెట్ జీరో అధికారులు కి,గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, అభిమానులు, మీడియా మిత్రులు మరియు శ్రేయోభిలాషులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ రాష్ట్రస్థాయి గుర్తింపు పాఠశాల కుటుంబానికి మరింత బాధ్యతను, స్ఫూర్తిని అందించిందని, భవిష్యత్తులో మరిన్ని పర్యావరణహిత కార్యక్రమాలను చేపట్టి పాఠశాలను ఆదర్శవంతమైన నెట్ జీరో హెల్తీ క్యాంపస్‌గా తీర్చిదిద్దుతామని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.మన పాఠశాల మన బాధ్యత! పరిశుభ్రమైన ప్రాంగణం పచ్చని పర్యావరణం ఆరోగ్యకరమైన భవిష్యత్తు!

గురురాజు ఇంటర్నేషనల్ పాఠశాలలో ఘనంగా అథ్లెటిక్స్ పోటీలు

పోటీలను ప్రారంభించిన పాఠశాల డైరెక్టర్లు మౌలాలి రెడ్డి, షేక్షావలి రెడ్డి



నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 13 (నంది పత్రిక) నంద్యాల జిల్లా బాబా నగర్ సమీపంలోని గురురాజా ఇంటర్నేషనల్ పాఠశాలలో ఘనంగా అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. పోటీలు ప్రారంభం సందర్భంగా అతిథులు మౌలాలి రెడ్డి, షేక్షావలి రెడ్డి క్రీడాకారులకు క్రీడ ఫ్లాగ్ అందించి ప్రారంభించారు. అథ్లెటిక్స్ పోటీల సందర్భంగా క్రీడాకారుల ప్రదర్శన ఆకట్టుకుంది. అథ్లెటిక్స్ పోటీల సందర్భంగా క్రీడాకారులకు రన్నింగ్ రేసు, జావిల్లింగ్ త్రో, షాట్ పుట్, డిస్కస్ త్రో, 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్ల ప్రత్యేక ట్రాక్ను ఏర్పాటు చేసి క్రీడాకారులకు పోటీల నిర్వహించారు. పోటీల్లో విద్యార్థులుగా నిలిచేందుకు క్రీడాకారులు ఆసక్తిగా పోటీపడ్డారు. విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి పెంచి వారిని రాష్ట్ర జాతీయస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనేలా చేయడమే గురురాజా ఇంటర్నేషనల్ పాఠశాల లక్ష్యమని డైరెక్టర్ షేక్షావలి రెడ్డి వెల్లడించారు. అథ్లెటిక్స్ పోటీల సందర్భంగా ప్రత్యేకంగా ట్రాక్ను ఏర్పాటు చేశారు.



తిమ్మాపురంలో భక్తిశ్రద్ధలతో భజన సంకీర్తనలు

మహానంది, నవంబర్ 13 (నంది పత్రిక):– కార్తీకమాసం శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని శివ రామాలయంలో భజన సంకీర్తనలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో స్థానిక శివ భక్తులు,గ్రామ ప్రజలు పాల్గొని భక్తి గీతాలు, సంకీర్తనలు ఆలపించారు.భక్తుల శివ నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.



సమగ్ర శిక్షా కార్యాలయ భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి

పాత హాల్, గదులను సద్వినియోగంలోకి తీసుకువచ్చేలా ఆధునికీకరణ పనులు చేపట్టాలి

భవన పునరుద్ధరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



నంద్యాల బ్యూరో, నవంబరు 13(నంది పత్రిక):– నంద్యాల పట్టణంలోని టౌన్ హాల్ సమీపంలో ఉన్న డిప్యూటీ ఈఓ కార్యాలయం, సమగ్ర శిక్షా సమావేశ మందిరం ఉన్న భవనాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుక్రవారం పరిశీలించారు. భవనాన్ని పూర్తిస్థాయిలో ఆధునీకరించి, సమగ్ర శిక్షా కార్యాలయాన్ని మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిప్యూటీ డిఈఓ కార్యాలయ గదిని, అక్కడ ఏర్పాటు చేసిన కప్ బోర్డులను పరిశీలించి వాటి నిర్వహణ, ఆకర్షణీయమైన ఏర్పాట్లను అభినందించారు. అదేవిధంగా ప్రస్తుతం వినియోగంలో లేని పాత సమావేశ మందిరంతో పాటు మరో రెండు గదులను కూడా పునరుద్ధరించి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. భవనంపై ఉన్న పాత రూఫ్‌ను తొలగించి నూతన రేకులు ఏర్పాటు చేయడంతో పాటు, పైకప్పుకు ఫాల్స్ సీలింగ్ ఏర్పాటు చేసేలా చేపడుతున్న పనులను కలెక్టర్ పరిశీలించారు. పునరుద్ధరణ పనులు నాణ్యతా ప్రమాణాలతో, ప్రణాళికాబద్ధంగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలు, సిబ్బందికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ భవనాన్ని ఆహ్లాదకరమైన వాతావరణంలో తీర్చిదిద్దాలని కలెక్టర్ పేర్కొన్నారు. సర్వ శిక్ష అభియాన్ ఏపీసీ సుధాకర్ రెడ్డి, డిప్యూటీ డీఈఓ, సంబంధిత సిబ్బంది కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో దోమతెరల పంపిణీ



బద్వేల్ నవంబర్ 13 (నంది పత్రిక): డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ రమాదేవి చేత విద్యార్థులకు దోమతెరలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ అధికారి బ్రహ్మాజీ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్యం ఉండాలని కోట్ల రూపాయల ఖర్చుతో దోమతెరలను పంపిణీ చేయడం జరిగింది. బద్వేల్ పట్టణం లో డా.అంబేద్కర్ గురుకుల పాటశాలలో శుక్రవారం డ్రైడే ప్రైడే విద్యార్థులకు ధోమతేరలు పంపిని చెయ్యడం జరిగింది. దోమ పుట్టకూడదు కుట్టకూడదనే నినాదంతో వైద్యశాఖ పనిచేస్తోందని. ప్రతి విద్యార్థి తప్పక దోమతెరలను వాడాలని గాంధీనగర్ సూపర్‌వైజర్ శివరామరెడ్డి అన్నారు. పరిసరాలను శుభ్రంగా పెట్టుకోమని ఆరోగ్యం కోసం పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తినాలని దీనివల్ల వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యం గా ఉండాలి . అనంతరం బ్రహ్మాజీ వంటగది బాత్రూంలను పరిశీలించారు, వారికి నాణ్యమైన భోజనాలు అందించాలని వంట సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డన్ శారద హెల్త్ అసిస్టెంట్లు జనార్ధన్ రావు, వెంకట సుబ్బయ్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

14 నుండి గ్రంథాలయ వారోత్సవాలు



శిరివెళ్ల: –(నంది పత్రిక)ఈనెల 14 తేదీ నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి సుజాత తెలియజేశారు. శుక్రవారం మాట్లాడుతూ 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శిరివెళ్ల గ్రంథాలయంలో వారం రోజులపాటు నిర్వహించడం జరుగుతుందన్నారు 14న బాలల దినోత్సవం, 15 న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమకారుల స్మరించుకొనుట, 17న విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖన కీడా పోటీలు, 19న మహిళా దినోత్సవం 20వ తేదీన ముగింపు క్రీడా పోటీలు జరుపు సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఇలాంటి అవకాశాలను ప్రతి ఒక్కరూ వినియోగం చేసుకోవాలన్నారు.

గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన సీఐ సుబ్రహ్మణ్యం

కలసపాడు, నవంబర్ 13: (నంది పత్రిక): గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ చర్యలు చేపట్టింది. కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కలసపాడు సీఐ సుబ్రహ్మణ్యం, ఎస్ఐ హనుమంతుతో కలిసి కలసపాడు మండలంలోని శంఖవరం, కలసపాడు, రాజుపాలెం క్లస్టర్ హెడ్‌క్వార్టర్లను పరిశీలించారు.ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, పోలీస్ బందోబస్తుపై సమీక్షించారు. నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ప్రజలు, అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు పోలీస్ శాఖకు సహకరించాలని సీఐ సుబ్రహ్మణ్యం కోరారు.



నిర్దేశిత గడువులోగా 100 శాతం సోలార్ రూఫ్‌టాప్ బిగింపు పూర్తి చేయాలి

జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్



నంద్యాల బ్యూరో, నవంబరు, 13(నంది పత్రిక):– ప్రధానమంత్రి సూర్య ఘర్ – ముఫ్త్ బిజిలీ యోజన' పథకానికి సంబంధించి సోలార్ రూఫ్ టాప్ త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో 'ప్రధానమంత్రి సూర్య ఘర్ – ముఫ్త్ బిజిలీ యోజన' పథకం పై విద్యుత్ శాఖ అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో విద్యుత్ శాఖ అధికారులు మరియు కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు ఉచిత మరియు స్వచ్ఛమైన సౌర విద్యుత్ అందించే ఈ పథకాన్ని జిల్లాలో వంద శాతం విజయవంతం చేసేందుకు అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు ఉద్దేశించిన 'యుటిలిటీ లెడ్ అగ్రిగేషన్' మోడల్ మరియు ఇతర వినియోగదారులకు ఉద్దేశించిన 'క్యాపెక్స్' మోడల్ కింద జరుగుతున్న సోలార్ రూఫ్‌టాప్ ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను మరింత వేగవంతం చేయాలని, రోజువారీ సోలార్ ప్యానెళ్ల బిగింపుల సంఖ్యను గణనీయంగా పెంచాలని కాంట్రాక్టర్లు మరియు క్షేత్రస్థాయి అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు రిజిస్టర్ అయిన మరియు పెండింగ్‌లో ఉన్న అన్ని పి.ఎం.సూర్య ఘర్ దరఖాస్తులకు నిర్దేశిత గడువులోగా (డిసెంబర్, 2026 నెలాఖరు నాటికి) వంద శాతం సోలార్ ప్లాంట్ల బిగింపు పూర్తి చేయాలన్నారు. పి.ఎం. సూర్య ఘర్ లో పురోగతి సాధించడానికి గాను మండల స్థాయి డిఇఇలు, డివిజన్ స్థాయి ఇఇలు కాంట్రాక్టర్లతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, ఎక్కడా సాంకేతిక సమస్యలు లేదా మెటీరియల్ కొరత తలెత్తకుండా చూసి లక్ష్యాన్ని సాధించాలని సూచించారు.



రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 13 . (నంది పత్రిక):నంద్యాల మండల పరిధిలోని అయ్యలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా కోశాధికారి డాక్టర్ అరుణ కుమారి ముఖ్యఅతిథిగా హాజరై బాలల దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో పిల్లలకు ఏర్పాటు చేసిన వ్యాసరచన డ్రాయింగ్ పోటీలలో ప్రతిభ పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.అలాగే ప్రథమ చికిత్స సిపిఆర్ పై డాక్టర్ అరుణకుమారి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అలివేలమ్మ రెడ్ క్రాస్ స్కూల్ కోఆర్డినేటర్ హుస్సేన్ రెడ్డి రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ అబ్దుల్లా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.డాక్టర్ అరుణ కుమారి మాట్లాడుతూ విద్యార్థులలో సామాజిక స్పృహ పెంపొందించేలా ప్రతి పాఠశాలలోనూ జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుందని ప్రతి పాఠశాలలో కూడా జూనియర్ రెడ్ క్రాస్ బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలివేలమ్మ మాట్లాడుతూ మా స్కూల్ విద్యార్థులను శ్రీకాకుళంలో జూనియర్ రెడ్ క్రాస్ శిక్షణ కార్యక్రమాలకు ఎంపిక చేసి పంపినందుకు నంద్యాల రెడ్ క్రాస్ వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని జిల్లాలో అన్ని పాఠశాలలో జూనియర్ రెడ్ క్రాస్ అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు.



సిరివెళ్లలో నామినేషన్ కేంద్రాల పరిశీలన.

సిరివెళ్ల.(నంది పత్రిక) సిరివెళ్ల మండలంలో రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా శుక్రవారం సర్పంచ్ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను అధికారులు పరిశీలించారు. మండలంలోని బోయలకుంట్ల, గోవింద పల్లె, ఎర్రగుంట్ల, కోటపాడు లోని నామినేషన్ కేంద్రాలను సిరివెళ్ల మండల ఎస్సై మధుసూదన్, ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప, డిప్యూటీ ఎండిఓ అశ్విని కుమార్ తదితర అధికారులు సందర్శించి ఎన్నికల ఏర్పాటు పై సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.



జడ్పీ పీఠం రేసులో మిద్దె గీతకుమారి!

- యాదవ సామాజిక తరగతికి అవకాశం వచ్చేనా?

- చైర్మన్ పదవిపై పలువురు ఆశావహుల గురి

- సామాజిక సమీకరణాలపై టీడీపీ అధిష్ఠానం కసరత్తు

కర్నూలు. నంది పత్రిక::కర్నూలు జిల్లా రాజకీయాల్లో ఇప్పుడు జిల్లా పరిషత్ చైర్మన్ పీఠం ఎవరిని వరిస్తుందనే అంశంపై ఆసక్తికర చర్చ సాగుతోంది. బీసీలకు రిజర్వు అయిన ఈ కీలక పదవిని ఏ సామాజిక తరగతికి కేటాయిస్తారు? అధికార తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం ఎలాంటి రాజకీయ సమీకరణాలకు ప్రాధాన్యత ఇస్తుంది? అన్న ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ రేపుతున్నాయి. ఇప్పటికే పలువురు జడ్పీటీసీలు చైర్మన్ పీఠంపై ఆశలు పెట్టుకోగా, తుగ్గలి జడ్పీటీసీ మిద్దె గీత కుమారి పేరు ప్రధానంగా వినిపిస్తోంది.కర్నూలు జిల్లాలో బీసీ సామాజిక వర్గాలు రాజకీయంగా కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పదవుల పంపకం మరోసారి చర్చనీయాంశంగా మారింది. వాల్మీకి సామాజిక వర్గానికి టీడీపీ జిల్లా అధ్యక్షురాలి పదవితో పాటు ఎమ్మెల్సీ, కార్పొరేషన్ చైర్మన్ వంటి పదవుల్లో ప్రాతినిధ్యం లభించింది. కురువ సామాజిక వర్గానికి ఎంపీ పదవితో పాటు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవి దక్కింది.అలాగేఉమ్మడి జిల్లా లో ముస్లిం లకు మంత్రి వర్గంలో చోటు దక్కింది. ఈ నేపథ్యంలో యాదవ సామాజిక వర్గానికి కూడా జిల్లాస్థాయిలో కీలక రాజకీయ బాధ్యత కల్పించాలన్న ఆకాంక్ష వ్యక్తమవుతోంది. యాదవ సామాజిక తరగతికి కూడా గుర్తింపు కల్పించాలన్న డిమాండ్ ముందుకొస్తోంది.

గీత కుమారి పేరుపై చర్చ: తుగ్గలి మండలం జొన్నగిరికి చెందిన మిద్దె గీత కుమారి పేరు ఈ నేపథ్యంలో ప్రాధాన్యత సంతరించుకుంది. యాదవ సామాజిక తరగతి చెందిన విద్యావంతురాలైన మహిళా ప్రజాప్రతినిధిగా ఆమెకు అవకాశం కల్పిస్తే మహిళా నాయకత్వానికి ప్రోత్సాహంతో పాటు యాదవ సామాజిక తరగతికి రాజకీయ ప్రాతినిధ్యం లభిస్తుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.జడ్పీటీసీగా ఆమె విజయం సాధించడం, కుటుంబానికి టీడీపీతో ఉన్న రాజకీయ అనుబంధం కూడా ఆమె పేరు చర్చకు రావడానికి కారణాలుగా పేర్కొంటున్నారు. ఆమె భర్త మిద్దె వెంకటేశ్వర్లు, ఆయన సోదరుడు మిద్దె రవికుమార్ తొలినుంచి టీడీపీ రాజకీయాల్లో కొనసాగుతున్నారు.

పోటీలో పలువురు ఆశావహులు:

కౌతాళం జడ్పీటీసీ ఉలిగయ్య,తుగ్గలి జడ్పీటీసీ మిద్దె గీతా కుమారి, దేవనకొండ షేక్ సాధిక పేర్లు చైర్మన్ పదవికి సంబంధించి వినిపిస్తున్నాయి. దీంతో ఒకే పదవి కోసం రాజకీయ పోటీ ఆసక్తికరంగా మారింది. పార్టీ పట్ల విధేయత, సామాజిక సమీకరణాలు, ప్రజాప్రతినిధుల పనితీరు, నాయకత్వ సామర్థ్యం వంటి అంశాలు ఎంపికలో కీలకం కానున్నాయి. మిద్దె గీత కుమారి పేరు పార్టీ అధిష్ఠానం పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతున్నప్పటికీ దీనిపై అధికారిక ప్రకటన వెలువడలేదు.జిల్లాలో యాదవ సామాజిక తరగతికి రాజకీయ గుర్తింపు కల్పించేందుకు జడ్పీ చైర్మన్ పదవి ఒక అవకాశంగా మారిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. జిల్లా పరిషత్ చైర్మన్ పీఠం కేవలం హోదా మాత్రమే కాదు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి



సంబంధించిన కీలక బాధ్యత. ప్రజల సమస్యలను పరిష్కరించే నాయకత్వాన్ని ఎంపిక చేయడం పార్టీ ముందున్న ప్రధాన సవాలు. యాదవ సామాజిక తరగతికి ఈసారి అవకాశం దక్కుతుందో లేదో వేచి చూడాల్సింది..

మహానంది క్షేత్రంలో వైభవంగా పల్లకి సేవ



మహానంది, నవంబర్ 13 (నంది పత్రిక):- మహానంది క్షేత్రంలో వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు. కార్తీక మాసం శుక్రవారం సందర్భంగా ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు,అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు.ముందుగా శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి, పల్లకిలో ఆశీనులు గావించి,విశేష పూజలు చేపట్టారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తుల శివనామస్మరణ మధ్య పల్లకీ ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి.

బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్, కౌన్సిలర్లకు మాజీ మంత్రి బుగ్గన సూచన.



బేతంచెర్లనవంబర్ 13 (నంది పత్రిక). బేతంచెర్ల నగర పంచాయతీ ఎన్నికలలో గెలుపును సాధించిన చైర్మన్ దూదేకుల దస్తగిరి, 12వ వార్డు కౌన్సిలర్ రుక్సర్ బేగం, 28వ వార్డు కౌన్సిలర్ పర్వీన్ లు శుక్రవారం మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గెలుపును సాధించిన ప్రజా ప్రతినిధులు బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డిని శాలువాలతో సత్కరించి,నోటు పుస్తకాలను అందజేసి, ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా బుగ్గన మాట్లాడుతూ సమిష్టి కృషితోనే బేతంచెర్ల నగర పంచాయతీలోగల 28 వార్డులకు గాను 18 వార్డులలో వైఎస్సార్సీపీ అభ్యర్థులు విజయం సాధించడంతో పాటు, నగర పంచాయితీ చైర్మన్ పదవిని కూడా కైవసం చేసు కుందని తెలిపారు.ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, వార్డులలో నెలకొన్న సమస్యలను గుర్తించి,వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని చైర్మన్, కౌన్సిలర్లకు సూచించారు.అనంతరం వైఎస్సార్సీపీ కార్యాలయంలో పట్టణ మరియు గ్రామాల వై సిపి నాయకులతో సమావేశమై వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.నాయకుల సమస్యలను తెలుసుకుని వాటిపై చర్చించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి,నగర పంచాయతీ మాజీ చైర్మన్ సి హెచ్. చలం రెడ్డి, వైసీపీ మండల సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి,ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ మురుజావలి, వైఎస్సార్సీపీ నాయకులు వలీభాష, సలీం తదితర వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ క్రికెట్ దిగ్గజం సోముల రమణారెడ్డి 32 వ వర్ధంతి వేడుకలు



ఆళ్లగడ్డ నవంబర్ 13 నంది పత్రిక ఆళ్లగడ్డలో కీర్తిశేషులు సోముల రమణారెడ్డి (ఆర్ ఆర్ అకాడమీ) 34వ వర్ధంతి వేడుకలను ఆళ్లగడ్డ వై.పి,పి,ఎం, గవర్నమెంట్ కాలేజీ క్రీడా మైదానంలో ఆళ్లగడ్డ పట్టణ ప్రముఖులు రమణారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు రిటైర్డ్ ఎయిర్ ఫోర్స్ అధికారి రామసుబ్బయ్య మాట్లాడుతూ , ఆళ్లగడ్డ క్రికెట్ అంటేనే మొదటగా స్మరించే పేరు సోముల రమణారెడ్డి , 1987 సంవత్సరంలో ఆళ్లగడ్డ ఫ్యాక్షనిజం తో అట్టుడికే సమయంలో యువతలో క్రీడా స్ఫూర్తిని నింపి క్రీడాకారులుగా తయారు చేసినటువంటి మహోన్నతమైన వ్యక్తి, అని వారు మాట్లాడారు సోముల రమణారెడ్డి బాల్యమిత్రుడు కె ఆర్ సి రెడ్డి (ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయ్) మాట్లాడుతూ యుగాలు మారిన, తరాలు మారిన, కొందరి పేర్లు చిరస్మరణీయం అటువంటి వారి కోవకు చెందిన వారు ఆళ్లగడ్డ సోముల రమణారెడ్డి క్రికెట్ క్రీడను 40 సంవత్సరాల క్రితమే రాయలసీమలో నే ఎక్కడలేని విధంగా,, మారుమూల గ్రామమైన ఆళ్లగడ్డ లో ఎంతోమంది క్రికెట్ క్రీడాకారులను తీర్చిదిద్దిన కృషివలుడు 1992 సంవత్సరంలో కడప, కర్నూలు అనంతపురం, చిత్తూరు,నెల్లూరు, జోన్ టోర్నమెంట్ ఆళ్లగడ్డలో జరిపాడు అంటే శ్రీ సోముల రమణారెడ్డి క్రికెట్ క్రీడా పై ఉన్నటువంటి,, మక్కువ అనుకోవచ్చు, ప్రేమ అనుకోవచ్చు, ఫ్యాషన్ అని కూడా అనుకోవచ్చు, ఎంతోమంది క్రికెట్ క్రీడాకారులకు పోషించి, వారి జీవితాలకు బాటలు వేశాడు శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డలో ఆర్ఆర్ అకాడమిని మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ వి ఎన్ హరిప్రసాద్ రెడ్డి, ఏవి రామసుబ్రహ్మణ్యం , తోమ్మండ్రు వినోద్ మరియు వంశీ సీనియర్ క్రీడాకారులతో కలిపి ఆర్ఆర్ అకాడమీ ఏర్పరిచి ఎంతోమంది యువతను క్రీడలపై మక్కువ పెంచి శిక్షణ ఇస్తూ రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, పోటీలలో పథకాలు సాధించిన వారు ఉన్నారు , ప్రత్యేకంగా క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్నటువంటి కోచ్ డిపి సుబ్బారాయుడును ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో, కిషన్ కుమార్, పీఎన్ డి ప్రసాద్, రామకృష్ణ, తైక్వాండో ఓబులేసు , టీచర్ నరసింహ, లెక్చరర్ అనిల్, మహేష్,, సిద్దు , శేఖర్ రెడ్డి, మురళి, పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు

నేటి నుండి ఆళ్లగడ్డలో 59వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు



ఆళ్లగడ్డ ప్రతిని నవంబర్ 13, నంది పత్రిక ఆళ్లగడ్డ పట్టణంలోని గ్రంధాలయంలో ఈ నెల 14 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు 59 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆళ్లగడ్డ గ్రంధాలయ అధికారిని అరుణ కుమారి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ 59 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా పుస్తక ప్రదర్శన, స్వాతంత్ర్య సమరయోధుల పై ప్రసంగాలు, విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, క్రీడా పోటీలు నిర్వహిస్తామన్నారు. అలాగే మహిళా సాధికారతపై చర్చలు, బహుమతి ప్రధానోత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆమె తెలిపారు.

ఆళ్లగడ్డ పట్టణం జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదం... లారీ డ్రైవర్ మృతి





ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 13 నంది పత్రిక ఆళ్లగడ్డ పట్టణ జాతీయ రహదారిపై లారీ అదుపుతప్పి ప్రక్కన ఉన్న గుంతలోకి దూసుకెళ్లిన లారీ అక్కడికక్కడే మృతి చెందిన లారీ డ్రైవర్ విశ్వేశ్వర్ రెడ్డి 48 కర్నూల్ కు చెందిన ఒక కెమికల్ ఫ్యాక్టరీ నుండి పదివేల లీటర్ల సల్ఫేరిక్ యాసిడ్ లోడుతో ప్రొద్దుటూరు నుండి కర్నూలుకు వెళుతున్న లారీ శుక్రవారం నాడు తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది డ్రైవర్ అజాగ్రత్త వల్లనే ప్రమాదం జరిగినట్టు సమాచారం తెలిసిన వెంటనే పట్టణ పోలీసులు హుటాహుటి న అక్కడికి చేరుకొని లీకైన యాసిడ్ పై నీళ్లు చల్లిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ పిరయ్య తెలిపారు

విద్యతో పాటు సమాజంపై అవగాహన అవసరం

- డా. పసుపులేటి శంకర్



కడప నవంబర్ 13 (నంది పత్రిక రిపోర్టర్)విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో రాణించాలంటే చదువుతో పాటు సమాజ స్థితిగతుల పట్ల మంచి అవగాహన కలిగి ఉండాలని ఒంటి మిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షులు, మైదుకూరు స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ డా. పసుపులేటి శంకర్ అన్నారు.కడప నగరంలోని స్పిరిట్స్ కళాశాలలో శుక్రవారం జరిగిన విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగాహాజరయ్యారు.ఈ సందర్భంగా డా. శంకర్ మాట్లాడుతూ, మన దేశం ప్రపంచ అభివృద్ధి చెందిన దేశాలలో మొదటి మూడింటిలో ఒకటిగా నిలిచే సమయం దగ్గరలో ఉందని, అందుకు కీలకమైన రంగం విద్యారంగమని అన్నారు. విద్యార్థులు తమకు నచ్చిన విభాగంలో సాధన చేసి, పరిశోధన వైపు అడుగులు వేస్తే భారత రత్నాలుగా ప్రకాశించ గలరని చెప్పారు.మానసిక ఒత్తిడిని అధిగమించే మార్గాలు, వ్యక్తిత్వ వికాస నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, సమయపాలన గురించి వివరించినప్పుడు విద్యార్థుల నుంచి మంచి స్పందన వచ్చింది.భారతదే శ విజ్ఞాన వ్యవస్థ అమోఘ మైనదని, భారత ప్రభు త్వం 2020 అక్టోబర్ 5న భారతీయ విజ్ఞాన వ్యవస్థ అనే సంస్థను స్థాపించడం శుభపరిణామమని అన్నారు. మన మహర్షులు రచించిన గ్రంథాలు నేటికీ ప్రామాణికాలుగా ఉన్నాయని, వైద్యరంగంలో చరకుడు, శుశ్రుతుల పేర్లు ముందు వరుసలో ఉంటాయని తెలిపారు.

కావేరి నదిపై కరికాల చోళుడు 1850 సంవత్సరాల క్రితం నిర్మించిన రాతి ఆనకట్ట నేటికీ 10 లక్షల ఎకరాలకు నీరందిస్తోందని, మిహిరా చార్యుల బృహత్ సంహిత, భాస్కరాచా ర్యుల లీలావతి గణితం, ఆర్యభట్ట రచనలు, చాణక్యుని అర్థశాస్త్రం నేటికీ ఆదర్శప్రాయమని వివరించారు. అనంతరం కళాశాల యాజమాన్యం డా. శంకర్ ను ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రవీంద్ర, కరస్పాండెంట్ నిర్మల, అన్ని విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 13 నంది పత్రిక: మున్సిపాలిటీ పరిధిలోని దేవరాయపురం గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు బాబా ఫకృద్దీన్ మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ కి పిల్లలు అంటే చాలా ఇష్టం అని, ఆయన భారత దేశానికి స్వాతంత్రం తెచ్చిన నాయకులలో ఒకరన్నారు. జపాన్ దేశ పిల్లలు నెహ్రూ కి ఏనుగు కావాలని ఉత్తరం రాశారని..వెంటనే నెహ్రూ వారికి ఏనుగును పంపించారాని, ఆయనకు పిల్లలంటే ఎంత ఇష్టమో ఈ ఉదాహరణ సరిపోతుందని,అందుకే ఆయన పుట్టినరోజును బాలల దినోత్సవం గా జరుపుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు సుబ్బారాయుడు, రామకృష్ణ, రాజు పాల్గొన్నారు.

పట్టణంలోని మాచాని సోమప్ప ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో జాతీయ బాలల దినోత్సవం

ఎమ్మిగనూరు నవంబర్ 13(నంది పత్రిక) పద్మశ్రీ మాచాని సోమప్ప మెమోరియల్ ట్రస్ట్ తరపున ట్రస్ట్ సభ్యులు, రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి డా .మాచాని సోమనాథ్ గారి ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోని వివిధ పాఠశాలల్లో 8,9& 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ కాంపిటీషన్ పోటీలు నిర్వహించి కాంపిటీషన్ పోటీల్లో గెలుపొందిన మచాని సోమప్ప ఇంగ్లీష్ మీడియం స్కూల్ (విజయ్ & లిఖిత సాయి) మొదటి బహుమతి 5000 రూపాయల నగదు ప్రశంసా పత్రం, మరియు జిల్లా పరిషత్ హైస్కూల్ వివర్స్ కాలనీ (తిరుమల సాయి & పార్థివ్) రెండవ బహుమతి 3000 రూపాయల నగదు, ప్రశంసా పత్రం, జిల్లా పరిషత్ హైస్కూల్ మీ నగర్ (భవాని ప్రసాద్ & శివశంకర్) మూడవ బహుమతి 2000 రూపాయల నగదు, ప్రశంసా పత్రం మరియు కస్తూరి స్కూల్ (ఇస్లాం భాష & వంశీ కృష్ణ) నాలుగవ బహుమతి 1000 లను గెలుపొందిన వారికి ప్రధానం చేసారు .ఈ సందర్భంగా ణతీ మాచాని సోమనాథ్ మాట్లాడుతూ ముందుగా విద్యార్థిని విద్యార్థులకు జాతీయ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ నేటి బాలలే రేపటి భారత నిర్మాతలు అనిపిల్లలే దేశ భవిష్యత్తుకు పునాదులుడ వారి చిరునవ్వే సమాజానికి నిజమైన ఆనందం అని పేర్కొన్నారు. ప్రతి చిన్నారి చిరునవ్వులోనేడ రేపటి భారతదేశపు వెలుగులు దాగి ఉన్నాయని పిల్లలందరూ వారి వారి తల్లిదండులు, ఉపాధ్యాయుల మాటలు విని చక్కగా చదువుకొని ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని పిల్లలను ఉత్సాహపరిచారు.

ఆర్థిక క్రమశిక్షణతోనే ఆర్థిక భద్రత సాధ్యం!

పొదుపు,పెట్టుబడులు,ఎస్ఐపీ (ఎస్ఐపీ) ప్రణాళికపై అవగాహన



ఎమ్మిగనూరు నవంబర్ 13 (నంది పత్రిక) ప్రతి ఒక్కరూ సంపాదనతో పాటు పొదుపుకు ప్రాధాన్యతనిస్తూ, సరైన ఆర్థిక ప్రణాళికను అలవర్చుకోవాలని హెచ్డీఎఫ్సీ మ్యూచువల్ ఫండ్ ప్రతినిధులు సూచించారు. ఎమ్మిగనూరు పట్టణంలోని శక్తి ఫంక్షన్ హాల్లో హెచ్డీఎఫ్సీ ఆధ్వర్యంలో ఉచిత మ్యూచువల్ ఫండ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెచ్డీఎఫ్సీ మ్యూచువల్ ఫండ్ మేనేజర్ శ్రీనివాసులు, మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్ గోరంట్ల రాజశేఖర్, మ్యూచువల్ ఫండ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ చిట్టిబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆర్థిక క్రమశిక్షణ ప్రాముఖ్యత,సంపాదించిన ఆదాయాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడం,భవిష్యత్తు అవసరాల కోసం పొదుపు చేయడం,పెట్టుబడులపై అవగాహన పెంపొందించుకోవడం వంటి అంశాలను వివరించారు.ముఖ్యంగా సిస్టమాటిక్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్ (ఎస్ఐపీ) ద్వారా క్రమం తప్పకుండా చిన్న మొత్తాల్లో పెట్టుబడి పెట్టే విధానం,దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా పెట్టుబడి ప్రణాళికను రూపొందించుకోవడం గురించి అవగాహన కల్పించారు.డబ్బు సంపాదించడం ఎంత ముఖ్యమో,సంపాదించిన డబ్బును సరైన పద్ధతిలో పొదుపు చేసి భవిష్యత్తుకు భద్రత కల్పించుకోవడం కూడా అంతే ముఖ్యమని వివరించారు. పెట్టుబడులు పెట్టే ముందు వాటికి సంబంధించిన రిస్క్లు, ప్రయోజనాలు, ఆర్థిక లక్ష్యాలను పూర్తిగా అర్థం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా మ్యూచువల్ ఫండ్స్పై ఉన్న అపోహలను తొలగించడంతో పాటు, సాధారణ ప్రజలు కూడా ఆర్థిక ప్రణాళికపై అవగాహన పెంపొందించుకునేందుకు అవకాశం కల్పించారు.ఆర్థిక అవగాహనే ఆర్థిక అభివృద్ధికి తొలి అడుగు అనే సందేశంతో ఈ కార్యక్రమం కొనసాగింది.



జూపాడుబంగ్లాలోని నామినేషన్ల కేంద్రాల పరిశీలన



జూపాడుబంగ్లా, నవంబర్:13: (నంది పత్రిక) మండలంలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను శుక్రవారం తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో డి. గోపికృష్ణ, ఎస్ఐ. మల్లికార్జున, డిప్యూటీ తాసిల్దార్ ఎన్. నాగన్న పరిశీలించారు. మండలంలోని 80 బన్నూరు, మండ్లేము, పారుమంచాల , జూపాడు బంగ్లా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. ఓటర్లకు మౌలిక సదుపాయాలు, భద్రత, ఎన్నికల సిబ్బంది విధుల నిర్వహణకు సంబంధించి అంశాలను తనిఖీ చేశారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఎన్నికల ప్రక్రియలో అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రతిష్ట భద్రత చర్యలు చేపట్టాలని, ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతముగా, పారదర్శకముగా, నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications #2-189, journalist colony, lakshmi narasimha swamy temple back side, Pulivendula Town, Y.S.R Kadapa District, Andhra Pradesh -PinCode:-516390, GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No:- APTEL/26/A6827 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

జనగణన2027 నిర్వహణకు అధికారులు సమగ్ర అవగాహన కలిగి ఉండాలి.

జనాభా గణన ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలి.

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం బ్యూరో చీఫ్, నవంబర్13, నంది పత్రిక.

జనగణన2027 ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో భారత జనగణన2027కు సంబంధించి రెండో దశ జనాభా గణన నిర్వహణపై జిల్లా, చార్జ్ స్థాయి అధికారుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జనగణన ప్రక్రియలో భాగంగా చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాలు, అధికారుల బాధ్యతలు, క్షేత్రస్థాయిలో అనుసరించాల్సిన విధానాలపై శిక్షణ అందించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

ఇంతకుముందు కేవలం ఇళ్ల జాబితా మాత్రమే పూర్తి చేసుకోగా, ఈ రెండో దశలో వ్యక్తిగత జనాభా గణన నిర్వహించబడుతుందన్నారు.ఇందులో ప్రతి ఒక్కరి వ్యక్తిగత వివరాలు, సామాజిక సాంస్కృతిక, ఆర్థిక వివరాలు సేకరించటం జరుగుతుందన్నారు. ఇవి చాలా గోప్యంగా, అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాల్సిన ప్రక్రియ అన్నారు. ఈ ప్రక్రియలో పాల్గొనే ట్రైనర్స్, ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా విధులు నిర్వర్తించేలా శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే ఇబ్బందులు, సాంకేతిక సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకోవాలో ఈ శిక్షణా కార్యక్రమంలో క్షుణ్ణంగా వివరించడం జరుగుతుందన్నారు.జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, చార్జ్ అధికారులు అయిన మండల స్థాయి తహశీల్దార్లు, యంపిడిఓ లు, ఇతర శాఖల అధికారులు ఎన్నికలు, వరద నిర్వహణ వంటి విధులతో పాటు ఈ జాతీయ ప్రాముఖ్యత కలిగిన జనగణన ప్రక్రియను కూడా అంతే ప్రాధాన్యతతో నిర్వహించాలని పేర్కొన్నారు. రెవిన్యూ డివిజనల్ అధికారులు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాల్సిందిగా పేర్కొన్నారు. జన గణనలో ఎటువంటి పొరపాట్లు, ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందుగానే సరైన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు పాత్ర ఎంతో కీలకమన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని క్షేత్రస్థాయి అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేయాలన్నారు. మండల స్థాయి చార్జ్ అధికారులు అందరూ సమన్వయంతో వ్యవహరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. జనగణన అనేది దేశ సామాజిక, ఆర్థిక, జనాభా పరిస్థితులను అంచనా వేయడానికి అత్యంత కీలకమైన ప్రక్రియ అని, ఈ గణాంకాల ఆధారంగానే ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపకల్పనకు అవసరమైన ప్రణాళికలు రూపొందించబడతాయని పేర్కొన్నారు.ఫేజ్ -2 జనాభా గణన ఫిబ్రవరి, 2027 నుంచి నిర్వహించడం జరుగుతుందన్నారు.

జనాభా గణనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను నిబంధనల ప్రకారం నమోదు చేయాలని సూచించారు.

జనగణన ముఖ్యమైన తేదీలు:

సెల్ఫ్ ఎన్యుమరేషన్ (స్వీయ గణన) 2027 జనవరి 10వ తేదీ నుంచి 24 వరకు, ఇంటింటి జనాభా గణన 2027 జనవరి 25వ తేదీ నుంచి ఫిబ్రవరి 28 వరకు, జనవరి 10వ తేదీ నుండి 24 వరకు ప్రజలు స్వయంగా



జనాభా గణన వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు.శిక్షణలో పొందిన అవగాహనను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు తెలిపారు.

జిల్లా స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ, జనగణన కోఆర్డినేటర్ డాక్టర్ జగన్నాథ్ మాజీ, జిల్లా జన గణన అధికారి బి. భాగ్యప్ప, మాస్టర్ ట్రైనర్ ఏ. కృష్ణవేణి, డి ఆర్ ఓ పి. గ్లోరీ, డ్వామా పిడి డాక్టర్ కె. సి హెచ్. అప్పారావు, నరసాపురం, తాడేపల్లిగూడెం ఆర్డీఓ లు, జిల్లా మరియు చార్జ్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఈఎన్ టి హాస్పిటల్ ఓపెనింగ్ శుభాకాంక్షలు తెలిపిన వి.మల్లికార్జునరావు దంపతులు



కడపనవంబర్ 13 (నంది పత్రిక రిపోర్టర్)కడప నగరంలో నూత నంగా ప్రారంభమైన సురేష్ ఐ & ఇ ఎన్ టి హాస్పిటల్ ను చైతన్య విద్యాసంస్థలు, కడప అడ్మిన్ ఆఫీసర్ వి. మల్లికార్జునరావు దంపతు లు కలిసి డాక్టర్లను శలు వతో సత్కరించారు ఈ సందర్భంగా మాట్లాడు తూ మా ప్రియమైన స్టూడెంట్ డా. ఎ. సాయి సచిత పావని,ఎమ్ ఎస్ ,కి మరియు వారి భర్త డా. ఎస్. చంద్రమౌళి, ఎమ్ ఎస్,ఇఎన్ టి కి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు.మా స్టూడెంట్ ఇప్పుడు డాక్టర్ గా హాస్పిటల్ ప్రారంభించడం మాకు ఎంతో గర్వకారణమని, కడప ప్రజలకు నాణ్యమైన కంటి మరియు ఇఎన్ టి వైద్య సేవలు అందిం చాలని కోరు కుంటు న్నామని మల్లికార్జునరావు దంపతులు తెలిపారు. హాస్పిటల్ లోని అత్యాధు నిక సౌకర్యాలను పరిశీలించి డాక్టర్లను అభినందించారు.

సుగవాసి ప్రసాద్ బాబు ఘనంగా సత్కరించిన బిజెపి నాయకులు



అన్నమయ్య జిల్లా నవంబర్ 13 (నంది పత్రిక రిపోర్టర్) అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోని రాయచోటి పట్టణంలో గాలివీడు రోడ్డులో ఉన్న టీడీపీ కార్యాలయంలో రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, గాలివీడు జడ్పీటీసీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు ని శుక్రవారం అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షులు పులి నరేంద్రకుమార్ రెడ్డి , జడ్పీటీసీ సభ్యులు జబ్బాల శ్రీనివాసులు బీజేపీ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుగవాసి ప్రసాద్ బాబు కి పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం సుగవాసి ప్రసాద్ బాబు సైతం పులి నరేంద్రకుమార్ రెడ్డి ని, జబ్బాల శ్రీనివాసులు ని శాలువాలతో సత్కరించి ఆత్మీయతను చాటుకున్నారు. ఈ భేటీ సందర్భంగా నాయకుల మధ్య పరస్పర గౌరవం, ఆత్మీయ పలకరింపులు వెల్లివిరిశాయి. ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, కూటమి సమన్వయం, పార్టీ బలోపేతం వంటి అంశాలపై సానుకూలంగా చర్చించుకున్నారు.పార్టీల మధ్య సమన్వయంఁ నాయకుల మధ్య స్నేహబంధంఁ ప్రజల కోసం కలిసికట్టుగా పనిచేయాలనే సంకల్పం!టీడీపీజనసేనబీజేపీ కూటమి ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ ప్రజాసేవ, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలనే ఆకాంక్ష ఈ ఆత్మీయ సమావేశంలో ప్రతిబింబించింది.ఈ కార్యక్రమంలో రాయచోటి బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్లు డాక్టర్ పాలగిరి శ్రీనివాసరాజు, నిర్మల్ కుమార్, బీజేపీ నాయకులు రేపన శివ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలు, 5 మండలాల్లో 90 గ్రామ పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 13 నంది పత్రికనవంబరు 26న మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలకు పోలింగ్జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిరాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న మిగిలిన మున్సిపాలిటీలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.పశ్చిమగోదావరి జిల్లాలో భీమవరం, పాలకొల్లు, తణుకు, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలకు నవంబరు 26వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు. మున్సిపాలిటీలకు సంబంధించి నవంబరు 14, 15, 16 తేదీల్లో మూడు రోజుల పాటు నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. నవంబరు 17వ తేదీన నామినేషన్ల పరిశీలన, నవంబరు 19వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.నవంబరు 26వ తేదీన జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 188 వార్డులకు 443 పోలింగ్ కేంద్రాలు, 3,050 మంది సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నవంబరు 30వ తేదీన ఎన్నికల ఫలితాలు వెల్లడించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలుజిల్లాలోని నరసాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో నరసాపురం, మొగల్తూరు, ఆచంట ,పెనుమంట్ర ,పెనుగొండ, మండలాల్లో మొదటి విడత 90 గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నవంబరు 26వ తేదీన గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నట్లు వెల్లడించారు.గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నవంబరు 15, 16, 17 తేదీల్లో నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. నవంబరు 18వ తేదీన నామినేషన్ల పరిశీలన, నవంబరు 20వ తేదీన అభ్యంతరాల స్వీకరణ, నవంబరు 21వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 90 గ్రామాలు 1,006, వార్డులు 1,062 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.నవంబరు 26వ తేదీన ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే రోజు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, అర్హులైన ఓటర్లందరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామపంచాయతీలోకి అందించే ప్రోత్సాహక మొత్తాలను రాష్ట్ర ప్రభుత్వం పెంచింది

జిల్లా కలెక్టర్ వేట్రి సెల్వి

ఏలూరు బ్యూరో చీఫ్, నవంబర్, 13 నంది పత్రిక: ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీలకు అందించే ప్రోత్సాహక మొత్తాలను రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులున్న గ్రామ పంచాయతీలకు 5 వేల లోపు జనాభా ఉన్న పంచాయతీలకు 15 లక్షల రూపాయలు, 5,001 నుంచి 10 వేల జనాభా ఉన్న పంచాయతీలకు .25 లక్షల రూపాయలు, 10 వేలకు పైగా జనాభా ఉన్న పంచాయతీలకు 50 లక్షల రూపాయలు ప్రోత్సాహకంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసిందన్నారు. 2026 గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలకు మాత్రమే ఈ ప్రోత్సాహకాలు పెంపు వర్తిస్తుందన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించిన అనంతరం ప్రోత్సాహకాలను అందించడం జరుగుతుందన్నారు. గతంలో 2 వేల లోపు జనాభా కలిగిన గ్రామ పంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికైతే 5 లక్షల రూపాయలు, 2001 నుండి 5000 జనాభా గ్రామ పంచాయతీలకు 10 లక్షల రూపాయలు, 5001 నుండి 10 వేల లోపు జనాభా కలిగిన గ్రామ పంచాయతీలకు 15 లక్షల రూపాయలు, 10 వేల జనాభా దాటిన గ్రామ పంచాయతీలకు 20 లక్షల రూపాయలు ప్రోత్సాహకాలుగా అందించే వారని, వాటిని రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం జనాభా ననుసరించి 15 లక్షల రూపాయల నుండి 50 లక్షల రూపాయల వరకు పెంచిందన్నారు. ఎన్నికల అధికారులు సర్పంచ్ మరియు అన్ని వార్డు సభ్యుల పదవులకు ఎన్నికలను ఏకగ్రీవంగా అధికారికంగా ప్రకటించిన గ్రామ పంచాయతీలకు మాత్రమే ఈ ప్రోత్సాహకం వర్తిస్తుందన్నారు. ప్రోత్సాహక మొత్తాన్ని విడుదల చేయడానికి ముందు, గ్రామ పంచాయతీల అర్హతను అధికారులు ధృవీకరించాలన్నారు. ప్రోత్సాహక మొత్తాన్ని, నిర్దేశించిన ఆర్థిక, అకౌంటింగ్ మరియు ఆడిట్ విధానాలకు లోబడి, సంబంధిత గ్రామ పంచాయతీల యొక్క ఆమోదించబడిన అభివృద్ధి కార్యకలాపాలు మరియు ప్రజా సంక్షేమ పనుల కోసం మాత్రమే వినియోగించాలన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పదవీకాలంలో, పెంచిన ప్రోత్సాహకాన్ని దశలవారీగా విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించబడిన గ్రామ పంచాయతీల సంఖ్య ఆధారంగా, అర్హతగల గ్రామ పంచాయతీల జనాభా వర్గాల వారీ వివరాలను గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ సమర్పించాలన్నారు.



ఐసర్ లో నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట ఏర్పాట్లు

పనుల్ని త్వరితగతిన పూర్తి చేయండి

సరఫరాలో అంతరాయం లేకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి

ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి ఆదేశం

తిరుపతి, బ్యూరో చీఫ్ నవంబర్ 13 నంది పత్రికతిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐసర్)లో ఈ యేడాది డిసెంబర్ 4వ తేదీ నుంచి జరగనున్న డిఎస్ జిపి/ఐజిఎస్ పి కాన్ఫరెన్స్-2026 కు నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేసేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఆదేశించారు. ఈ సదస్సు నేపథ్యంలో ఐసర్ లో విద్యుత్ సరఫరా ఏర్పాట్లను సిఎండి శివశంకర్ లోతేటి శుక్రవారం పరిశీలించిన అనంతరం సంస్థ డైరెక్టర్ (టెక్నికల్) కే. గురవయ్య, చీఫ్ జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్) కే. సంపత్ కుమార్, తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి. చంద్రశేఖర రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిన్న రెడ్డప్ప, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతోపాటు 'మాన్' ప్రతినిధులు, ఐసర్ లోని విద్యుత్ విభాగపు ప్రతినిధులతో విద్యుత్ సరఫరా ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ ఐసర్ ప్రాంగణంలో విద్యుత్ సరఫరా వ్యవస్థ, విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సదస్సు కోసం సుమారు రూ. 4 కోట్ల వ్యయంతో 1,866 కిలోవాట్ల సామర్థ్యంతో పది ప్రాంతాల్లో ప్రత్యేకంగా 26 ట్రాన్స్ఫార్మర్లు, 47 జనరేటర్లు, 70 విద్యుత్ స్తంభాలు, 3.5 కి.మీ. మేరకు విద్యుత్తు లైన్ల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని సూచించారు. కాన్ఫరెన్స్ జరిగే సందర్భంలో సమావేశ హాలు, ఆఫీస్ కాంప్లెక్స్, వసతి సముదాయాలు, భోజనశాల, యోగ కేంద్రం తదితర ప్రాంగణాల్లో ఎలాంటి విద్యుత్ అంతరాయాలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాన్ఫరెన్స్‌కు హాజరయ్యే ఉన్నతాధికారులు, ఇతర ప్రముఖులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలని సూచించారు.



ఒక్కో ప్రాంగణానికి నోడల్ ఆఫీసర్ నియామకం సదస్సు జరిగే సందర్భంలో విద్యుత్ సరఫరా నిర్వహణను సంస్థ డైరెక్టర్లు, చీఫ్ జనరల్ మేనేజర్లు పర్యవేక్షిస్తారని తెలిపారు. అదేవిధంగా సమావేశపు హాలు, వసతి సముదాయం, భోజనశాల, యోగా కేంద్రం తదితర ప్రాంగణాల్లో విద్యుత్ సరఫరా పర్యవేక్షణకు ప్రతి ప్రాంగణానికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్థాయిలో నోడల్ ఆఫీసర్ ను, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను నియమించినట్లు తెలిపారు. మొత్తం 7 మంది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, 12 మంది డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, 15 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో పాటు సిబ్బంది రోజూ రెండు షిఫ్ట్ లలో విధులు నిర్వహించాలని సూచించారు. ఆయా నోడల్ ఆఫీసర్లు అవసరమైన సిబ్బంది, సాంకేతిక బృందాలను అందుబాటులో ఉంచుకోవాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు.

నిర్లక్ష్యానికి తావివ్వద్దు విద్యుత్ సరఫరా విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా సంబంధిత అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, కాన్ఫరెన్స్ పూర్తయ్యే వరకు ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని సిఎండి శివ శంకర్ లోతేటి స్పష్టం చేశారు.

అనధికార లేఅవుట్ ను క్షేత్రస్థాయి లో పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ



భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 13 నంది పత్రిక కాళ్ళ మండలం పెదమిరం గ్రామంలో ఉన్న అనధికార లేఅవుట్లను జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా లేఅవుట్లకు సంబంధించిన అనుమతులు, ప్రభుత్వ నిబంధనలు, నిర్దేశిత ప్రమాణాలను ఆమె క్షుణ్ణంగా తనిఖీ చేశారు. లేఅవుట్ల ఏర్పాటుకు సంబంధించి తీసుకున్న అనుమతులు, సంబంధిత రికార్డులు, భూముల వివరాలు, నిబంధనల అమలు తీరుపై అడిగి తెలుసుకున్నారు. లేఅవుట్లలో నిర్దేశించిన నిబంధనలు, ప్రమాణాలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు . భూములకు సంబంధించిన రికార్డులు పక్కాగా, వాస్తవ వివరాలకు అనుగుణంగా ఉండాలని స్పష్టం చేశారు.



తీన్మార్ మల్లన్నకు ప్రాణహాని కలిగించే కుట్రలను సహించేది లేదు

తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేపడుతున్న బీసీ రాజ్యాధికార పాదయాత్రకు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక కొందరు రాజకీయ శక్తులు ఆయనపై దాడులకు కుట్రలు చేస్తున్నాయని తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ తీవ్రంగా ఆరోపించారు. నేటి పాదయాత్ర సందర్భంగా తీన్మార్ మల్లన్న ప్రయాణిస్తున్న ఫార్చునర్ వాహనాన్ని లారీతో ఢీకొట్టే ప్రయత్నం జరిగిందనే వార్తలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.గతంలో బెల్లి లలిత, మారోజు వీరన్న, సాంబశివుడు, ఎర్ర సత్యం వంటి ఎందరో ఉద్యమకారులు సామాజిక న్యాయం, తెలంగాణ హక్కుల కోసం పోరాడుతూ ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. నేడు అదే తరహాలో బీసీల రాజ్యాధికారం కోసం పోరాడుతున్న తీన్మార్ మల్లన్నకు ముప్పు కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు.51 రోజులుగా నిర్విరామంగా వేల కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ బీసీల విద్య, వైద్యం, ఉద్యోగాలు, రాజకీయ వాటా, సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న మల్లన్నను బెదిరింపులతో ఆపలేరని, ఈ ఉద్యమం ఇప్పటికే ప్రజల ఉద్యమంగా మారిందని స్పష్టం చేశారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రజలారా! ఇకనైనా మేల్కొనండి. మన హక్కుల కోసం, మన భవిష్యత్తు తరాల కోసం పోరాడుతున్న నాయకులకు అండగా నిలవండి.

తాడేరు గ్రామంలో అనుమతులు లేని లేఅవుట్లను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్

భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 13 నంది పత్రికభీమవరం మండలం తాడేరు గ్రామంలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన లేఅవుట్లను జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా లేఅవుట్ల నమూనాలు, ప్లాట్ల విభజన విధానం, స్థలాల అమరిక తదితర అంశాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. లేఅవుట్లకు సంబంధించి పొందిన అనుమతులు, ప్రభుత్వ నిబంధనల మేరకు స్థల విభజన జరిగిందా లేదా అనే అంశాలను పరిశీలించారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, సంబంధిత శాఖల అనుమతులు లేకుండా లేఅవుట్లు ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమని, ఇటువంటి లేఅవుట్ల విషయంలో అధికారులు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా స్థలాలు కొనుగోలు చేసే ముందు లేఅవుట్లకు సంబంధిత శాఖల అనుమతులు ఉన్నాయో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. అనుమతులు లేని లేఅవుట్లపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టి, నిబంధనల అమలుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.



ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత

- దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం,
- ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ,
- కుల, మత, వర్గ, వర్ణ, లింగ, ఆదాయ భేదాలు లేకుండా అన్ని కుటుంబాలకు వర్తింపు,
- నవంబర్ 19న రాష్ట్రవ్యాప్తంగా పథకం ప్రారంభం,
- గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయాలి,
- నవంబర్ 14 నుంచి విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి,
- అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పథకం అమలులో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలి,
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క

ములుగు నవంబర్ 13 రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో కలిసి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం విధివిధానాలు, అమలు, నమోదు ప్రక్రియ, అవగాహన కార్యక్రమాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఉప ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా, జీవిత బీమా భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందని, ఇందుకు సంబంధించి రాష్ట్ర బడ్జెట్‌లో కూడా ప్రకటించినట్లు తెలిపారు.దేశంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. కులం, మతం, వర్ణం, వర్గం, లింగం, ఆదాయంతో సంబంధం లేకుండా రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భద్రత కల్పించనున్నట్లు వెల్లడించారు. తెలంగాణలోని ప్రతి కుటుంబం ఈ పథకానికి అర్హమేనని, అర్హులైన కుటుంబాలన్నింటినీ పథకం పరిధిలోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ఇప్పటివరకు అమలులో ఉన్న వివిధ బీమా పథకాలు కొన్ని వర్గాలకు, కొన్ని శాఖలకు మాత్రమే పరిమితమయ్యాయని, అందుకు భిన్నంగా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించేలా ఈ పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు. దురదృష్టవశాత్తు కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులకు గురికాకుండా భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని వివరించారు. నవంబర్ 19న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి లాంఛనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్లు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.



ప్రతి కుటుంబం వివరాలను నమోదు చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే ద్వారా సేకరించిన కుటుంబాల వివరాలు, పౌరసరఫరాల శాఖ వద్ద అందుబాటులో ఉన్న రేషన్ కార్డుల సమాచారాన్ని ఆధారంగా చేసుకొని నమోదు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. రేషన్ కార్డులు లేని కుటుంబాల వివరాలను కూడా సర్వే సమాచారం ఆధారంగా పరిశీలించి, పథకం పరిధిలోకి తీసుకురావాలని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్ శాఖ, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాలు, వార్డులు, డివిజన్లలో అవసరానికి అనుగుణంగా ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసి, కుటుంబాలన్నీ తమ వివరాలను సులభంగా నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు.నమోదు కేంద్రాల్లో సంబంధిత అధికారులు అందుబాటులో ఉండి, కుటుంబాల వివరాలను పరిశీలించి బీమా దరఖాస్తులను నమోదు చేయాలని తెలిపారు. నమోదు కేంద్రాల వివరాలు, తేదీలు, సమయాలను ప్రజలకు ముందుగానే తెలియజేయాలని సూచించారు.నామినీల ఎంపికపై కుటుంబాలకు స్పష్టమైన అవగాహన కల్పించాలి.బీమా పథకంలో నామినీల ఎంపికకు సంబంధించి కుటుంబాలకు పూర్తి స్వేచ్ఛ కల్పించినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. బీమా మొత్తానికి ఒకరిని నామినీగా ఎంపిక చేసుకునే అవకాశం ఉండటంతో పాటు, ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా ఎంపిక చేసుకొని తమకు నచ్చిన విధంగా బీమా మొత్తాన్ని పంపిణీ చేసుకునే అవకాశం కల్పించినట్లు వివరించారు.దరఖాస్తులను పూర్తి చేసిన అనంతరం కుటుంబ సభ్యులకు అందులోని వివరాలను పూర్తిగా చదివి వినిపించి, వారికి అర్థమయ్యేలా వివరించిన తర్వాతే సంతకాలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తాము ఏ పథకం కోసం సంతకం చేస్తున్నారో, ఎవరిని నామినీలుగా ఎంపిక చేసుకున్నారో ప్రతి కుటుంబానికి స్పష్టంగా తెలియాలని ఆదేశించారు.

ప్రతి ఇంటికీ పథకం సమాచారం చేరాలి

నవంబర్ 14 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రామాలు, పట్టణాలు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలోని వార్డుల్లో ప్రతి కుటుంబానికి పథకం సమాచారం చేరేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించు కోవాలన్నారు. మీడియా ద్వారా పథకం లక్ష్యాలు, ప్రయోజనాలు, నమోదు విధానం, నామినీల ఎంపిక తదితర అంశాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.నవంబర్ 17, 18 తేదీల్లో గ్రామాలు, పట్టణాల్లో పథకం అమలుకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు ముందస్తుగా తెలియజేయాలన్నారు. అవసరమైన ప్రచార సామగ్రిని అందుబాటులో ఉంచి, ప్రతి కుటుంబానికి పథకంపై పూర్తి అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.

పథకం అమలులో అత్యంత జాగ్రత్త వహించాలి

దేశంలోనే తొలిసారిగా ఇటువంటి పథకాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అత్యంత జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రతిష్ఠాత్మక పథకాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు అధికార యంత్రాంగం పూర్తి నిబద్ధతతో పనిచేయాలన్నారు.పథకం విధివిధానాలు, నమోదు ప్రక్రియ, అమలును రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు క్షుణ్ణంగా పర్యవేక్షిస్తారని తెలిపారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పథకం ప్రయోజనం ప్రతి కుటుంబానికి చేరేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

కుటుంబాల వివరాల నమోదులో ఖచ్చితత్వం పాటించాలి

:: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, కుటుంబాల జీవిత బీమా నమోదు ప్రక్రియను పూర్తిగా డిజిటలైజ్ చేసినట్లు తెలిపారు. నమోదు సమయంలో కుటుంబ సభ్యుల వివరాలు, బీమా ప్రయోజనం పొందే వారి వివరాలు, నామినీల సమాచారం ఖచ్చితంగా నమోదు చేయడం అత్యంత ముఖ్యమని అధికారులకు సూచించారు. నవంబర్ 19 నుంచి తదుపరి 15 నుంచి 20 రోజుల వ్యవధిలో నమోదు ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. పథకం విధివిధానాలకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత శాఖల ద్వారా నివృత్తి చేసుకొని, అమలులో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా చర్యలు చేపట్టాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఈ పథకం దేశంలోనే ప్రత్యేకమైనదని, ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులందరూ పూర్తి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు, డీఆర్డీఓ రవీందర్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి, మున్సిపల్ కమిషనర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నపై దాడి-బీసీ జాతిపై దాడిగా భావిస్తున్నాం.

- బీసీల ఎదుగుదలను ఓర్వలేకనే హత్యా కుట్ర.
- బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు,వడ్లకొండ వేణుగోపాల్,



బీసీ రాజ్యాధికార యాత్రతో రాష్ట్ర వ్యాప్తంగా బీసీలను చైతన్యం చేస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కారుపై జరిగిన లారీ దాడిని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...తీన్మార్ మల్లన్న కారును లారీతో ఢీకొట్టిన తీరు చూస్తే అది ప్రమాదం కాదు, పక్కా ప్రణాళికతో చేసిన హత్యాయత్నం అని స్పష్టంగా తెలుస్తోందన్నారు. అదృష్టవశాత్తు ఆ సమయంలో ఆయన కారులో లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని, కారు నుజ్జునుజ్జు అయిన ఫోటో చూస్తేనే కుట్ర ఎంత పెద్దదో అర్థమవుతుందన్నారు. కారులో ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయని ని ఆవేదన వ్యక్తం చేశారు.

బీసీలు ఎదుగుతుంటే ఓర్వలేకపోతున్నారు "రాష్ట్రంలో 56 శాతం ఉన్న బీసీలు ఇప్పుడిప్పుడే రాజకీయంగా, ఆర్థికంగా ఎదుగుతున్నారని, బీసీ రాజ్యాధికారం కోసం గ్రామ గ్రామాన తిరుగుతూ మల్లన్న బీసీలను ఏకం చేస్తున్నారని, బీసీల ఈ ఎదుగుదల, ఐక్యతను చూసి ఓర్వలేని అధిపత్య శక్తులే ఈ దాడికి పాల్పడ్డాయన్నారు. బీసీలు ఎప్పటికీ తమ కాళ్ల దగ్గర ఉండాలని కోరుకునే భావజాలమే ఈ కుట్ర వెనుక ఉంది" అని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆరోపించారు. గతంలో బీసీల కోసం పోరాడిన బెల్లి లలిత, మారోజు వీరన్న, సాంబశివరాజు లాంటి నేతలను కూడా ఇదే విధంగా అంతమొందించారని, ఇప్పుడు మల్లన్న విషయంలో కూడా అదే పునరావృతం చేయాలని చూస్తున్నారా అనే అనుమానం బీసీ సమాజంలో వ్యక్తమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రభుత్వానికి డిమాండ్: ఈ ఘటనను పోలీసులు సాధారణ యాక్సిడెంట్ గా కాకుండా, హత్యాయత్నం కోణంలో విచారించాలని, లారీ డ్రైవర్ వెనుక ఉన్న సూత్రధారులను బయటకు తీయాలని డిమాండ్ చేశారు. తీన్మార్ మల్లన్నకు ప్రభుత్వం తక్షణమే భద్రత కల్పించాలని, లేని పక్షంలో ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీలు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ హెచ్చరించారు.

మహిళలు జీవనోపాదులను మెరుగుపరుచుకోవాలి

- మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి:
అనుముల శ్రీనివాస్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్,

రేగొండ నవంబర్ 13 : మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి మహిళా సాధికారిత ను



పెంపొందించాలని ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ప్రాజెక్ట్ బీసీఐ ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్ అన్నారు, రేగొండ మండల కేంద్రంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం పి యు మేనేజర్ నరిశెట్టి సాహితి ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ.... మహిళలు అన్ని రంగాలలో ముందుండి నైపుణ్యత ను సాధించి ఆర్థిక వృద్ధిని మెరుగుపరచడం మహిళ సాధికారిత ను సాధించడం, జీవనోపాదులను పెంపొందించడం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు అంతేకాకుండా మహిళలు వ్యవసాయ రంగంలో కుటుంబ పోషణలో ముఖ్యపాత్ర వహించేది మహిళలేనని కొనియాడారు కుటుంబంలో చేదోడు వాదోడుగా నిలుస్తూ నిర్ణయాధికారం పురుషులతో సమానంగా నిలవాలని ప్రతి మహిళ ముందుండాలని అన్నారు, మహిళలకు వివిధ రంగాల సంస్థల భాగస్వామ్యంతో నైపుణ్యత శిక్షణలు ఏర్పాటు చేయడమే కాకుండా నైపుణ్యత ను వెలుగు తీయడం కొరకై ఇలాంటి టైలరింగ్, బ్యూటిషన్, జ్యూట్ బ్యాగ్ తయారీ శిక్షణ కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు మహిళలు జీవనోపాదులు మెరుగుపరచడం కొరకై మహిళలకు ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం అనునిత్యం ప్రోత్సహిస్తుందని అన్నారు అంతేకాకుండా నేర్చుకున్న టైలరింగ్ బ్యూటిషన్ వారికి ఉపయోగపడే సామాగ్రిని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎం.ఐ. ఎస్ ఆఫీసర్ అక్కల రమేష్ రేగొండ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు వారణాసి మౌనిక పంచాయతీ కార్యదర్శి మరియు వివిధ గ్రామ మహిళలు ప్రజ్వల్ క్షేత్ర సిబ్బంది తోటకూర సుజాత, రమాదేవి, చాంద్ పాషా,శ్రీహరి ,దీప, మౌనిక, రచన,మహేష్,దితరులు పాల్గొన్నారు.

బాలలే దేశానికి నిజమైన బలం

వరంగల్ నవంబర్ 13 (నమస్తే జ్యోతి):
స్వాతంత్ర్య పోరాటంలో వీరుడు
భారత తొలి ప్రధాని ధీరుడు
దేశాభివృద్ధికి బాటలు వేసి
భావితరాలకు మార్గం చూపిన నాయకుడు!
నవంబర్ పద్నాలుగు వచ్చిందంటే
చిన్నారుల ముఖాల్లో ఆనందం
చాచా నెహ్రూ జన్మదినమంటే
దేశమంతా బాలల సంబరం!మురిపించే బాలలారా!!
మీ నవ్వుల్లో వెన్నెలుంది
మీ కలల్లో భవిత ఉంది
మీ అడుగుల్లో అభివృద్ధి ఉంది
మీ చేతుల్లో దేశముంది!!
చదువులనే ఆయుధంగా
జ్ఞానదీపం వెలిగించండి
కష్టాలనే మెట్లుగా చేసి
కలల శిఖరాలు అధిరోహించండి!!
ఆటపాటలతో ఆనందించండి
అక్షరాలతో వెలుగులు నింపండి
కులమతాలకు అతీతంగా
మానవత్వాన్ని పంచండి!!
చాచా నెహ్రూ కలల భారతం
మీతోనే సాకారం కావాలి
ప్రతి బిడ్డకు చదువు అందాలి
ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలి!!
బాల్యమే ఓ అందమైన వరం
బాలలే దేశానికి నిజమైన బలం
మీ నవ్వులే రేపటి స్వర్ణయుగం
మీ విజయాలే భారత గర్వకారణం!!

నేటి బాలలే రేపటి పౌరులు. రేపటి తరాన్ని కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. తెలిసో తెలియకో వారు పొరపాట్లు చేస్తే సరిదిద్దాల్సిన అవసరం ఉంది. తమ బాల్యాన్ని ఆనందంగా గడిపేలా వారిలో ఉత్సాహాన్ని నింపాలి. విద్యావంతులుగా ఎదగనివ్వాలి. ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి. సరిగ్గా ఇవే ఆలోచనలు స్వతంత్ర భారతదేశ మొట్టమొదటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు ఉండేది. ఆయన్నే మనం ముద్దుగా 'చాచా నెహ్రూ' అని పిలుచుకుంటాం. ఆయనకు పిల్లలంటే ఎంతో ఇష్టం. చిన్నారులు కనిపిస్తే వారిని దగ్గరకు పిలిచి గులాబీ ఇచ్చే వారు. చిరునవ్వులు చిందించేవారు. ఆయన 1889 నవంబర్ 14న జన్మించారు. సుసంపన్నమైన కుటుంబంలో పుట్టినప్పటికీ ప్రజల మీద ప్రేమ పెంచుకున్నారు. భావితరాల బాగోగులపై దృష్టి సారించారు. జీవితాంతం దేశ సేవలోనే ఉన్నారు. ఆయన పుట్టినరోజున ఏటా మనం బాలల దినోత్సవం జరుపుకొంటున్నాంబాలల మెదడుకు పదును పెట్టేందుకు నూతన ఆవిష్కరణలను కనిపెట్టేందుకు ప్రభుత్వం ఏటా నిర్వహిస్తున్న సైన్స్‌ఫెయిర్స్ ఎంతో ఉపయోగపడుతున్నాయి. విద్యార్థులు కొత్త కొత్త ప్రాజెక్టులు తయారు చేసి అబ్బురపరుస్తున్నారు. చిన్న వయసులోనే సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని బాల శాస్త్రవేత్తలవతున్నారు.చిన్న వయసులోనే విద్యార్థులు మహాత్ముని గాథ తెలుసుకునేందుకు గతం లో ఆగస్టులో పది రోజుల పాటు సినిమా థియేటర్లలో ప్రఖ్యాత 'గాంధీ' చిత్రాన్ని ప్రదర్శించింది. విద్యార్థులందరూ తమకు ఏటాయించిన సమయానికి థియేటర్లకు వెళ్లి ఉచితంగా చిత్రాన్ని చూశారు. విద్యార్థులు గాంధీ సేవలను గుర్తించి, ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో ఎదిగేందుకు ఈ చిత్రాన్ని ఎంపిక చేసింది.

ఒత్తిడిలేని బాల్యాన్నిద్దాం.. ప్రతి ఒక్కరి జీవితంలో బాల్యం అమూల్యం.సంతోషాలమయంఅలాంటి అపురూపమైన బాల్యంపై ఒత్తిడి లేకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు, ఉపాధ్యాయులపై ఎంతైనా ఉంది. చిన్నప్పుడు ఎవరైనా అల్లరి చేస్తారు. చిన్న చిన్న తప్పులూ చేస్తారు. వాటన్నింటినీ తప్పులుగా పరిగణించకుండా ఉంటే మంచిది. అతి గారబం తప్పు గానీ తప్పొప్పులను చెప్తూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తే మంచిది.ప్రస్తుత సమాజంలో విద్యావ్యవస్థ జైలు జీవితంలా మారింది. బండెడు సిలబస్‌ను పిల్లలపై రుద్దేలా వ్యవస్థ ఉంది. ఇలాంటి సందర్భంగా పసి మనసులకు కాస్త ఆహ్లాదాన్ని అందించాలి. తోటి పిల్లలతో కాసేపు ఆడుకోవడానికి అవకాశం ఇవ్వాలి. ఒత్తిడికి గురవుతుంటే గమనించి వారికి ఊరటనివ్వాలి. ఇప్పటి పిల్లలు కంప్యూటర్, ట్యాబ్‌లో వీడియో గేమ్స్ ఆడుతున్నారనేది వాస్తవమే. కానీ ఇరుగు పొరుగు పిల్లలతో ఆడుకోవడమూ ముఖ్యమే. ఆ ప్రాయంలోనే వారిలో స్నేహం అనే భావన చిగురిస్తుంది. మంచి స్నేహితులను ఎంచుకునే అవకాశం ఉంటుంది.పిల్లల దినోత్సవం అనేక కార్యక్రమాలు, చర్చలు, సమూహాలు మరియు అవగాహన కార్యక్రమాలతో జరుపుకుంటారు. పిల్లల దినోత్సవం ప్రధానంగా మూడు ముఖ్యమైన లక్ష్యాలను సాధించడం కోసం జరుపబడుతుంది. మొదటిగా, పిల్లలకు సంబంధించి అవగాహన పెంచడం, వారికి సురక్షితమైన, శుభ్రమైన, సుఖమయమైన వాతావరణం కల్పించడం. రెండవది, పిల్లల హక్కులను సమాజం అంతా గౌరవించడానికి ఒక ముఖ్యమైన సందర్భంగా ఈ రోజు గుర్తించబడుతుంది. మరియు మూడవది, పిల్లల సంక్షేమం మరియు వారి అవశ్యకతలను మెరుగుపరచడం.ఈ రోజు పట్ల దృష్టి పెట్టడం ద్వారా పిల్లల హక్కులపై ప్రజల మధ్య అవగాహన పెరుగుతుంది. పిల్లల యొక్క హక్కులు, విద్య, ఆరోగ్యం, భద్రత వంటి అంశాలు చర్చించబడతాయి. దీనిని పెంపొందించడానికి ప్రభుత్వాలు మరియు ఇతర సంస్థలు ఎంతో కృషి చేస్తున్నాయి.ఈ దినోత్సవం ద్వారా పిల్లల సంక్షేమం కోసం అందరినీ కృషి చేయమని ప్రేరేపించబడుతుంది. సమాజంలో పిల్లలకు ఒక మంచి భవిష్యత్తు కల్పించడానికి మనందరం కలిసి పని చేయాలి.బాలల హక్కులు రక్షించబడాలి

కామిడి సతీష్ రెడ్డి
జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా
నవంబర్ 14 బాలల దినం మరియు చాచా నెహ్రూ జయంతి సందర్భంగా
9848445134

రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

- ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదు,
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,

ఘనపురం నవంబర్

భూపాలపల్లి నియోజకవర్గంలోని ఘనపురం మండల పరిధిలోని లక్ష్మారెడ్డిపల్లి, గాంధీనగర్, అప్పయ్యపల్లి, సీతారాంపురం, బంగ్లాపల్లి, కొండాపురం, నగరంపల్లి, ధర్మారావుపేట, పరశురాంపల్లి, జంగుపల్లి, వెంకటేశ్వర్లపల్లి, బస్వరాజపల్లి తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేసేలా వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ధాన్యం తూకం, నాణ్యత పరిశీలన, గన్నీ సంచులు, రవాణా తదితర అంశాల్లో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, రైతులకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు,మండల పార్టీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ, వ్యవసాయ అనుబంధకూలీలకు రైతులకి జండర్ కమిటీ సహకారాలు అందించాలి

- ప్రాజెక్ట్ మేనేజర్ వై.ఇన్నారెడ్డి.

రేగొండ మండలంలో నవంబర్: 13 వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ కూలీలకు,




రైతులకి అనునిత్యము జెండర్ కమిటీ సహాయ సహకారాలు అందించాలని ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం బి.సి.ఐ ప్రాజెక్ట్ మేనేజర్ ఇన్నారెడ్డి అన్నారు, రేగొండ మండలంలో ప్రజ్వల్ సంస్థ కార్యాలయంలో పి.యు మేనేజర్ నరిశెట్టి సాహితి ఏర్పాటు చేసినటువంటి జెండర్ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... వ్యవసాయ కూలీలు పై వివక్షత చూపరాదని అదేవిధంగా గ్రామాలలో వ్యవసాయ అనుబంధ కూలీలకు అనునిత్యం వారి కి సౌకర్యాలను రైతులు అందించాలని అంతేకాకుండా వ్యవసాయ కూలీలకు ఆరోగ్య భద్రత కొరకై మధ్యాహ్న సమయంలో మంచినీటి సదుపాయాన్ని మరియు చేతుల పరిశుభ్రత కు సబ్బులు ఏర్పాటు చేయాలని అన్నారు అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేసినటువంటి జెండర్ కమిటీల బలోపేతం కొరకై ప్రతి జెండర్ కమిటీ సభ్యులు కృషి చేయాలని, వ్యవసాయ కూలీలకు సమాన పనికి సమాన వేతనం అందించాలని వ్యవసాయ కూలీలపై అసంఘటిత చర్యలు చేపట్టినట్టయితే జెండర్ కమిటీకి తెలియజేసినట్లు అయితే ఈ జెండర్ కమిటీ తీసుకునే నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఐ.ఎస్ ఆఫీసర్ అక్కల రమేష్ వివిధ గ్రామాల జెండర్ కమిటీ అధ్యక్షులు, రజిత సభ్యులు శ్రీనివాస్, రాజు, రాజిరెడ్డి , ప్రజ్వల్ ఉత్పత్తిదారుల సంఘం క్షేత్ర సిబ్బంది తోటకూర సుజాత, లాంసాని రమాదేవి, పాష,దీప,మౌనిక, రచన శ్రీహరి,రాజేష్, మహేష్, గీత. తదితరులు పాల్గొన్నారు

బంగాళాఖాతంలో మరో తుపాను ఏర్పడితే.. పేరు ఇదే.. 'అక్వాన్'!

బంగాళాఖాతంలో మరో తుపాను ముంచుకొచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఒకవేళ వాతావరణ పరిస్థితులు అనుకూలించి ఈ వ్యవస్థ బలపడి తుపానుగా మారితే, దానికి 'అక్వాన్' (ూఎజుఅ) అని నామకరణం చేయనున్నారు. అంతర్జాతీయ తుపానుల నామకరణ నిబంధనల ప్రకారం ఈ పేరును ఇరాన్ దేశం సూచించింది.

రబీ సీజన్ లో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి





- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు,

- వరి సాగుకు బదులుగా ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్, సూక్ష్మ సేద్యానికి ప్రోత్సాహం,

- విద్యార్థుల హాజరు 90 శాతానికి పెంచాలి ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరు పర్యవేక్షణ,

- యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలు, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి,

- సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి,

- వ్యవసాయం, విద్య, భూసేకరణ, వీధి కుక్కల నియంత్రణ, పనులపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎస్,

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ను అభినందించిన సీఎస్,

హన్మకొండ నవంబర్ 13 :

రబీ 2026-27 సీజన్ లో ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేని నేపథ్యంలో వరి సాగును నివారించి,పండ్లు, కూరగాయలు, ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు. ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్ సాగు, సూక్ష్మ సేద్యం పై రైతులకు అవగాహన కల్పించాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్లకు ఆదేశించారు.శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక, విద్యాశాఖ, భూసేకరణ, వీధి కుక్కల నియంత్రణ, ఎడీ+=వీ+ పనుల పురోగతిపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారుజిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, రబీ 2026-27 సీజన్‌లో ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేనందున వరి సాగును నివారించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించేందుకు ఇదే సరైన సమయమని తెలిపారు. ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్ సాగు, సూక్ష్మ సేద్యానికి ప్రాధాన్యతనిస్తూ రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.పంటల వైవిధ్యీకరణ, ఖరీఫ్ పంటల ఉత్పాదకత పెంపు, రైతు ఐడీ నమోదు, కస్టమ్ హైరింగ్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ, ప్రత్యామ్నాయ పంటలు, వాటికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాల పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు.ప్రస్తుతం ప్రైవేటు మార్కెట్ లో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని సీఎస్ సూచించారు. రైతులు ప్రైవేటు వ్యాపారులకు ధాన్యం విక్రయించినప్పటికీ కనీస మద్దతు ధరతో పాటు ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కనీస మద్దతు ధర కంటే తక్కువకు ధాన్యం విక్రయించి రైతులు నష్టపోయే పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు.అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొనుగోళ్లకు సిద్ధంగా ఉంచాలని, రైతులందరి వివరాల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా జరిగేలా కలెక్టర్లు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సూచించారు.

విద్యార్థుల హాజరు 90 శాతానికి పెంచాలి విద్యాశాఖ పై సమీక్షిస్తూ, పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది హాజరు పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సీఎస్ సూచించారు. ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరును పర్యవేక్షించాలని, ప్రతి పాఠశాలలో విద్యార్థుల హాజరు కనీసం 90 శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పాఠశాలల వారీగా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని నిరంతరం సమీక్షించాలని తెలిపారు. ఉపాధ్యాయుల హాజరు మెరుగ్గా ఉంటే విద్యార్థుల హాజరు కూడా పెరుగుతుందని, విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరైతే వారి అభ్యసన సామర్థ్యాలు, విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరిచేందుకు ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ వంటి డిజిటల్ అభ్యసన వేదికలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.

విద్యా సంస్థల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి రూసా 2.0, పీఎం ఉషా పథకాల కింద మొత్తం 41 పనులు మంజూరు కాగా, ఇప్పటివరకు 8 పనులు పూర్తయ్యాయని, మరో 33 పనులు పురోగతిలో ఉన్నాయని సీఎస్ తెలిపారు. మంజూరైన నిధుల్లో ఇప్పటివరకు 41 శాతం మాత్రమే ఖర్చు చేసినందున, మిగిలిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించి పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీ పథకాల కింద మంజూరైన నిధులను కూడా పూర్తిస్థాయిలో వినియోగించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.11 వేల కోట్ల వ్యయంతో 87 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఇప్పటివరకు రూ.625 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈ పనులను కలెక్టర్లు క్రమం తప్పకుండా సమీక్షిస్తూ వేగవంతం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా రూ.1,108 కోట్లతో మంజూరైన 115 తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు అత్యంత ప్రాధాన్యత

ప్రభుత్వ అభివృద్ధి పనులు, ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని సీఎస్ సంజయ్ జాజు సూచించారు. భూసేకరణ కోసం అవసరమైన నిధులను కలెక్టర్ల వద్ద అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. నిర్ణీత గడువులోగా భూసేకరణ పూర్తి చేసి ప్రాజెక్టుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అవసరమైతే భూసేకరణ కు అదనపు నిధులు కూడా మంజూరు చేస్తామని తెలిపారు.

వీధి కుక్కల సమస్యను పరిష్కరించాలి

గ్రామాలు, పట్టణాల్లో వీధి కుక్కల సమస్యను సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కరించాలని సీఎస్ సూచించారు.

బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఇతర జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో వీధి కుక్కలను గుర్తించి, నిబంధనల ప్రకారం వాటిని పునరావాస కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఎడీ+=వీ+ ద్వారా నీటి సంరక్షణ పనులు చేపట్టాలి

ఎడీ+=వీ+ పథకం కింద చేపట్టే పనులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, నీటి సంరక్షణ నిర్మాణాల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సీఎస్ సూచించారు. గ్రామాల్లో నీటి సంరక్షణకు ఉపయోగపడే నిర్మాణాలను విస్తృతంగా చేపట్టాలని, అన్ని కాలువలను శుభ్రం చేసి అవసరమైన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... విద్యా సంవత్సరం ప్రారంభంలోనే మౌలిక వసతుల పెంపుదలపై దృష్టిని పెట్టడం వల్ల విద్యార్థులు నమోదు పెరిగిందని తెలియజేశారు.

జిల్లా కలెక్టర్ ను అభినందించిన సీఎస్ ఈ సమీక్షా సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అభినందించారు. జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్యార్థుల నమోదు పెరగడము వల్ల సీఎస్ జిల్లా కలెక్టర్ ను అభినందించారు. వచ్చే విద్యా సంవత్సరంలో కూడా ఇదేవిధంగా విద్యార్థుల నమోదు పెంచాలని సీఎస్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి, జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజ్ గౌడ్, ఇంటర్ విద్యాశాఖ అధికారి గోపాల్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఉన్న బీఆర్ఎస్ నేతను పరామర్శ

- ఆసుపత్రికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న యువజన నాయకుడు అమ్మ అశోక్,



నడికూడ నవంబర్ 13 మండలంలోని కంఠాత్మకూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుడికందుల శివ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువజన నాయకుడు అమ్మ అశోక్ గురువారం ఆసుపత్రికి వెళ్లి శివను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

బ్రెయిన్ ట్యూమర్ చికిత్సలో సరికొత్త విప్లవం

- రోబోటిక్ సర్జరీ, ఇంట్రాఆపరేటివ్ ఎంఆర్ఐతో మెరుగైన వైద్య సేవలు,

వరంగల్ నవంబర్ 13 బ్రెయిన్ ట్యూమర్ చికిత్సలో ఆధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానం సరికొత్త మార్పులకు శ్రీకారం చుడుతోందని న్యూరో సర్జరీ డా. కె.ఎస్. కిరణ్ తెలిపారు. రోబోటిక్ అసిస్టెడ్ సర్జరీ, ఇంట్రాఆపరేటివ్ ఎంఆర్ఐ, ఎండోస్కోపిక్ సర్జరీ వంటి అత్యాధునిక విధానాలతో క్లిష్టమైన మెదడు కణితులకు కూడా మెరుగైన చికిత్స అందించే అవకాశం ఏర్పడిందని వివరించారు.రోబోటిక్ అసిస్టెడ్ సర్జరీ ద్వారా ఆపరేషన్‌కు ముందే ట్యూమర్ ఉన్న ప్రాంతం, దాని లోతు, చుట్టుపక్కల కీలకమైన నరాలు, మెదడు భాగాల స్థానాలను కచ్చితంగా గుర్తించి ప్రణాళిక రూపొందించవచ్చని తెలిపారు. శస్త్రచికిత్స సమయంలో కూడా రోబోటిక్ సాంకేతికత వైద్యులకు మార్గనిర్దేశం చేస్తూ కీలకమైన ప్రాంతాలకు ఎంత దూరంలో ఉన్నామో తెలియజేస్తుందని పేర్కొన్నారు.దీంతో చిన్నపాటి క్రానియోటమీ (మినీ క్రానియోటమీ), కీహోల్ సర్జరీలు చేయడం సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే ఎండోస్కోపిక్ స్కల్ బేస్ సర్జరీలో ముక్కు ద్వారా ఎండోస్కోప్‌ను ప్రవేశపెట్టి స్కల్ బేస్ ప్రాంతంలోని కణితులను తొలగించవచ్చని వివరించారు. ఈ విధానంలో సరైన మార్గాన్ని ఎంచుకోవడం, ఎముకను ఎక్కడ డ్రిల్ చేయాలి, మెదడులోకి ఎంతవరకు వెళ్లాలి వంటి అంశాల్లో రోబోటిక్ సాంకేతికత సహాయపడుతుందని చెప్పారు.ఈ ఆధునిక శస్త్రచికిత్సల వల్ల రోగులకు ఆసుపత్రిలో ఉండే సమయం తగ్గడంతో పాటు రక్తస్రావం, ఇన్ఫెక్షన్ల ముప్పు తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా మెదడులోని కీలకమైన భాగాలకు నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవడం వల్ల కాళ్లు, చేతుల కదలికలు, మాట వంటి ముఖ్యమైన విధులను సాధ్యమైనంత వరకు కాపాడవచ్చని పేర్కొన్నారు.

ఇంట్రాఆపరేటివ్ ఎంఆర్ఐతో మరింత కచ్చితత్వం శస్త్రచికిత్స జరుగుతున్న సమయంలోనే ఎంఆర్ఐ స్కాన్ నిర్వహించే ఇంట్రాఆపరేటివ్ ఎంఆర్ఐ సదుపాయం మరో కీలకమైన ఆధునిక సాంకేతికత అని వైద్యులు వివరించారు. దీని కోసం ఆపరేషన్ థియేటర్‌లో ఉపయోగించే పరికరాలు, సర్జరీ టేబుల్‌తో సహా అన్నీ ఎంఆర్ఐకు అనుకూలంగా ఉండేలా ప్రత్యేకంగా రూపొందిస్తారని తెలిపారు.గతంలో బ్రెయిన్ ట్యూమర్ ఆపరేషన్ పూర్తయిన తర్వాత మరుసటి రోజు ఎంఆర్ఐ చేయించాల్సి వచ్చేదని, అప్పటికి కొంత ట్యూమర్ మిగిలి ఉన్నట్లు గుర్తిస్తే మరోసారి శస్త్రచికిత్స అవసరమయ్యే పరిస్థితులు ఉండేవని వివరించారు. అయితే ఇంట్రాఆపరేటివ్ ఎంఆర్ఐ ద్వారా ఆపరేషన్ జరుగుతున్నప్పుడే ట్యూమర్ ఎంతవరకు తొలగించబడిందో తెలుసుకోవచ్చని చెప్పారు.అవసరమైతే అదే శస్త్రచికిత్స సమయంలో మిగిలిన ట్యూమర్‌ను గుర్తించి, మెదడులోని స్పీచ్ ఏరియా, కాళ్లు, చేతుల కదలికలకు సంబంధించిన కీలక ప్రాంతాలకు హాని కలగకుండా మరింత కచ్చితత్వంతో తొలగించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

రోగుల జీవన ప్రమాణాలు మెరుగుపడే అవకాశం క్యాన్సర్ చికిత్సలో సాధ్యమైనంత వరకు ట్యూమర్‌ను తొలగించి, అనంతరం కీమోథెరపీ, రేడియేషన్ చికిత్స అందించడం ద్వారా రోగుల జీవనకాలం, జీవన ప్రమాణాలు మెరుగుపడే అవకాశం ఉంటుందని వైద్యులు తెలిపారు. వరంగల్‌లో కూడా ఈ ఆధునిక వైద్య విధానాల ద్వారా 15 నుంచి 30 వరకు క్లిష్టమైన బ్రెయిన్ ట్యూమర్ శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు వివరించారు. గతంలో మూడు నెలల జీవనకాలం కూడా కష్టమని భావించిన కొందరు హైగ్రేడ్ బ్రెయిన్ క్యాన్సర్ రోగులు ఆధునిక చికిత్స అనంతరం నాలుగు నుంచి ఐదు సంవత్సరాల వరకు ఫాలోఅప్‌లో ఉన్న సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు.మొత్తంగా రోబోటిక్ అసిస్టెడ్ సర్జరీ, ఇంట్రాఆపరేటివ్ ఎంఆర్ఐ, ఎండోస్కోపిక్ కీహోల్ సర్జరీల సమన్వయంతో బ్రెయిన్ ట్యూమర్ చికిత్సలో మరింత కచ్చితత్వం సాధించవచ్చని, రోగుల ఆరోగ్యాన్ని, వారి కుటుంబాల ఆశలను కాపాడేందుకు ఆధునిక వైద్య సాంకేతికత ఎంతగానో ఉపయోగపడుతోందని వైద్యులు వివరించారు. ఈ సమావేశంలో మేనేజర్ స్వరాజ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రతి కుటుంబానికి 5 లక్షల జీవిత బీమా భద్రత కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లక్ష్యం

- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,

- నవంబర్ 19న రాష్ట్రవ్యాప్తంగా పథకం ప్రారంభం.. ప్రతి కుటుంబానికి పథకంపై విస్తృత అవగాహన కల్పించాలి,

- నవంబర్ 18న ప్రతి గ్రామంలో టాంటాం ద్వారా ప్రచారం,

- 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల కుటుంబ సంపాదన సభ్యుడికి రూ.5 లక్షల బీమా రక్షణ,

- దరఖాస్తుల సేకరణ, నామినీ వివరాల నమోదు, డిజిటలైజేషన్ పక్కాగా జరగాలి,

- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి,

హన్మకొండ నవంబర్ 13 తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం తెలంగాణ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమమని, దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించే లక్ష్యంతో ఈ పథకాన్ని రూపొందించామని తెలిపారు. కులం, మతం, ఆదాయంతో సంబంధం లేకుండా తెలంగాణలోని ప్రతి కుటుంబం ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతుందని స్పష్టం చేశారు. ఇప్పటివరకు జీవిత బీమా పథకాలు కొన్ని నిర్దిష్ట వర్గాలకే పరిమితమయ్యాయని, రాష్ట్ర ప్రభుత్వ దార్శనికత మాత్రం ప్రతి కుటుంబం భద్రతతో జీవించాలనే లక్ష్యంతో ఉందన్నారు.నవంబర్ 19న మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక జిల్లాలో ఈ పథకాన్ని ప్రారంభిస్తారని, అదే రోజున రాష్ట్రవ్యాప్తంగా పథకం ప్రారంభమవుతుందని తెలిపారు.

నవంబర్ 14 నుంచి విస్తృత ప్రచారం చేపట్టాలి భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నవంబర్ 14 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ, పంచవర్ష ప్రణాళికల ద్వారా దేశ అభివృద్ధికి బాటలు వేసిన నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఈ పథకం సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన కులగణన సర్వే ద్వారా అన్ని కుటుంబాల వివరాలు ప్రభుత్వానికి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నవంబర్ 19న ప్రతి గ్రామంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. కుటుంబ పెద్ద సూచించిన వ్యక్తిని నామినీగా నమోదు చేసుకోవచ్చని, ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మందిని నామినీలుగా ప్రతిపాదించే అవకాశం ఉంటుందని వివరించారు.

ప్రతి గ్రామం, ప్రతి వార్డులో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలి

ఈ పథకం అమలును దేశమంతా నిశితంగా గమనిస్తోందని, అధికారులు బాధ్యతతో వ్యవహరించి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పథకాన్ని విజయవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్వయంగా పథకం అమలు తీరును పర్యవేక్షిస్తారని తెలిపారు.పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అధికారులు, సిబ్బంది చురుగ్గా పనిచేస్తూ గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లోని వార్డుల వారీగా అవసరమైన నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఇంటికి ఈ పథకంపై సమాచారం చేరేలా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు.నవంబర్ 18న ప్రతి గ్రామంలో టాంటాం ద్వారా ప్రచారం నిర్వహించి, పథకం ఉద్దేశం, ప్రయోజనాలు, దరఖాస్తుల స్వీకరణ వివరాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఎలాంటి కుటుంబం ఈ పథకం గురించి తెలియక లబ్ధి పొందకుండా ఉండిపోకూడదని, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి పథకం చేరేలా అధికారులు కృషి చేయాలని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు మాట్లాడుతూ, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను కచ్చితత్వంతో సేకరించాలని, దరఖాస్తుల నమోదు ప్రక్రియను పూర్తిగా డిజిటలైజ్ చేయాలని సూచించారు.కుటుంబంలోని సంపాదన సభ్యుడికి జీవిత బీమా కల్పించే విధంగా 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల అర్హులైన వ్యక్తుల వివరాలను సేకరించాలని తెలిపారు. వయస్సు నిర్ధారణకు ఆధార్ కార్డులో నమోదైన పుట్టిన తేదీని ప్రామాణికంగా తీసుకోవాలని సూచించారు.ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలతో పాటు బీమా పొందే వ్యక్తి పేరు, తండ్రి లేదా భర్త పేరు, లింగం, ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, వారి ఆధార్ నంబర్లు సేకరించాలని తెలిపారు. దరఖాస్తులో జిల్లా, మండలం, గ్రామం లేదా పట్టణ వార్డు వివరాలు కూడా తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు.నామినీ వివరాలను అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని, ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను ప్రతిపాదించిన సందర్భంలో ప్రతి ఒక్కరి వాటా వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు.నామినీ మైనర్ అయిన పక్షంలో అతని తరఫున నియమించిన గార్డియన్ లేదా ప్రతినిధి వివరాలను కూడా నమోదు చేయాలన్నారు.ప్రతి దరఖాస్తులో అవసరమైన వివరాలు పూర్తిగా ఉండాలని, దరఖాస్తుదారుడి సంతకంతో పాటు సంబంధిత ధ్రువీకరణ అధికారి సంతకం కూడా ఉండేలా చూడాలన్నారు. వివరాల నమోదు, నామినీ వివరాల సేకరణలో ఎలాంటి తప్పులు జరగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. సంతకం చేసిన దరఖాస్తులను స్కాన్ చేసి డిజిటల్ విధానంలో బీమా సంస్థకు పంపించాలని సీఎస్ సూచించారు. అసలు దరఖాస్తులను జిల్లా స్థాయిలో భద్రపరచాలని, భవిష్యత్తులో అవసరమైన పరిశీలన, ధ్రువీకరణ, క్లెయిమ్‌ల పరిష్కారానికి వీలుగా రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలన్నారు.వచ్చే 15 నుంచి 20 రోజుల పాటు యుద్ధప్రాతిపదికన ప్రతి కుటుంబం నుంచి దరఖాస్తులు, నామినీ వివరాలు సేకరించాలని ఆదేశించారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలు డిజిటల్ వ్యవస్థలో సక్రమంగా నమోదయ్యేలా చూడాలని, ఏ ఒక్క కుటుంబం కూడా నమోదు ప్రక్రియలో మిగిలిపోకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు.బీమా పొందిన వ్యక్తి మరణించిన సందర్భంలో నామినీకి రూ.5 లక్షల బీమా పరిహారం అందించే ప్రక్రియ సజావుగా జరిగేలా ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో, సీపీఓ/డీఆర్డీఓ, జిల్లా కలెక్టర్ లేదా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సమన్వయంతో క్లెయిమ్‌ల పరిశీలన, ధ్రువీకరణ చేపట్టి బీమా సంస్థ ద్వారా నామినీకి పరిహారం అందేలా చూడాలన్నారు.మున్సిపాలిటీల్లో వార్డు అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సీపీఓ/మెప్మా సంబంధిత అధికారులు సమన్వయంతో క్లెయిమ్‌ల ప్రక్రియను పర్యవేక్షించాలని సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్లలో వార్డు అధికారులు, డిప్యూటీ కమిషనర్లు, మున్సిపల్ కమిషనర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించి క్లెయిమ్‌ల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పర్యవేక్షణలో సీపీఓ, డీఆర్డీఓ, ఎంపీడీఓలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ కమిషనర్లు, మెప్మా అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. క్లెయిమ్‌లకు సంబంధించిన వివరాలు, పెండింగ్ దరఖాస్తులు, పరిష్కార పురోగతిని జిల్లా స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, డిఆర్డీఓ, సీపీఓ తదితరులు పాల్గొన్నారు



ఇస్రో బడ్జెట్ కంటే జీటీఏ-6 వీడియో గేమ్ వసూళ్ల అంచనాలే ఎక్కువ!

ప్రపంచవ్యాప్తంగా వీడియో గేమింగ్ ప్రియులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అత్యంత ప్రజాదరణ పొందిన వీడియో గేమ్ 'గ్రాండ్ థెఫ్ట్ ఆటో 6' (జీటీఏ 6) మార్కెట్లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమైంది. విడుదలైన తొలి వారంలోనే ఈ గేమ్ ప్రపంచవ్యాప్తంగా దాదాపు 3.25 బిలియన్ డాలర్ల నుంచి 5.2 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో సుమారు రూ.30,574 కోట్ల నుంచి రూ.48,918 కోట్లు) మేర అమ్మకాలు నమోదు చేస్తుందని మార్కెట్ రీసెర్చ్ సంస్థ న్యూజూ అంచనా వేసింది. ప్రముఖ మీడియా సంస్థ 'వెరైటీ' ఈ వివరాలను వెల్లడించింది.

ఈ అంచనాలు నిజమైతే ఒక వినోద సాధనం సాధించే అతిపెద్ద ఆర్థిక రికార్డుగా ఇది నిలవనుంది. భారత్ తన అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) కోసం కేటాయించిన వార్షిక బడ్జెట్ దాదాపు రూ.13,705 కోట్లు కాగా, జీటీఏ 6 తొలి వారంలో సాధించబోయే గరిష్ఠ ఆదాయం అంతరిక్ష బడ్జెట్ కంటే దాదాపు 3.6 రెట్లు ఎక్కువగా ఉండటం గమనార్హం.

ఈ గేమ్ నవంబర్ 19, 2026న ప్లేస్టేషన్ 5 (గ్రూ5), ఎక్స్‌బాక్స్ సిరీస్ ఎక్స్|ఎస్ (శఎశీ× నావతీఅవం శఱా) కన్సోళ్లలో అధికారికంగా విడుదల కానుంది. 'జీటీఏ 5' వచ్చి దాదాపు 13 ఏళ్లు పూర్తయిన తర్వాత వస్తున్న సీక్వెల్ కావడంతో దీనిపై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రాన్ని పోలి ఉండే కల్పిత 'లియోనిడా' ప్రాంతం నేపథ్యంలో ఈ గేమ్ సాగుతుంది. ప్రసిద్ధ నేరగాళ్ల జంట బోనీ అండ్ క్లైడ్ తరహాలో లూసియా కామినోస్, జాసన్ డువాల్ అనే ఇద్దరు ప్రధాన పాత్రల చుట్టూ ఈ కథ నడుస్తుంది. రాక్‌స్టార్ సంస్థ అధికారికంగా ధ్రువీకరించనప్పటికీ, ఈ ప్రాజెక్ట్ నిర్మాణ వ్యయం దాదాపు 1 బిలియన్ నుంచి 1.5 బిలియన్ డాలర్ల వరకు ఉంటుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు ప్రీ-ఆర్డర్లలోనూ జీటీఏ 6 గత రికార్డులను తిరగరాస్తోంది. న్యూజూ నివేదిక ప్రకారం.. ముందస్తు బుకింగ్స్ చేసుకున్న వారిలో దాదాపు 89 శాతం మంది 100 డాలర్ల విలువైన 'అల్టిమేట్ ఎడిషన్'ను కొనుగోలు చేయడానికి మొగ్గు చూపగా, కేవలం 11 శాతం మంది మాత్రమే 80 డాలర్ల 'స్టాండర్డ్ ఎడిషన్'ను ఎంచుకున్నారు. మొత్తం డిజిటల్ ప్రీ-ఆర్డర్లలో ప్లేస్టేషన్ 5 యూజర్ల వాటా దాదాపు 75 శాతం (సుమారు 751 మిలియన్ డాలర్లు) ఉండగా, ఎక్స్‌బాక్స్ వాటా 25 శాతం (దాదాపు 250 మిలియన్ డాలర్లు)గా ఉంది. నవంబర్ 10 నుంచే ఈ గేమ్‌కు సంబంధించిన ప్రీ-డౌన్‌లోడ్స్ ప్రారంభమయ్యాయి. సాంకేతిక పనితీరు విషయానికి వస్తే.. ప్రస్తుత తరం కన్సోళ్లలో ఈ గేమ్ 30 ఎఫ్‌పీఎస్ (ఫ్రేమ్స్ పర్ సెకండ్) సామర్థ్యంతో నడుస్తుంది.

బిజినెస్

రూ.1,410 లక్షల కోట్లు





ముంబై: భారతీయులు సారథ్యం వహిస్తున్న టాప్ గ్లోబల్ కంపెనీల మార్కెట్ విలువ రెండేళ్లలో 53 శాతం వృద్ధితో ఏకంగా 15 లక్షల కోట్ల డాలర్లకు (రూ.1,410 లక్షల కోట్లు లేదా రూ.14.10 కోట్ల కోట్లు) చేరుకుంది. కృత్రిమ మేధ (ఏఐ) టెక్నాలజీ బూమ్ ఇందుకు ప్రధాన కారణమని, 2024లో ఈ కంపెనీల మొత్తం మార్కెట్ విలువ 9.9 లక్షల కోట్ల డాలర్లుగా ఉందని గురువారం విడుదలైన 'హెచ్ఎ?సబీసీ హురున్ గ్లోబల్ ఇండియన్స్ లిస్ట్ 2026' నివేదిక వెల్లడించింది. ఈ జాబితాలో గూగుల్‌తో పాటు దాని మాతృసంస్థ ఆల్ఫాబెట్‌కు సారథ్యం వహిస్తున్న సుందర్ పిచాయ్ అగ్రస్థానంలో నిలిచారు. ఆల్ఫాబెట్ మార్కెట్ విలువ 4.2 లక్షల కోట్ల డాలర్లుగా నమోదైంది. కాగా, 2.6 లక్షల కోట్ల డాలర్ల మార్కెట్ విలువ కలిగిన మైక్రోసాఫ్ట్ చైర్మన్ సత్య నాదెళ్లకు రెండో స్థానం దక్కింది. మైక్రాన్ టెక్నాలజీ (1.4 లక్షల కోట్ల డాలర్లు)కి చెందిన సంజయ్ మెహ్రోత్రా మూడో స్థానంలో ఉన్నారు. ఈ జూన్ 25 నాటికి కంపెనీల మార్కెట్ విలువ ఆధారంగా ఈ లిస్ట్‌ను రూపొందించినట్లు, కనీసం 250 కోట్ల డాలర్ల మార్కెట్ విలువ కలిగిన సంస్థలను పరిగణనలోకి తీసుకున్నట్లు హురున్ తెలిపింది. భారత్‌కు వెలుపల ప్రధాన కార్యాలయాలు కలిగిన 200 కంపెనీలను నడిపిస్తున్న 236 మంది భారత సంతతి నాయకులకు ఇందులో చోటు దక్కింది. ఈ జాబితాలోని కంపెనీల్లో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 53 లక్షల మంది పనిచేస్తున్నారని..

క్యాబ్ త్వరగా బుక్ కావాలంటే ముందే 'టిప్'.. ఓలాపై సీసీపీఏ జరిమానా!



క్యాబ్ బుక్ చేసుకునే సమయంలో ప్రయాణం ప్రారంభం కాకముందే అదనపు డబ్బులు చెల్లించేలా వినియోగదారులను ప్రోత్సహిస్తున్న ఓలా తీరుపై కేంద్ర వినియోగదారుల రక్షణ సంస్థ (సీసీపీఏ) చర్యలు తీసుకుంది. ఈ విధానాన్ని అన్యాయమైన వ్యాపార పద్ధతిగా, వినియోగదారులను తప్పుదోవ పట్టించే డార్క్ ప్యాటర్న్‌గా పేర్కొంటూ రూ.10 లక్షల జరిమానా విధించింది. ఈ విధానాన్ని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది. ఓలా క్యాబ్ సేవలు నిర్వహించే ఏఎన్ఐ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌పై ఈ జరిమానా విధించింది. సీసీపీఏ చీఫ్ కమిషనర్ నిధి ఖరే, కమిషనర్ అనుపమ్ మిశ్రా ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఓలా యాప్‌లో డ్రైవర్ కోసం వెతుకుతున్న సమయంలో 'టిప్' పేరుతో అదనపు మొత్తం చెల్లించే ఆప్షన్ కనిపించేది. ఇలా డబ్బులు చెల్లిస్తే త్వరగా క్యాబ్ దొరికే అవకాశాలు పెరుగుతాయని యాప్ సూచించేది. ఆ తర్వాత కంపెనీ ఈ ఫీచర్ పేరును 'యాడ్ ఆన్'గా మార్చింది. అయితే విధానంలో మాత్రం ఎలాంటి మార్పు చేయలేదు. 'టిప్ ఇస్తే త్వరగా రైడ్ లభించే అవకా శాలు పెరగవచ్చు', 'త్వరగా రైడ్ కన్ఫర్మేషన్ పొందా లంటే అదనంగా చెల్లించండి' వంటి సందేశాలను యాప్‌లో ప్రదర్శించినట్లు సీసీపీఏ గుర్తించింది. డ్రైవర్ కోసం అన్వేషణ జరుగుతున్న సమయంలోనే ఈ సందేశాలు, ముందుగా నిర్ణయించిన చెల్లింపు మొత్తాల పైన కనిపించేవి. దీంతో అదనపు డబ్బులు చెల్లిస్తే క్యాబ్ త్వరగా దొరుకుతుందనే అభిప్రాయం వినియోగదారుల్లో కలుగుతోందని సంస్థ పేర్కొంది. సందేశాల్లో 'అవకాశం ఉండొచ్చు' వంటి పదాలు ఉపయోగించినా, వినియోగదారులకు కలిగే మొత్తం అభిప్రాయం మారదని స్పష్టం చేసింది.యాడ్ ఆన్ చెల్లింపులు డ్రైవర్‌కు రైడ్ కేటాయించే ప్రక్రియపై ప్రభావం చూపవని ఓలా చెబుతున్నప్పటికీ, యాప్‌లో మాత్రం అదనపు చెల్లింపుతో త్వరగా క్యాబ్ లభించే అవకాశాలు పెరుగుతాయని సూచించడాన్ని సీసీపీఏ తప్పుబట్టింది. అంతేకాకుండా యాడ్ ఆన్ చెల్లింపులు ఉన్న రైడ్ అభ్యర్థనలను డ్రైవర్లు తక్కువగా అంగీక రిస్తున్నారనే సమాచారం కూడా వినియోగదారులకు వెల్లడించలేదని గుర్తించింది. సూచించిన చెల్లింపు మొత్తాలను ఏ ప్రాతిపదికన నిర్ణయించారో కూడా వివరించలేదని పేర్కొంది. ఈ చర్యలు వినియో గదారుల రక్షణ చట్టం-2019లోని సెక్షన్ 2(28) (అజ) కింద కీలక సమాచారాన్ని దాచిపెట్టినట్లేనని తేల్చింది. సాధారణంగా ఒక సేవ పూర్తయ్యాక స్వచ్ఛందంగా ఇచ్చే మొత్తాన్నే టిప్ అంటారు. కానీ ప్రయాణం ప్రారంభం కాకముందే దాన్ని అదగడం ద్వారా స్వచ్ఛంద చెల్లింపును ముందస్తు చెల్లింపుగా మార్చినట్లవుతుందని సీసీపీఏ అభిప్రాయపడింది. ఫీచర్ పేరును 'టిప్' నుంచి 'యాడ్ ఆన్'గా మార్చినంత మాత్రాన ఆ విధానం స్వభావం మారదని స్పష్టం చేసింది.

మైక్రోసాఫ్ట్ సేవల్లో అంతరాయం.. భారత విమానయాన రంగంలో గందరగోళం



ప్రపంచవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ సేవల్లో ఏర్పడిన అంతరాయం భారత విమానయాన సంస్థలపై ప్రభావం చూపింది. ముఖ్యంగా ఈమెయిల్ సపోర్ట్ సేవలపై దీని ప్రభావం పడటంతో పలు సంస్థలు ప్రయాణికులకు సూచనలు జారీ చేశాయి. అయితే, విమాన కార్యకలాపాలు, ఇతర కమ్యూనికేషన్ మార్గాలపై ఎటువంటి ప్రభావం లేదని స్పష్టం చేశాయి. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఇండిగో ఓ ప్రకటన విడుదల చేసింది. మైక్రోసాఫ్ట్ సేవల అంతరాయం కారణంగా తమ ఈమెయిల్ సపోర్ట్ సర్వీసులకు ఇబ్బంది ఏర్పడిందని, ఈమెయిళ్లు స్వీకరించలేని పరిస్థితి నెలకొందని తెలిపింది. ప్రయాణికులు అత్యవసర సహాయం కోసం తమ వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్‌లోని '6ఱ స్కై' ద్వారా సంప్రదించాలని సూచించింది. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని, ప్రయాణికులు సహకరించాలని కోరింది. ఇదేవిధంగా.. ఆకాశ ఎయిర్ కూడా తమ ఈమెయిల్ సపోర్ట్ సేవల్లో జాప్యం జరుగుతోందని వెల్లడించింది. మైక్రోసాఫ్ట్ అంతరాయం వల్ల ఈమెయిళ్లు స్వీకరించడంలో సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొంది. తక్షణ సహాయం కోసం తమ 24/7 ఆకాశ కేర్ సెంటర్ నంబర్ 91 9606 112131కు కాల్ చేయాలని లేదా సోషల్ మీడియా ద్వారా సంప్రదించాలని ప్రయాణికులను కోరింది. మరోవైపు, ఎయిర్ ఇండియా ఈ మైక్రోసాఫ్ట్ అంతరాయాన్ని నిశితంగా గమనిస్తున్నామని, అయితే తమ విమాన కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావం లేదని స్పష్టం చేసింది. తమ కమ్యూనికేషన్ ఛానెళ్లన్నీ సజావుగా పనిచేస్తున్నాయని తెలిపింది. ముందుజాగ్రత్త చర్యగా, ఈమెయిళ్లను తాత్కాలికంగా వేరే మార్గానికి మళ్లించామని, దీనివల్ల ఎటువంటి సందేశమూ ఆగకుండా తమకు చేరుతోందని వివరించింది. ప్రతి ఈమెయిల్‌కు 24 గంటల్లోనే సమాధానం ఇస్తున్నామని పేర్కొంది.

స్పోర్ట్స్

అంతర్జాతీయ క్రికెట్‌లో ఎదుర్కోలేని బంతులేవీ ఉండవు కారణాలు చెప్పొద్దు: ఓటమిపై గంభీర్ సీరియస్



అంతర్జాతీయ క్రికెట్‌లో ఎదుర్కోలేని బంతులు అంటూ ఏవీ ఉండవని, ప్రత్యర్థి బౌలర్లు మ్యాచ్‌ను శాసించే పరిస్థితి తీసుకురాకుండా బ్యాటర్లే సవాలును స్వీకరించి ఆడాలని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్పష్టం చేశాడు. శుక్రవారం బే ఓవల్ మైదానంలో న్యూజిలాండ్‌తో జరిగిన నాలుగో వన్డేలో భారత జట్టు 244 పరుగుల తేడాతో ఘోర పరాజయం చవిచూసిన అనంతరం గంభీర్ మీడి యాతో మాట్లాడాడు. బ్యాటర్లు తమ వైఫల్యాలను సమర్థించుకోవడానికి ఎలాంటి కారణాలు లేవని కుండబద్దలు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో ప్రత్యర్థి బౌలర్ మ్యాట్ హెన్రీ అద్భుతమైన లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేశాడని, అయితే ఆ దాడిని ఎదుర్కొనే సమర్థత భారత బ్యాటర్లకు ఉండాలని గంభీర్ పేర్కొన్నాడు. "అంతర్జాతీయ స్థాయిలో, ఆడలేని బంతులు ఉండవు. హెన్రీ మంచి ప్రాంతాల్లో బంతులు వేశాడు, కానీ దాన్ని బ్యాటర్లు తిప్పికొట్టా ల్సింది. పిచ్‌పై పెద్దగా స్వింగ్ లేదా విపరీతమైన సీమ్ మూవ్‌మెంట్ ఏమీ లేదు. పిచ్‌ను సాకుగా చూపలేం. కదలికలను అధిగమించడమే బ్యాటర్ బాధ్యత. బంతి స్వరూపం కంటే వారు వేసిన లెంగ్త్‌ల వల్లే మనకు ఇబ్బందులు ఎదురయ్యాయి. మన ఆటగాళ్లు క్రీజుకే పరిమితమైపోయారు" అని గంభీర్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 333 పరుగులు చేసింది. అనంతరం భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత బ్యాటింగ్ లైనప్ పేకమేడలా కూలిపోయింది. మ్యాట్ హెన్రీ కెరీర్ బెస్ట్ గణాంకాలతో (6/27) చెలరేగడంతో భారత్ కేవలం 26.4 ఓవర్లలో 89 పరుగులకే ఆలౌటైంది. వన్డే చరిత్రలో భారత్‌కు పరుగుల పరంగా ఇది రెండో అతిపెద్ద పరాజయం కావడం గమనార్హం. రాబోయే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుంటే పదే పదే బ్యాటింగ్ లైనప్ కుప్పకూలడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని గంభీర్ అంగీకరించాడు. "90 లోపే ఆలౌట్ అయినప్పుడు ఆందోళన సహజం. ప్రపంచకప్ జరిగే వేదికలకు ఇక్కడి పరిస్థితులు దాదాపు సమానంగా ఉంటాయి. గత మ్యాచ్‌లో కూడా మనం 7 వికెట్లు కోల్పోయాం. అందుకే మనం మానసికంగా, సాంకేతికంగా మరింత సన్న ద్ధం కావాలి.

ఎవరూ కావాలని వికెట్ పారేసుకోలేదు: నాలుగో వన్డేలో ఘోరపరాజయంపై శ్రేయస్ కామెంట్స్



కొత్త బంతితో న్యూజిలాండ్ పేసర్ మ్యాట్ హెన్రీ కనబరిచిన అద్భుతమైన లైన్ అండ్ లెంగ్తే మ్యాచ్ ఫలితాన్ని శాసించిందని భారత తాత్కాలిక కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ స్పష్టం చేశాడు. బే ఓవల్ వేదికగా జరిగిన నాలుగో వన్డేలో భారత జట్టు 89 పరుగులకే కుప్పకూలి, 244 పరుగుల భారీ తేడాతో పరాజయం పాలైన అనంతరం అయ్యర్ మాట్లాడారు. ప్రత్యర్థి బౌలర్ హెన్రీ అసాధారణ ప్రదర్శనను ప్రశంసించడంతో పాటు మ్యాచ్‌లో చోటుచేసుకున్న పరిణామాలను విశ్లేషించాడు. మ్యాచ్ అనం తరం జరిగిన ప్రెజెంటేషన్ కార్యక్రమంలో శ్రేయస్ అయ్యర్ మాట్లా డుతూ.. పిచ్ ప్రవర్తించిన తీరుపై కీలక వ్యాఖ్యలు చేశాడు. "మొదటి ఇన్నింగ్స్‌కు, రెండో ఇన్నింగ్స్‌కు మధ్య పిచ్ పరిస్థితుల్లో చాలా పెద్ద తేడా కనిపించింది. అయితే ఎవరికి దక్కాల్సిన గుర్తింపు వారికి కచ్చితంగా ఇవ్వాలి. హెన్రీ తొలి బంతి నుంచే సరైన ప్రదేశాల్లో బంతులు విసిరిన తీరు నిజంగా అద్భుతం. మొదటి ఇన్నింగ్స్‌లో కివీస్ బ్యాటర్లు బంతి పైకి లేస్తున్న సమయంలో కూడా చక్కగా షాట్లు ఆడారు. ఆ తర్వాత వారు 330కి పైగా పరుగులు చేయడంతో ఇది బ్యాటింగ్‌కు అనుకూలమైన వికెట్ అని మేము భావించాం. ఫీల్డింగ్‌లో ఒకట్రెండు క్యాచ్‌లు చేజారి నప్పటికీ, ఆటలో అవి సహజమే" అని అయ్యర్ పేర్కొన్నాడు. లక్ష్య ఛేదనలో ఎదురైన ఇబ్బందుల గురించి చెబుతూ..

తనను ఔట్ చేసిన బౌలర్‌కు కోహ్లీ అరుదైన బహుమతి.. ఏమిచ్చాడంటే?



మైదానంలో ప్రత్యర్థులుగా తలపడినా.. ఆట ముగిశాక పరస్పరం గౌరవించు కోవడంలో టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ ఎప్పుడూ ముందుంటాడు. న్యూజిలాండ్‌తో నాలుగో వన్డేలో భారత బ్యాటింగ్ పతనానికి కారణమైన కివీస్ పేసర్ మాట్ హెన్రీకి తన జెర్సీని బహుమతిగా ఇచ్చి మరోసారి క్రీడాస్ఫూర్తిని చాటాడు. మౌంట్ మాంగనూయిలోని బే ఓవల్ వేదికగా శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో హెన్రీ నిప్పులు చెరిగే బంతులతో భారత్‌ను దెబ్బతీశాడు. తన వన్డే కెరీర్‌లోనే అత్యుత్తమ గణాంకాలు నమోదు చేస్తూ 27 పరుగులిచ్చి 6 వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్‌లను డకౌట్ చేశాడు. వన్డేల్లో భారత్ తొలి 3 వికెట్లను పరుగులేమీ చేయకుండానే కోల్పోవడం ఇదే తొలిసారి. హెన్రీ బౌలింగ్‌లో నాలుగు బంతులాడి డకౌటైన కోహ్లీ.. మ్యాచ్ అనంతరం అతడిని అభినందించాడు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు అందుకున్న హెన్రీని కలిసి తన టీమిండియా జెర్సీని అందించాడు. ఇద్దరూ చిరునవ్వులు చిందిస్తూ మ్యాచ్ గురించి కాసేపు మాట్లాడుకున్నారు. కోహ్లీని హెన్రీ ఐదో బంతికి క్లీన్‌బౌల్డ్ చేశాడు. తొలుత బయటకు వెళ్లేలా బంతులు వేసిన అతడు.. ఆ తర్వాత లోపలికి దూసుకొచ్చే బంతితో కోహ్లీని బోల్తా కొట్టించాడు. అనంతరం శ్రేయస్ అయ్యర్‌ను రివ్యూ ద్వారా ఎల్బీడబ్ల్యూగా వెనక్కి పంపాడు. ఆ తర్వాత ఇషాన్ కిషన్ (27), అక్షర్ పటేల్ (21), నమన్ ధీర్ (21) కొంత పోరాడినా భారత్ లక్ష్యం దిశగా సాగలేకపోయింది. రెండోసారి బౌలింగ్‌కు వచ్చిన హెన్రీ మరో మూడు వికెట్లు పడగొట్టి న్యూజిలాండ్ భారీ విజయానికి బాటలు వేశాడు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com